


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 307 పేజీలు : 10+4 వెల : 6.50


## తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ప్రమాణస్వీకారం...

### అభివృద్ధి, సంక్షేమంలో నూతన అధ్యాయానికి శ్రీకారం...

ఈరోజు అనగా తేదీ : 7-12-2023, మ. 1.04 గంటలకు

ఎల్.బి. స్టేడియం, హైదరాబాద్

తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా

**శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారు**

మరియు మంత్రివర్గ ప్రమాణస్వీకార మహోత్సవం



ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకై చరిత్ర సృష్టించిన
తెలంగాణ ప్రజానీకానికి హృదయపూర్వక
ధన్యవాదాలు

జారీ చేసిన వారు : స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.



బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీని కలిసి ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానిస్తున్న రేవంత్



బుధవారం రాత్రి న్యూఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన రేవంత్‌కు స్వాగతం పలుకుతున్న డిజిపి రవిగుప్తా

# నేడే రేవంత్ ప్రమాణం

≫ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు కోరారు. తెలంగాణ నూతన సిఎం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చకచక కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా ఇతర శాఖల ఉన్నతాధికారులు స్టేడియంకు చేరుకొని ఏర్పాటు పరిశీలించారు. సాధారణపరిపాలన శాఖ ఆర్అండ్‌బి, జిహెచ్ఎంసి, పోలీసు, ఐఅండ్ పిఆర్ ఇతర కీలక శాఖల ఉన్నతాధికారులతో చీఫ్‌సెక్రటరీ ఏర్పాట్ల అంశాలపై సమీక్షించారు. ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లపై ఎల్‌బిస్టేడియంలో శాంతికుమారి సమన్వయ సమావేశంకూడా జరిపారు. ముఖ్యంగా పోలీసు బందోబస్తు అంశాలను కూలంకశంగా చీఫ్ సెక్రటరీ చర్చించారు. స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించి సజావుగా సాగేందుకు పోలీసులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

**రేవంత్ ఢిల్లీలో రోజంతా బిజిబిజి**

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణాస్వీకారాని సోనియాగాంధీ, మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ రానున్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి ఏ.రేంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీలో బిజిబిజిగా గడిపారు. ముఖ్యమంత్రిగా గురువారం మధ్యాహ్నం 1 :42నిమిషాలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు.ఆయనతో పాటు ఆరుగురు మంత్రులు కూడా ప్రమాణ చేయబోతున్నారు. రాష్ట్రముఖ్యమంత్రిగా తన పేరును ప్రకటకించడానికి ముందు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో హైదరాబాద్ నుంచి హుటహుటిన బయలుదేరి మంగళవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. అప్పటికే హైకామాండ్ ఆయన పేరును ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. ఢిల్లీకి వెళ్ళగానే రాత్రి తెలంగాణ ఎన్నికల పరిశీలకుడు, కర్నాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రేతో పాటు కాంగ్రెస్ ఎంపి మాణిక్ ఠాగూర్‌ను కూడా రేవంత్‌రెడ్డి కలిశారు. బుధవారం ఉదయం నుంచి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో రేవంత్‌రెడ్డి వరుసగా భేటి ఆయ్యారు.ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలను కలిశారు. రాహుల్‌తో సుమారు 50 నిమిషాల పాటు రేవంత్ చర్చలు జరిపారు. మంత్రివర్గకూర్పుపై అక్కడ చర్చ జరిగిందని విశ్వసనీయవర్గాల భోగట్టా. ముఖ్యమంత్రిగా నియమించడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. హైదారబాద్‌లో జరుగబోయే ప్రమాణాస్వీకారానికి ఆహ్వానించారు. రాష్ట్రమంత్రి వర్గంఏర్పాటుపై కూడా సోనియాగాంధీ రాహుల్‌గాంధీరేవంత్ రెడ్డిలతో చర్చించారు.

**ఎంపి పదవికి రాజీనామాచేసిన రేవంత్**

రేవంత్‌రెడ్డి పార్లమెంటుకు వెళ్ళి ఎంపి పదవికి రాజీనామాచేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి రాజీనామాచేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి గెలుపొందారు. సిఎం పదవి దక్కడంతో ఆయన ఎంపి పదవికి రాజీనామా పత్రం సమర్పించారు. పార్లమెంటులో ఎంపిలను కలిసినారు. రూమ్‌నెంబర్ 66లో పలుపార్టీల ఎంపిలతో సమావేశమైనారు. రేవంత్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొమటిరెడ్డి వెంకటరెడ్డిలు కూడా ఎంపి పదవులకు రాజీనామాచేశారు.

**9న తెలంగాణ కాంగ్రెస్ కృతజ్ఞత సభ**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని సంపూర్ణ మెజార్టీతో గెలిపించినందుకు డిసెంబర్9 ఆదివారం కాంగ్రెస్ కృతజ్ఞత సభను ఏర్పాటు చేసింది. ఆరుగ్యారెంటీలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఈ కృతజ్ఞతసభలో వుంటుంది.

**ఓడినవారికి కేబేనెట్‌లో చోటు ?!**

కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. ఎన్నికల్లో టికెట్ త్యాగం చేసిన వారికి, ఓడిన సీనియర్ నేతలకు మంత్రి మండలిలో చోటు కల్పించేందుకు టి కాంగ్రెస్ కసరత్తు చేసింది. టికెట్టు త్యాగం చేసిన చిన్నారెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్‌తో పాటు ఓడిన షబ్బీర్ అలీ జీవన్‌రెడ్డి పేర్లను కూడా ఏఐసిసి పరిశీలించింది,

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 952838
2nd Prize Rs.7000/- 87726
3rd Prize Rs.3500/-
04191 48692 49180 51062 53183
56397 60838 71982 82160 91364
4th Prize Rs.200/-
1963 2746 3480 3490 4015 4207 4376
5815 6502 9955
5th Prize Rs.100/-
1396 1513 2692 5378 5885 7409 7793
7951 8679 9179
6th Prize Rs.50/-
0048 1664 2407 3533 4630 6279 9198
0079 1675 2410 3634 4943 6446 9209
0215 1686 2496 3638 5035 6487 9237
0287 1695 2501 3784 5064 6812 9355
0327 1726 2539 3949 5087 7064 9366
0556 1734 2574 4065 5238 7316 9503
0604 1738 2629 4081 5331 7452 9642
0751 1809 2750 4166 5468 7459 9669
0932 1818 3004 4197 5493 7498 9944
0936 1860 3178 4210 5527 7705 9962
0943 1867 3283 4284 5590 8102
0961 1875 3290 4414 5796 8261
0978 2165 3356 4435 5928 8443
1115 2298 3415 4465 6129 8752
1517 2375 3475 4545 6264 8789

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 221337
2nd Prize Rs.7000/- 30082
3rd Prize Rs.3500/-
07036 15622 17528 21257 30197
38379 52197 57136 64313 81853
4th Prize Rs.200/-
1691 2111 2661 4129 4745 5291 6614
8419 8918 9664
5th Prize Rs.100/-
1055 1073 2676 4476 4592 7097 7983
8659 8921 9045
6th Prize Rs.50/-
0121 2167 3603 4833 6368 7751 9120
0253 2299 3650 4847 6463 7753 9121
0718 2379 3659 5050 6510 7905 9195
0763 2507 3726 5060 6514 7937 9383
0838 2512 3835 5119 6643 7967 9387
0936 2863 3865 5242 6657 8035 9456
1297 3197 3966 5329 6834 8096 9516
1449 3200 4106 5505 6916 8150 9569
1501 3201 4251 5730 6947 8523 9606
1723 3222 4334 5804 7288 8585 9815
1873 3281 4372 5829 7428 8602
1971 3367 4505 6144 7459 8757
1994 3533 4615 6146 7498 8882
2018 3557 4659 6342 7672 9001
2077 3565 4715 6345 7705 9095

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 675340
2nd Prize Rs.7000/- 02812
3rd Prize Rs.3500/-
12353 28971 39436 40547 48476
81849 87322 93312 96954 98134
4th Prize Rs.200/-
1968 2005 4180 4628 5453 5949 6945
8453 9247 9299
5th Prize Rs.100/-
1493 2152 3184 4692 4870 5869 6066
8061 8075 8808
6th Prize Rs.50/-
0008 2096 3456 5163 6411 8196 8856
0032 2228 3511 5337 6423 8201 8893
0242 2286 3780 5588 6442 8215 9022
0318 2478 3843 5682 6551 8217 9027
0388 2497 4063 5745 6669 8224 9133
0429 2666 4112 5891 6760 8250 9347
0494 2773 4113 5902 6832 8292 9500
0685 3044 4336 5908 7441 8428 9599
0759 3128 4400 5920 7483 8471 9711
0951 3135 4489 5968 7520 8552 9814
1171 3171 4514 6028 7640 8562
1176 3201 4709 6087 7833 8672
1512 3300 4753 6121 7989 8759
1519 3372 4959 6367 8006 8801
2093 3394 5055 6396 8164 8802

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 122877
2nd Prize Rs.7000/- 73413
3rd Prize Rs.3500/-
04406 06479 21221 24517 27321
44931 47513 51035 70829 97938
4th Prize Rs.200/-
1209 1670 2043 3001 3156 4580 5292
5981 8278 8355
5th Prize Rs.100/-
0299 1313 2759 3328 3479 3572 4391
5308 7192 7591
6th Prize Rs.50/-
0002 0844 2062 3857 5620 7800 8953
0030 0856 2197 3901 5714 7814 8981
0374 1038 2331 4036 5957 7820 9088
0422 1111 2468 4095 5958 7845 9314
0424 1276 2501 4157 5983 7870 9364
0478 1339 2826 4161 6020 7915 9440
0557 1375 2845 4564 6035 8081 9501
0656 1431 2998 4569 6312 8331 9650
0681 1640 3105 4582 6606 8344 9663
0697 1673 3230 4627 6629 8425 9827
0702 1728 3262 4702 7057 8430
0745 1756 3320 4876 7401 8443
0765 1815 3437 5007 7583 8499
0802 1840 3444 5060 7592 8725
0824 1897 3523 5242 7649 8764

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 318144
2nd Prize Rs.7000/- 06507
3rd Prize Rs.3500/-
11589 17323 22547 24088 36039
37208 73064 75424 89855 96476
4th Prize Rs.200/-
0232 0983 1317 3362 4107 4396 5041
5652 6047 8058
5th Prize Rs.100/-
1007 1600 3067 3436 4807 6983 7270
8826 8955 9665
6th Prize Rs.50/-
0025 0855 2418 3824 5287 6622 9033
0051 0889 2639 3868 5355 6674 9063
0054 0909 2737 3971 5531 6860 9154
0122 1057 2818 4037 5666 6906 9329
0173 1058 2975 4122 5799 7203 9384
0212 1379 3062 4318 5843 7343 9620
0244 1469 3214 4381 5951 7730 9810
0316 1472 3227 4485 6005 7737 9816
0559 1493 3251 4704 6036 8024 9955
0570 1729 3415 4922 6071 8397 9993
0605 1861 3486 4982 6150 8654
0624 1968 3603 4996 6172 8800
0643 2059 3709 5029 6361 8848
0720 2106 3719 5035 6385 8951
0723 2177 3793 5057 6394 8986

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824967
2nd Prize Rs.7000/- 28547
3rd Prize Rs.3500/-
04721 22737 27205 29109 34449
38598 40171 51733 52078 95098
4th Prize Rs.200/-
2459 3201 3431 5124 6398 7073 7644
7840 8069 8495
5th Prize Rs.100/-
1011 1373 1847 4528 7191 7793 7809
7909 8585 9231
6th Prize Rs.50/-
0050 2055 3777 5336 6636 8123 9639
0373 2072 3795 5342 6652 8205 9674
0462 2123 3902 5345 6882 8208 9782
0490 2470 3948 5361 6987 8227 9805
0698 2538 3967 5423 7160 8358 9862
0743 2660 4143 5426 7314 8365 9868
0759 2690 4155 5552 7403 8614 9871
0785 2994 4384 5577 7441 8778 9873
0796 3011 4787 5613 7554 9178 9917
0916 3051 4865 5649 7583 9266 9950
0991 3081 4986 5841 7669 9319
1085 3236 5021 5865 7745 9343
1413 3310 5186 6024 7817 9357
1530 3541 5226 6405 7869 9477
1957 3767 5257 6597 8092 9604

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 435196
2nd Prize Rs.7000/- 20106
3rd Prize Rs.3500/-
26104 37656 38392 42481 60653
71255 72672 78881 79157 98318
4th Prize Rs.200/-
1722 2368 3682 4818 4935 5214 5968
6968 7616 8588
5th Prize Rs.100/-
0148 2561 2859 3099 4357 5005 5143
5585 6548 7128
6th Prize Rs.50/-
0028 1466 2655 4664 6291 7523 9080
0049 1481 2759 4770 6356 7554 9205
0155 1659 2866 4822 6447 7919 9347
0157 1834 3151 4986 6486 7957 9521
0269 1943 3230 5092 6606 7997 9581
0311 1960 3245 5306 6696 8088 9595
0420 2015 3472 5314 6762 8114 9790
0518 2218 3721 5487 6898 8305 9825
0616 2229 3751 5651 7184 8315 9858
0751 2251 3988 5775 7257 8494 9916
0954 2386 4018 5885 7262 8579
1090 2427 4040 5890 7298 8629
1117 2435 4175 6137 7322 8644
1228 2579 4188 6145 7389 8667
1231 2581 4632 6210 7482 8873

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 532894
2nd Prize Rs.7000/- 14055
3rd Prize Rs.3500/-
02141 03608 11183 11917 13103
23153 24827 63311 71300 88051
4th Prize Rs.200/-
0227 0379 1718 2251 2459 5437 5701
7849 9050 9420
5th Prize Rs.100/-
3091 3656 5478 5654 6960 6977 8359
8744 8863 9554
6th Prize Rs.50/-
0258 1283 2762 4337 5920 7445 8830
0265 1324 2936 4418 6179 7489 8921
0550 1550 3141 4630 6230 7537 9035
0612 1750 3249 4745 6352 7662 9236
0678 1751 3320 4758 6369 7749 9260
0690 1927 3466 4824 6450 8073 9383
0696 1950 3530 4895 6475 8076 9399
0941 1955 3732 5220 6576 8145 9704
0946 2118 3737 5262 6705 8307 9843
1012 2219 3869 5328 6796 8380 9942
1046 2365 3880 5379 6910 8489
1121 2446 3925 5457 6950 8529
1213 2465 4035 5555 7043 8567
1262 2568 4092 5744 7373 8590
1280 2587 4174 5844 7438 8614

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 732628
2nd Prize Rs.7000/- 66780
3rd Prize Rs.3500/-
09215 09919 13292 22425 28757
29645 31094 58174 62403 86607
4th Prize Rs.200/-
2504 2621 2693 3900 4747 4952 6895
7183 8255 9386
5th Prize Rs.100/-
0176 0974 3080 4002 4336 4520 5348
5924 7679 9320
6th Prize Rs.50/-
0184 1432 2971 4404 6474 8286 9349
0314 1460 3062 4911 6644 8329 9357
0399 1546 3163 5200 6650 8385 9362
0444 1738 3210 5367 6676 8436 9363
0470 1932 3260 5421 6710 8458 9686
0540 2270 3302 5545 6941 8570 9744
0567 2516 3321 5546 7001 8713 9768
0586 2545 3497 5609 7061 8745 9808
0794 2657 3559 5857 7472 8877 9817
0855 2668 3609 6044 7526 8889 9832
0981 2681 3645 6157 7611 8897
1089 2696 3825 6257 7824 8972
1131 2927 3931 6297 7868 8989
1240 2958 4097 6350 8166 9233
1328 2967 4362 6386 8277 9282

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 836441
2nd Prize Rs.7000/- 56451
3rd Prize Rs.3500/-
07200 44640 44914 59192 59969
72507 73868 74152 94657 96411
4th Prize Rs.200/-
1192 2619 3407 4270 5160 5242 6843
7219 7627 8984
5th Prize Rs.100/-
0966 1729 2632 3905 4984 6096 6437
7305 7957 9130
6th Prize Rs.50/-
0011 1781 3481 4843 5997 6846 8626
0092 1830 3559 4924 6058 7000 8747
0164 1889 3568 4967 6137 7142 8844
0370 1893 3632 4978 6240 7154 8961
0441 1926 3789 4987 6266 7511 9184
0519 2006 3962 5095 6384 7557 9185
0676 2038 3978 5122 6393 7586 9198
0739 2241 4058 5134 6409 7661 9223
0755 2479 4147 5182 6426 7759 9411
0913 2494 4253 5446 6500 7870 9699
0930 2552 4418 5450 6526 7915
1215 2814 4435 5787 6599 7917
1239 2842 4496 5827 6694 7991
1273 3055 4580 5859 6725 8210
1680 3074 4767 5949 6839 8605

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 971385
2nd Prize Rs.7000/- 93587
3rd Prize Rs.3500/-
14173 25103 36406 47199 47890
58577 58889 69718 71898 82658
4th Prize Rs.200/-
0709 4214 4689 5467 5944 6209 7080
7718 7840 7900
5th Prize Rs.100/-
0327 0347 1582 1805 2042 4950 5204
5665 7105 7198
6th Prize Rs.50/-
0076 1437 3133 4570 5841 7242 9075
0329 1658 3195 4623 5854 7307 9107
0393 1699 3238 4630 5915 7378 9132
0558 1837 3312 4669 5991 7398 9287
0609 1949 3342 4912 6103 7610 9358
0689 2243 3439 4919 6419 7618 9392
0753 2268 3473 5035 6563 7639 9731
0829 2330 3758 5151 6568 7739 9810
0891 2430 3866 5158 6662 7771 9847
0902 2723 3908 5227 6879 7791 9949
1008 2830 4183 5323 6893 7879
1106 2909 4265 5477 6905 7935
1167 2977 4348 5522 7053 8314
1200 3021 4420 5785 7067 8738
1240 3044 4510 5802 7228 9029

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824761
2nd Prize Rs.7000/- 68755
3rd Prize Rs.3500/-
13382 24530 35542 46105 46909
57814 68349 79489 81910 92145
4th Prize Rs.200/-
0128 0266 0723 1966 3658 5126 6111
6184 8253 8536
5th Prize Rs.100/-
0157 0391 1635 4018 4495 5712 6260
7482 8458 9682
6th Prize Rs.50/-
0003 2309 4073 5067 6080 7724 8873
0027 2356 4108 5149 6282 7740 9193
0079 2485 4117 5272 6334 7769 9309
0086 2569 4253 5324 6583 7802 9367
0102 2711 4255 5344 6684 7944 9386
0377 2747 4324 5393 6766 8065 9597
1144 2838 4393 5439 6900 8116 9625
1189 2876 4664 5480 6902 8198 9702
1298 2892 4747 5587 6967 8206 9856
1665 2917 4754 5754 7012 8279 9868
1707 2953 4789 5826 7083 8315
1760 3017 4893 5864 7117 8322
1777 3470 4966 5898 7328 8483
2005 3565 5021 6027 7622 8528
2255 3789 5028 6048 7703 8769

# మహిళల ఉచిత ప్రయాణానికి ఏర్పాట్లు

## త్వరలో బెంగళూరుకు ఆర్టీసీ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబం6:** 'ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం' అనేది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇది ఒకటి. తాము అధికారంలోకి వస్తే... మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. చెప్పిన విధంగానే మహిళల ఉచిత ప్రయాణంకు ఏర్పాట్లు చేస్తోంది. ఏయే కేటగిరీ బస్సుల్లో అమలు చేస్తే... ప్రభుత్వానికి ఎంత భారం పడనుందనే విషయంలో అర్టీసి అధికారులు ఇప్పటికే లెక్కలు వేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో అమలవుతోన్న ఈ పథకం వివరాలను పరిశీలించేందుకు నలుగురు ఆర్టీసీ అధికారుల బృందం అతి త్వరలోనే బెంగుళూరుకు వెళ్లనుంది. రెండు రోజుల పాటు కర్ణాటకలో ఈ పథకంను పరిశీలించి... పూర్తి వివరాలతో ఓ నివేదిక సిద్ధం చేయనున్నారు. తెలంగాణలో వీలైనంత తొందరలో ఈ పథకం అమలు చేసే అవకాశం ఉండటంతో సిఎం రేవంత్‌రెడ్డి అడిగిన వెంటనే నివేదిక అందజేసేందుకు ఆర్టీసి ఏర్పాటు చేస్తోంది. తమిళనాడులో మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ వసతి కల్పించారు. నగర,పట్టణ ప్రాంతాల్లో తిరిగే సిటీ. ఆర్డినరీ బస్సులో మాత్రమే పథకంను అందుబాటులో ఉంచారు. ఇందుకోసం తమిళనాడులో ప్రత్యేకంగా గులాబీ రంగు బస్సులను ఉపయోగిస్తున్నారు. కర్ణాటకలో మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఈ పథకంను అమలులోకి తెచ్చింది. తెలంగాణలో కర్ణాటక మోడల్‌ను తీసుకొస్తారా? లేదా తమిళనాడు మోడల్‌ను అనుసరిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. కర్ణాటకలో మాదిరి పల్లె వెలుగు,ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకాన్ని అమలు చేస్తే.... ఏటా రూ.2200 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు అవుతుందని సమాచారం. అదే పల్లె వెలుగు బస్సులకే పరిమితం చేస్తే... 750 కోట్లు అవుతుందని అంచనా. తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రారంభమైతే... ఆర్టీసి కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే చెల్లించాల్సి ఉంటుంది. రోజుకు ఎంత మంది మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారనే లెక్క తేలడం కోసం కర్ణాటకలో 'జీరో టికెట్' విధానం ప్రవేశపెట్టారు. అంటే.. మహిళలకు రూ.సున్నా అని ఉండే జీరో టికెట్‌ను ఇస్తారు. దీంతో రోజుకు ఎన్ని టిక్కెట్లు జారీ అయ్యాయో నమోదు చేసి నెల వారీగా లెక్కిస్తారు.తెలంగాణలో కూడా ఇదే పద్ధతి ప్రవేశపెడతారా? లేదా మరో పద్ధతిని అనుసరిస్తారా? అన్నది చూడాలి. కర్ణాటకలో మాదిరి తెలంగాణలో అమలు చేస్తే... పట్టణ,పల్లె మహిళలకు ప్రయోజనం చేకూరుతుంది. ఇదిలా ఉండగా ప్రజల కోసం ప్రగతి భవన్‌ను మార్చేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. అక్కడ పోలీసులు కంచెలు తొలగిస్తున్నారు.

# అసెంబ్లీకి పోటీచేసిన పదిమంది ఎంపీల రాజీనామా

≫ రాజ్యవర్ధన్‌సింగ్ రాథోర్, దియాకుమారి, రాజ్యసభ ఎంపి కిరోరిలాల్‌మీనాలు కూడా రాజీనామాలుచేసారు. ప్రధాని నరేంద్రమోడీ చరిష్మాపై ఆధారపడి పార్టీ బలం ఆధారంగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసింది. ఐదు రాష్ట్రాల్లో కూడా ఎన్నికలకు ముందే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. మధ్యప్రదేశ్‌లో బిజెపి రికార్డు సృష్టించింది. గడచిన 20 ఏళ్లలో 18 ఏళ్లు బిజెపియే పాలించింది. దీన్నిబట్టే పార్టీ సంస్థాగతంగా అక్కడ ఎంత బలంగా ఉందో అర్థం అవుతుంది. రాజస్థాన్‌లో అయితే గడచిన మూడు దశాబ్దాలుగా రొటేషన్‌ప్రభుత్వాలు వస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలి ఎన్నికల్లో బిజెపి చేతిలో ఓటమి పాలయింది. ఇక ఛత్తీస్‌ఘర్‌లో కూడా బిజెపి శక్తివంతం అయింది. అధికారంలోని కాంగ్రెస్ పనితీరు మెరుగ్గానే ఉన్నా సంస్థాగత బలంతోపాటు, ఉధృతప్రచారం, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపట్ల ప్రజలు పెదవివిరుపు వంటివి బిజెపి గెలుపునకు దోహదంచేసాయి.



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోడీ తదితరులు

# వర్షాలకు తీవ్ర పంట నష్టం

≫ అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వరికోస్తున్న సమయంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కోసిన ధాన్యం తడిసి అన్నదాతల కళ్లముందే కల్లాలపై తడిసి ముద్ద అవుతున్నా తీరును చూసి కన్నీరు పెట్టుకుంటున్నారు. మరికొందరు కోత కోసేందుకు సిద్ధమవుతున్న సమయంలో కూలీలు అందుబాటులో లేకపోవడం, అందుకు కావాల్సిన కోత మిషన్లు అందుబాటులో లేకపోవడంతో కురుస్తున్న భారీ వర్షానికి వరి పొలాలన్నీ నీటిలో మునిగి నేలమట్టమై నీటిలో పూర్తిగా మునిగిపోయి మండలంలోని గానుగపాడు, పోకలగూడెం, చంద్రుగొండ, రావికంపాడు, తిప్పనపల్లి, అయినపాలెం, సీతాయిగూడెం తదితర గ్రామాల్లో వరి పూర్తిగా నీటి పాలవడంతో అన్నదాతలు పంటలు కాపాడుకునే ప్రయత్నంలో పడ్డారు. ఈ ఏడాది పత్తి కాస్త ఊపందుకోవడంతో ప్రస్తుతం పత్తి సైతం చేలలో ఉండిపోవడంతో తడిసి నల్లబడిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొందరి తోటలు బాగుండటంతో ఈదురు గాలులతో కూడిన వర్షానికి అవి కూడా మిర్చి మ ఒక్కలు అన్ని నేలమట్టం అయ్యాయి. రైతులు మరింత అప్పుల్లోకి కూరుకుపోయారు. నష్టపరిహారం కోసం అధికారుల వైపు చూస్తున్నారు. మండలంలోని వ్యవసాయశాఖ అధికారులు వివిధ గ్రామాల్లోనే రైతులు పొలాల వద్దకు వెళ్లి పంట రక్షించుకునేందుకు తగు జాగ్రత్తలు రైతులకు తెలియజేస్తున్నారు. ఇదే కాక గానుగపాడు గ్రామానికి చెందిన పనికి భాస్కర్ అంగవైకల్యుడు. తన భార్య సహాయంతో గ్రామంలో రైతు వద్ద రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని కుటుంబ పోషణకై కూరగాయలు పండిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో మంగళవారం అర్ధరాత్రి బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో కూరగాయలకు వేసిన పందిర్లు అన్ని నేలమట్టం అయ్యాయి. ఉదయాన్నే పొలానికి వెళ్లిన భాస్కర్ పందిర్లు కుప్పకూలిపోవడాన్ని చూసి ఒక్కసారిగా బోరున విలపించాడు.

**ఇంటి పైకప్పు కూలి భార్యాభర్తలు మృతి**

మిచౌంగ్ తుపాను ప్రభావంతో తెలంగాణలోని వివిధ జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలో ఒక ఇంటి పైకప్పు కూలి భార్యాభర్తలు ఇద్దరూ మృతి చెందారు. అశ్వాపురం మండలం భీమవరంలో వర్షం, చలి కారణంగా 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. రెండు రోజులుగా పడుతున్న వర్షానికి ప్రధాన రహదార్లపైకి భారీ ఎత్తున వరద నీరు చేరింది. వివిధ చోట్ల లోతట్టు ప్రాంతాలు, కాలనీలు వరద దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇళ్లలోకి వరద నీరు చేరింది. మణుగూరు ఏరియా సింగరేణి ఉపరితల గనుల్లోకి వరద నీరు చేరింది. దీంతో సుమారు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మట్టి వెలికితీత పనులను పూడా అధికారులు పూర్తిగా నిలిపివేశారు. వేరుశెనగ, వరి, పత్తి, మిర్చి తదితర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. రాశుల మీద ఉన్న ధాన్యం నీటి పాలైంది. రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, జగిత్యాల, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల భారీ, కొన్ని ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ఎడతెరిపి లేని వాన కురిసింది. దీంతో మహబూబాబాద్‌లో కలెక్టర్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. వర్షాలకు వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట్ నియోజకవర్గం వ్యాప్తంగా అతి భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి వంకలు, వాగులు పొంగుతున్నాయి. దమ్మపేట్‌లో రెండు రోజులుగా పడుతున్న వర్షానికి ప్రధాన రహదారిపై భారీ ఎత్తున వరద నీరు చేరింది. నెమలిపేట్ వద్ద వాగు పొంగడంతో వరద నీరు ఇళ్లలోకి చేరింది. గాయత్రీనగర్, పలు కాలనీలు వరద నీటితో జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పినపాక నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 07-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
దశమి తె.5.08, హస్త పూర్తి,
వ.మ.3.43-5.29, దు.ఉ.10.07-10.51, 2) మ.2.34-3.19
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఋణాలకు సంబంధించిన విషయాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం :** మనసుకు తోచిందే చేయడం తప్ప ఇతరుల మాటను లెక్క పెట్టరు. దైవ సందర్శనం.

**మిథునం :** చిన్నచిన్న అవసరాలకు గాను అధికంగా శ్రమించవలసి రావడం వలన వత్తిడి అధికంగా ఉంటుంది.

**కర్కాటకం :** మీ పరపతిని ఉపయోగించి అతిముఖ్యమైన వ్యవహారాలను సానుకూల పరచుకోగలుగుతారు.

**సింహం :** రచనా వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. అదృష్టానికి దగ్గరగా రోజులు నడుస్తున్నట్లు భావిస్తారు.

**కన్య :** హోదాలను పెంచే ఒకానొక సంస్థలో సభ్యత్వాన్ని తీసుకుంటారు. ఉమ్మడి కొనుగోళ్ళను సాగిస్తారు.

**తుల :** ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో మెలకువలు పాటించండి. లిఖిత పూర్వక వ్యవహారాలను సాగిస్తారు.

**వృశ్చికం :** మొహమాటాలకుపపోయి కొన్ని కార్యక్రమాలను నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు :** కుటుంబంలో ఇతరుల జోక్యం అప్రశాంత వాతావరణానికి కారణమవుతుంది. ధనలాభం.

**మకరం :** కాంట్రాక్టుదారులకు శ్రమ మీద ఫలితాలు సానుకూల పడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**కుంభం :** ఉన్నత విద్యాభ్యాసానికి గాను బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. ధన లాభం.

**మీనం :** రహస్యమైన ఆలోచనలు ప్రణాళికలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ భేటీ

## తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడితో తజా రాజకీయ పరిస్థితులపై జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కల్యాణ్ చర్చించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో బుధవారం పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరువురి మధ్య ఆంధ్రప్రదేశ్‌తో పాటు, తెలంగాణలో చోటు చేసుకున్న తాజా రాజకీయ పరిణామాలపై చర్చ జరిగింది. ప్రధానంగా తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య పొత్తుకు సంబంధించిన ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భావించినట్లు తెలియవచ్చింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇరు పార్టీల మధ్య సీట్ల కేటాయింపు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. అలాగే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయాల్సిన వ్యూహాలను గూర్చి కూడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. అదేవిధంగా రాష్ట్రంలో ఓట్ల అక్రమాలకు పాల్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారంపై ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడవుతోంది. అంతే కాకుండా ఆ దిశగా ఇరు పార్టీలు ఉమ్మడిగా ఐక్య పోరాటాలను నిర్వహించే విషయమై కూడా చర్చించారు. కాగా ఇదే తరహాలో గత నెల 4వ తేదీన చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో ఇరు పార్టీలు సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవడం, ఉమ్మడి మినీ మేనిఫెస్టోను రూపొందించడం వంటి పరిణామాలు గత నెలరోజుల్లో వేగంగా చోటు చేసుకున్నాయి.

ఆదివారం గత వారం విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 307 పేజీలు : 10+4 వెల : 6.50



చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ భేటీ 2లో
తెలంగాణలో ప్రజా ప్రభుత్వం నిర్మిస్తాం: రాహుల్ 3లో




బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని కలిసి ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

# నేడే రేవంత్ ప్రమాణం

## కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఎల్బీ స్టేడియం ముస్తాబు

## ముహూర్తం: మధ్యాహ్నం గం॥ 1.04

## హాజరు కానున్న సోనియా, ఖర్గే, రాహుల్, ప్రియాంక తదితరులు

## గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ బృందం

## ఏర్పాట్లు పరిశీలించిన సిఎస్ శాంతికుమారి



బుధవారం ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎస్ శాంతికుమారి, డిజిపి తదితరులు

**హైదరాబాద్, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** తెలంగాణలో గురువారం కొత్తసర్కార్ కొలువుదీరనున్నది. మధ్యాహ్నం ఒంటిగంట నాలుగు నిమిషాలకు మూడవ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి రాష్ట్ర పాలనా పగ్గాలు పట్టుకోబోతున్నారు. గురువారం ఉదయం 10:28కి ప్రమాణస్వీకారం చేయాల్సివుండగా అది మధ్యాహ్నం 1:04కు వాయిదా పడింది. ఎల్‌బి స్టేడియంలో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగబోతున్నది. రేవంత్ తో పాటు పదకొండు మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని తెలపడానికి తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం గవర్నరర్ తమిళసైని బుధవారం మధ్యాహ్నం కలిసింది. కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవిలతో కూడిన బృందం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సమావేశమైనారు. సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు ఉన్నలేఖను అందజేశారు. దీంతోపాటు 64మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను ఇచ్చారు నూతన ప్రభుత్వం ≫2

## అసెంబ్లీకి పోటీచేసిన పదిమంది ఎంపీల రాజీనామా



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** పార్లమెంటు సభ్యులుగా కొనసాగుతూ అసెంబ్లీఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించిన వారంతా ఇపుడు తమతమ ఎంపిస్థానాలకు రాజీనామాలు సమర్పిస్తున్నారు. హిందీ బెల్ట్‌లో ఎక్కువగా పదిమందివరకూ ఎంపిలు పోటీచేసారు. మరో ఇద్దరు ఇతర ఎంపిలు బాబా బాలక్‌నాథ్, రేణుకాసింగ్‌లు నేటి పార్లమెంటు సమావేశాలకు హాజరుకాలేదు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ఎంపిలు కూడా ఎమ్మెల్యేస్థానాలకు పోటీచేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేకించి హిందీ బెల్ట్‌నుండి సుమారు పదిమందికిపైగా ఉన్నారు. వీరంతా కూడా రాజీనామా చేయాలని పార్టీ ఆదేశాలు జారీచేసింది. పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, ప్రధాని నరేంద్రమోడీలను కలిసిన వీరంతా రాజీనామాచేయాలన్న నిర్ణయానికి వచ్చారు. బిజెపి నాయకుడు ప్రహ్లోద్‌సింగ్ పటేల్ మధ్యప్రదేశ్‌లోని నర్సింగ్‌పూర్‌నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేబినెట్‌మంత్రిగాను, ఎంపి పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మాజీ వనయవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, ఆహారశుద్ధి, పరిశ్రమల శాఖ మంత్రిప్రహ్లోద్‌సింగ్ పటేల్, లోక్‌సభ ఎంపిలు రాకేష్‌సింగ్; ఉదయ్‌ప్రతాప్, రితిపాథక్‌లు అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌నుంచి గెలిచారు. ఇక ఎంపిలు అరుణ్‌సావో, గోమతిసాయిలు కూడా ఛత్తీస్‌ఘర్‌లో ఎన్నిక కావడంతో వారుకూడా రాజీనామాచేసారు. రాజస్థాన్‌నుంచి ఎంపి ≫2



తడిసిన పంటను చూపుతున్న రైతులు



అశ్వారావుపేట మండలంలో నీట మునిగిన పంటలు

# భారీ వర్షాలకు తీవ్ర పంట నష్టం

## కోట్లలో ఉండొచ్చంటున్న అధికారులు

## కల్లాల్లోనే తడిసి ముద్దవుతున్న ధాన్యం

## నీట మునిగిన మిరప, పత్తి, మొక్కజొన్న

**హైదరాబాద్/హన్మకొండ /చంద్రుగొండ, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఆరుకాలం కష్టించి అప్పు సప్పు చేసి, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికందే సమయానికి ప్రకృతి కన్నెర్ర చేయడం వరుణ దేవుడి ఉగ్రరూపంతో ప్రతి సంవత్సరం అన్నదాతల ఆశలు అడియాశలవుతున్నాయి. పక్కరాష్ట్రాలైన తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో మిచంగ్ తుఫాన్ విలయతాండవం చేసిన విషయం విధితమే. కాగా మిచంగ్ తుఫాన్ ఎఫెక్ట్ తెలంగాణ రాష్ట్రందే కాకుండా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో సైతం ప్రభావం చూపింది. తుఫాను ఎఫెక్ట్ వలన గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని ముసురు వర్షాల వలన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కర్షకులను కంటతడిపెడుతుంది. గత 15 రోజులుగా జిల్లాలోని రైతులు, వరి పంటను కోసి అమ్మకం కోసం కల్లాల్లోనే రాశులుగా పోశారు. కాగా కురుస్తున్న వర్షాలకు కల్లాల్లోనే వరి ధాన్యం తడిచి ముద్దవడం మొలకలు ఎత్తుతుండటంతో ధాన్యం రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని, ఏజెన్సి ప్రాంతాలైన ములుగు, ఏటూరునాగారం, మహబూబాబాద్, నర్సంపేట, వరంగల్ హన్మకొండ ప్రాంతాలలో రైతులకు చేతికందిన మిరప, పత్తి, మొక్కజొన్న పంటలు ఈదురు గాలులకు అడ్డం పడి వర్షపు నీటిలో మునిగిపోవడంతో అన్నదాతలు పెట్టిన పెట్టుబడి మీద పడిపోతుందేమోనన్న ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మిర్చి పత్తి, ఏరుదామనే సమయంలోనే వర్షం పడుతుండటంతో చెట్లకు కాసిన మిర్చి, పత్తి, కురుస్తున్న వర్షాలకు నేలరాలడం పత్తి తడిచి ముద్దయి నల్లపడటంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. గత రెండు సంవత్సరాలుగా భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలకు ఈ ఏడయినా ప్రకృతి సహకరిస్తుందని ఆశించిన రైతులకు మిచంగ్ తుఫాన్ ప్రభావం వలన భారీ నష్టమే జరిగే అవకాశం ఉందని తడిచన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం ఎలాంటిగిట్టుబాటు ధరలో కోత లేకుండా కొనుగోలు చేయాలని మిర్చి, పత్తి, మొక్కజొన్న దెబ్బతిన్న పంటలకు అధికారులు చొరవ చూపి పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని పూర్తి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని జిల్లా రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతుంది. కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత మూడురోజులనుంచి ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో కూడిన కురుస్తున్న వర్షాలకు మండలంలోని ≫2




జనవరి లేదా ఫిబ్రవరిలో

## సర్పంచ్ ఎన్నికలు?

**హైదరాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** తెలంగాణలో మరోసారి ఎన్నికలు రానున్నాయి. అయితే ఈసారి సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి కసరత్తును ఎన్నికల కమిషన్ మొదలు పెట్టింది. 2024 జనవరిలోగానీ, ఫిబ్రవరిలోగానీ ఎన్నికలు నిర్వహించేల రాష్ట్రఎన్నికల కమిషనర్ కసరత్తును ముమ్మరం చేసింది. సర్పంచ్‌లకు సంబంధించి పదవి కాలం 2024 జనవరి 1వ తేదితో ముగియనుంది. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు,వార్డుమెంబర్లు రిజర్వేషన్లపై వివరాలు పంపించాలని అధికారులను కోరినట్లు తెలిసింది. సర్పంచ్‌లకు సంబంధించి, వార్డుమెంబర్ల రిజర్వేషన్‌లపై వివరాలను గ్రామ కార్యదర్శులు ఎలక్షన్‌కు పంపించారు. వివరాలు రాగానే ప్రభుత్వానికి పంపించి ఆ తరువాత నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈనెలాఖరులోగా కసరత్తు పూర్తిపూర్తిచేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ప్రధానంగా ఓటరు జాబితా, వార్డులకు సంబంధించి రిజర్వేషన్ల పక్రియను వేగంవంతంగా పూర్తిచేయాలని ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.



## సామాజిక సమతుల్యతతో

# కొత్త కేబినెట్!

## కాంగ్రెస్ అధిష్ఠానంతో రోజంతా నేతల మంతనాలు

## మంత్రివర్గంలో చోటుకోసం భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు మరికొందరు నేతలు సుదీర్ఘ చర్చలు

**హైదరాబాద్, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలుదీరనుంది. మధ్యాహ్నం 1:04 నిమిషాలకు సిఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో సామాజిక సమతుల్యత పాటించాలని కాంగ్రెస్ అదిష్ఠానం భావిస్తోంది. రాష్ట్ర కేబినెట్‌తో పాటు ఇతర కీలక పదవుల్లో ఆయా వర్గాలకు ప్రాధాన్యత కల్పించే దిశలో అడుగులు వేస్తుంది. మరోవైపు మంత్రి పదవులు ఆశించేవారు ఢిల్లీ కాంగ్రెస్ అధినేతలతో ఢిల్లీలో రాయబారాలు మొదలపెట్టారు. తెలంగాణ మంత్రివర్గంలో చోటు కోసం ఢిల్లీలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు,ప్రేమసాగర్‌రావు,మల్‌రెడ్డి రంగారెడ్డి పాటు పలువురు అదిష్ఠానం పెద్దలను కలిశారు. డికెశివకుమార్‌ను ఇతర కాంగ్రెస్ అధినేతలను కలిసి కాంగ్రెస్‌నేతలు మంత్రిపదవులలో స్థానం కల్పించాలని కోరినట్లు సమాచారం.అదిష్ఠానంపైనే సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. మంత్రివర్గ కూర్పుపై అదిష్ఠానం మల్లాగుల్లాలు పడుతోంది. వరుసగా ఏఐసిసి నేతలతో రేవంత్‌రెడ్డి సమావేశమైనారు. రేవంత్‌రెడ్డితో ఆరుగురు మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఒక డిప్యూటీ సిఎం,తొమ్మిదిమంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని సమాచారం. స్పీకర్ ఎవరనేది ఇంకా తేల్చాల్సివుంది. మరోసారి పూర్తిగా మంత్రి వర్గ సీకరణచేయనున్నారు. మంత్రి వర్గంలో డిప్యూటీ సింఎంగా భట్టీ విక్రమార్క,దామోదరరాజనర్సింహ(మాదిగ) గడ్డంవివేక్(మాల) సీతక్క(గిరిజ) పొన్నంప్రభాకర్(గౌడ), కొండ సురేఖ (పద్మశాలి),ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటిశ్రీనివాసరెడ్డి, మల్‌రంగారెడ్డ, తుమ్మల నాగేశ్వరావు (కమ్మ) దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు (బ్రాహ్మణ) షబ్బీర్ అలీ ,జూపల్లి కృష్ణారావు(వెలమ)లేదా ఆదిలాబాద్ జిల్లా ప్రామాణికత కోసం ప్రేమసాగర్‌రావు(వెలమ) శ్రీహరి ముదిరాజ్ లేదా వీర్నపల్లి శంకర్‌లకు చోటు వుండే అవకాశం వుంటుందని రాజకీయ పరిశీలకులు వూహిస్తున్నారు. స్పీకర్‌గా రేవూరి ప్రకాశ్‌రెడ్డి లేదా శ్రీదర్ బాబులలో ఎవరో ఒకరిని నియమించవచ్చుఅని చర్చ కొనసాగుతోంది.

# కొత్తసిఎం తొలిసంతకం దేనిపైన?

## ఆరు గ్యారెంటీలపైనే అందరి చూపు

## దివ్యాంగురాలు రజనికి తొలి ఉద్యోగం!


**హైదరాబాద్, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సిఎంగా గురువారం ప్రమాణస్వీకరాం చేయగానే రేవంతరెడ్డి తొలి సంతకం దేనిపై చేస్తాడు అనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే, పార్టీ మొదటినుంచి చెప్పుకుంటూ వచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు ఫైల్ మీద సంతకం చేయాలని నిర్ణయించారు. అదే విధంగా తొలి నియమాకం కూడా ఖరారుఅయింది. రజనీ అనే మహిళకు ఇవ్వడానికి వీలుగా చర్యలు తీసుకుంటున్నారు. 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశాక ఉచిత విద్యుత్ ఫైల్ పైన సంతకం చేశారు. 9న మంత్రివర్గ సమావేశంలో ఈ పథకాల అమలు తీరుపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటారు. ఇదే సమయంలో కూడా రాజకీయ నియామకాలపై కూడా రేవంత్‌రెడ్డి దృష్టిసారించారు. తెలంగాణ పాలనలో తొలి ఉద్యోగం రజనీ అనే యువతికి దక్కనుంది. ఈమేరకు ఆదేశాలు జారీచేయాలని అధికార యంత్రాంగాన్ని రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేవారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రజనీ ఉద్యోగం ఇస్తానని స్వయంగా ప్రకటన చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడా గ్యారెంటీని నెరవేర్చేందుకు సిద్ధమైనారు. అక్టోబర్ 17న నాంపల్లికి చెందిన రజని అనే దివ్యాంగురాలు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కలిసింది. రజని రెండేళ్ళ క్రితం పిజి పూర్తి చేసి ఉద్యోగం కోసం వెతుకుతున్నది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు రావడంలేదని రేవంత్ రెడ్డికి విన్నవించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొదటి ఉద్యోగం నీకే ఇస్తాం. డిసెంబర్ 9న ఎల్‌బి స్టేడియంలో కాంగ్రెస్ సిఎం ప్రమాణ స్వీకార సభ ఉంటుంది ఆ సభకు మల్లికార్జున ఖర్గే సోనియాగాంధీ వస్తారు . ఆసభలోనే మొదటటి ఉద్యోగం నీకేనమ్మ ఇదీ నా గ్యారెంటీ అంటూ రేవంత్ రెడ్డి ఆమెకు హామి ఇచ్చారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుమీద స్వయంగా ఆయన రనిపేరు రాసి కింద సంతంకం కూడా చేశారు. నెలన్నరతరువాత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకాబోతున్నది.ప్రమాణస్వీకారం రెండు రోజుల ముందే జరగబోతున్నది.

**తొలి ఉద్యోగం నాకే అన్న సంతోషం .....!**

తెలంగాణలో తొలి ఉద్యోగం నాకే రాబోతున్నందుకు సంతోషంగా ఉంది. రేవంత్‌రెడ్డి సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. గాంధీభవన్ వెళ్ళినప్పుడు ఆయన నాకు ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చారు. ఇప్పుడు ఆహామి ఆయన నెరవేరుస్తుండడంతో హ్యాపీగా వుంది.

## తెలంగాణ ప్రజలకు రేవంత్ ఆహ్వాన లేఖ

**హైదరాబాద్, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా రావాలని ఇదే నా ఆహ్వానంఅంటూ తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డి బహిరంగలేఖ ప్రజలకు రాసినారు. హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరగనున్న ప్రమాణస్వీకారానికి ప్రజలు రావాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణ ప్రజలకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల పోరాటం అమరుల త్యాగం, సోనియాగాంధీ ఉక్కుసంకల్పంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అందరి ఆకాంక్షలు నెరవేర్చే ఇందిరమ్మ రాజ్యస్థాపనకు సమయం ఆసన్నమైందని హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య, పారదర్శక పాలన అందించేందుకు బలహీన వర్గాలు,దళిత, గిరిజన మైనార్టీ రైతు,మహిళ, యువత సంక్షేమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మీ అందరి ఆశిస్సులతో ప్రజా ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయబోతున్నది అని రేవంత్ తెలిపారు. ఈ మహోత్సవంకు అందరికీ ఇదే ఆహ్వానం అని రేవంత్ లేఖలో పేర్కొన్నారు.




## వారసత్వ రాజకీయ చతురత అలవడని రాహుల్ గాంధీ

### డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం తన పుస్తకంలో ప్రస్తావించిన కుమార్తె శర్మిష్ఠ

5లో

# హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా శివధర్‌రెడ్డి!

**హైదరాబాద్, డిసెంబరు 6:** నగర పోలీస్ కమిషనర్‌గా సీనియర్ పోలీస్ అధికారి బి.శివధర్‌రెడ్డిని నియమించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం రైల్వే విభాగం అదనపు డిజిగా ఉన్న ఆయన 1994 బ్యాచ్‌ఐపిఎస్ అధికారి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన శివధర్‌రెడ్డి గతంలో తెలంగాణ నిఘా విభాగం అధిపతిగా కూడా పనిచేసారు. బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న రేవంత్‌రెడ్డిని శివధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.

వార్త

స్నేహితుల్ని ఎన్నుకోడానికి వెనుకా ముందు ఆలోచించు. ఎన్నుకున్న తర్వాత వారితో స్నేహం దృఢంగా కొనసాగేటట్టు చూడు.

-సోక్రటీస్

# తుఫాన్‌లతో అల్లాడుతున్న అన్నదాతలు

సాంకేతికంగా ఎంత అభివృద్ధిచెందినా మరెన్నో కొత్త విషయాలు కనుగొన్నా, కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచక తప్పని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. వాన రాకడ, ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్లు వరదలకు సంబంధించిన ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం ముందుగా అందివ్వలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో కొంతమేరకైనా వాన రాకడా పోకడ గూర్చి ముందస్తుగా సమాచారం అందివ్వగలుగుతున్నా మనదేశ వాతావారణ శాస్త్రజ్ఞులు ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదనే విమర్శలున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా సమాచారం అటుంచి జరుగుతున్న నష్టాన్ని కట్టడి చేయలేకపోతున్నారు. తుఫాన్‌లు,వర్షాలు, వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతులనేది నిర్వివాదం. మిగిలిన వర్గాలపై తుఫాన్‌లు, వరదల ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది వ్యవసాయ రంగానికి మాత్రమే.అయితే ఆ రంగంపైపడిన ఆ ప్రకృతి విలయ ప్రభావం వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడక తప్పదు.ప్రస్తుతం అటు తమిళనాడు, ఇటు తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న మిచాంగ్ తుఫాన్ భారీ నష్టాన్నే చేకూర్చిందని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాల్లో దాదాపు జనజీవనమే స్తంభించిపోయింది. రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలు 80నుంచి 100కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురు గాలులు పట్టణాలు, పల్లెలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. నెల్లూరు జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రకాశం, బాపట్ల, గోదావరి జిల్లాలు కాకినాడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఇక తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో ఈ తుఫాన్ భారీ బీభత్సమే సృష్టించింది. లోతట్టు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ట్రాక్టర్లతోపాటు పడవలు, ఇతర రవాణా వాహనాల్లో దాదాపు ఐదువేల మంది సిబ్బంది పలు ప్రాంతాల్లో జరుగుతున్న సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పటివరకు తుఫాన్‌వల్ల ఒక హెడ్‌కానిస్టేబుల్ తోసహా పన్నెండు మంది మృతిచెందినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. మరో డజన్‌మంది వరకు గాయపడ్డారు. తెలంగాణలో కూడా ఈ తుఫాన్‌తో ఏర్పడ్డ వర్షాల వల్ల వ్యవసాయరంగానికి భారీ నష్టమే కలిగింది. వేలాది టన్నుల ధాన్యం తడిసిపోయింది.మరొకపక్క పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీగానే నష్టం వాటిల్లింది.మొత్తం మీద ఈ తుఫాన్‌ల వల్ల జరుగుతున్న నష్టాలను కొంత మేరకు నివారించగలుగుతున్నా ప్రణాళికబద్ధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వాతావరణంలో వచ్చే మార్పులతో తుఫాన్‌లు ఏర్పడుతున్నా వాటిని అడ్డుకోలేకపోయినా జరుగుతున్న నష్టాలకు అడ్డుకట్టవేయడంలో పాలకులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. అయితే ముందుగా సమాచారం ఇచ్చి ప్రాణనష్టాన్ని గతంలో కంటే గణనీయంగా తగ్గించగలిగారు.తుఫాన్‌ల గూర్చి అధ్యయనం యాభైయేళ్ల కింద ఆరంభమైనా రాకడా,పోకడా గూర్చి కొంత సమాచారం అందించగలుగుతున్నా నియంత్రించి నష్టాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి నేటికీ కొనసాగుతున్నది. అంతేకాదు తుఫాన్ గూర్చి ముందుగా హెచ్చరిస్తున్నారే తప్ప వాటి ప్రభావం ప్రజాజీవనంపై పడకుండా వాటి దిశను మార్చే శక్తి ఇంకా మన శాస్త్రవేత్తలు కనుగొనలేదు. 1961 నుంచి కృత్రిమ ఉపగ్రహాలు, శాటిలైట్లు అందుబాటులోకి వచ్చినా వాతావరణాన్ని అవగాహన చేసుకొని రాకపోకల రహస్యాలను కొంతమేరకు కనుగొంటున్నారు. తుఫాన్‌లు ఎక్కువగా బంగాళాఖాతంలోనే ఆవిర్భవిస్తున్నట్లు వాతావరణ రికార్డులే వెల్లడిస్తున్నాయి. అరేబియా సముద్రంలో ఒక తుఫాన్ వస్తే బంగాళాఖాతంలో నాలుగుతుఫాన్‌లు వస్తున్నాయి.అయితే ఆ తుఫాన్‌లు తీరం దాటేటప్పుడు వీస్తున్న గాలులతో సృష్టిస్తున్న బీభత్సం అంతాఇంతాకాదు. అంతేకాక కొన్ని తుఫాన్‌ల కాలపరిమితి సగటు ఐదారు రోజులు మించి ఉండదు.కానీ శాస్త్రవేత్తలు ఊహించని విధంగా 31రోజులకు మించిపోయింది. 1994లో వచ్చిన టైపూన్‌జాన్ తుఫాన్ 31రోజులుండగా 1971లో వచ్చిన తుఫాన్ హరికేన్‌జింజర్ 28రోజులు ఉంది.ఇక తుఫాన్‌లతో వీస్తున్నగాలులు పరిశీలిస్తే ఎంతటిబీభత్సం సృష్టిస్తున్నాయో తెలుస్తుంది.1977నవంబర్ 19న వచ్చినతుఫాన్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరిచిపోలేనిది. అది సృష్టించిన బీభత్సం నుండి దివిసీమ ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. అప్పుడుగంటకు 260కిలోమీటర్ల వేగంతో గాలలు వీయడంతో సముద్రం ఉప్పొంగి ఊర్లకు ఊర్లనే ముంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే ఆ తుఫాన్ ఉన్నప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోతుంది.ఇక 200మీటర్లు దాటితే పరిస్థితి ఎలాఉంటుందో చెప్పక్కర్లేదు. తుఫాన్‌లు సృష్టిస్తున్న బీభత్సంతో సిరిసంపదలతో తులతూగే పల్లెసీమలు మరుభూమిగా మారిపోతున్నాయి. మానవజాతిమీద పగతో ప్రకృతి పిచ్చిబట్టిపంతంబూని దెబ్బగొడుతున్నట్టుగా ఉంటుంది.ఈ తుఫాన్‌లను కట్టడిచేయలేకపోయినా వాటివల్ల జరిగే బీభత్సాన్ని అడ్డుకునేందుకు కొన్నిదేశాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయి.తీరప్రాంతాల్లో దట్టమైనచెట్లను పెంచడం,ఇతర కార్యక్రమాలద్వారా ప్రాణ,ఆస్తి నష్టం తగ్గించేందుకు చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉంది.

చదరంగంలో వలెనే, జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## ప్రగతి భవన్ ఇక ప్రజాభవన్

**తెలంగాణ** రాష్ట్ర ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా పేరు మార్చడం సంతోషం. ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై రాష్ట్రముఖ్యమంత్రి ??గారిని అధికారులను, ప్రజాప్రతినిధులను కలవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత సమయంలో వినతి పత్రాలు స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలి. ప్రతి వినతి పత్రానికి తగిన పరిష్కారం సమాధానం సామాన్య మానవులకు కూడా లభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్‌జిల్లా

## ట్రైబల్ యూనివర్సిటీ

**తెలంగాణ** రాష్ట్రంలోని మేడారంలో ఉన్నటువంటి సమ్మక్క, సారలమ్మ జాతర రెండుసంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర ఇదే. అయితే ఇక్కడున్న గిరిజనుల ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. సోమవారం పార్లమెంటులో జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయం. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి ప్రజలకుమంచి ఉన్నతవిద్య అందుబాటులోకి వస్తుంది. అలాగే వారి కళలు,సంస్కృతి, సంప్రదాయాలపై పరిశోధనలుచేయడానికి, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడానికి బంగారు బాటలు పడనున్నాయి. కేంద్ర విశ్వవిద్యాలయం చేసే ఇతర కార్యకలాపాలు ఈ యూనివర్సిటీ నిర్వహిస్తుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## రైతులను ఆదుకోవాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ఎంతో మంది నష్టపోతున్నారు. పండించిన పంటలు చేతికి అందకుండానే నీటిపాలు కావడంతో రైతులు కృంగిపోతున్నారు.ఎన్నో ఇళ్లు కూలిపోవడంతో ప్రజల పరిస్థితి అయోమయంగా ఆందోళనగా ఉంది.ఎవరు ఆదుకుంటారాఅన్నట్లుగా ఉన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అంచనా వేసి అందచేయాలి.

-ఎన్.రామకృష్ణ,ఖమ్మం జిల్లా

## పెరుగుతున్న సైబర్ నేరాలు

**ప్రస్తుతం** అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో సోమవరాం వెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొంత మెరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులుకృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంతమంది నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నారు. దీనివల్ల చాలామంది నష్టపోతున్నారు.కావునా అందరూసైబర్ నేరాలు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-గొట్టిముఖ్ఖల ప్రియాంక, ములుగు జిల్లా

## ఎన్నికల గంట మోగింది

**సింగరేణిలో** గుర్తింపు సంఘం ఎన్నికల గంట మోగింది. ఇది రిటైర్డ్ ఉద్యోగులకు ఒక సదవావకాశమని భావిస్తున్నారు. ఎందుకంటే ప్రతి రిటైర్డ్ ఉద్యోగులు స్థిర నివాసం ఏర్పరుచుకొని ఉన్నారు.వీరి సంతానం డిపెండెంట్ ఉద్యోగాలు కూడా చేస్తూ ఉంటారు. కూడా కావున పెన్షన్ పెంపుదల, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాల కోసం ఓట్ల కోసం వచ్చే కార్మిక సంఘాల విజ్ఞప్తిచేసి వారిపై ఒత్తిడి పెంచాలి.అంతేకాక పనిచేస్తున్న ఉద్యో గులు కూడా సమస్యలు అర్థం చేసుకొని సాధించుటకు బాధ్య తగా సహకరించాలి. దాదాపు అన్ని సంఘాల నాయకులు అందరూ రిటైర్డ్ అయిన వారే.

-దండంరాజు రాంచందర్‌రావు, రాంగుండం

## కాంగ్రెస్‌వైపు మళ్లిన ప్రజలు

**తెలంగాణ** రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసింది. రాష్ట్ర ప్రజల గాలి ఈసారి కాంగ్రెస్ వైపు మళ్లింది. మార్పు కోరుకుంటున్నాం అని బల్లగుద్ది ఓట్లు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిపాలనకు దూరం అయిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాటి నుండి కూడా ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోయింది. కానీ ఇన్నాళ్లకు ఆ అవకాశం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కి అందించారు.

-గిరిపట్ల, యాదాద్రి భువనగిరిజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈ గెలుపు మరో మలుపు కావాలి..

**కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని బడుగు బలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు. నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడి పాలన సాగించాలి. దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలా శుభసూచకం.**

డా.యస్.విజయ కుమార్

హోరాహోరీగా జరిగిన తెలంగాణ ఎన్నికల సమయంలో చివరికి కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించింది. వాస్తవానికి ఈ పోటీ ప్రధానంగా కెసిఆర్, రేవంత్‌రెడ్డి మధ్యనే నడిచిందని చెప్పవచ్చు. బిఆర్‌యస్‌లో కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులను ప్రధాన బ్యాట్స్‌మన్‌లుగా చెప్పవచ్చు. పోతే కాంగ్రెస్‌లో బ్యాట్స్‌మెన్ అందరూ 'సూపర్'లే అయినా క్రెడిట్ మాత్రం టీం కెప్టెన్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. ఇప్పటివరకు కెసిఆర్ నోరే ఆ పార్టీకి విజయం చేకూరుస్తూ వచ్చింది. ఈసారి ఆ గొంతుపై రేవంత్ నోరే విజయం సాధించింది. ఎందుకో ఈసారి కెసిఆర్ మాటల తూటాలు అసలు పేలలేదు. ఆ మాటల్లో కరుకుదనం లేదు. రెచ్చగొట్టే పిచ్ లేదు. ప్రసంగాలన్నీ చప్పగానే సాగాయి. మరి కాంగ్రెస్‌కు ప్రధాన సారథులు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలే. కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్ ఠాగూర్ కూడా చక్కగా సమన్వయం చేశారు. పోతే ఈసారి కాంగ్రెస్ ప్రధాన అంశంగా కెసిఆర్, కెటిఆర్,హరీష్, కవితలపై అవినీతి ఆరోపణలే ఎక్కువగా సంధించారు. ఎన్ని ఆరోపణలున్నా ఎన్నికల ప్రచారంలో మాత్రం కెసిఆర్ కుటుంబం అంతా తమ శక్తి మేరకష్టపడ్డారు. అందులో ఏ మాత్రం సందేహం లేదు. కాకుంటే జనాల్ని ఎక్కువగా రేవంతే ఆకర్షించాడు. కెసిఆర్,పార్టీపై నిప్పుల్నే కురిపించారు.రేవంత్ సభలకు జనం తండోప తండాలుగారావడం, రేవంత్ ప్రసంగాన్ని చివరివరకు ఆసక్తిగా వినడం మనం దరం చూశాం. బిఆర్‌యస్ అపజయాలకు అనేక కారణాలు తోడ్పడ్డాయి. ఆ మైనస్‌లే కెసిఆర్ సంక్షేమ పథకాల్ని కూడా మైనస్‌గా మార్చేశాయి. అవినీతి ఆరోపణలే చాలా విస్తృతంగా జనంలోకి ప్రాకిపోయాయి.అందువల్ల రైతుబంధు, దళిత బంధు లాంటి ఎన్నో మంచి పథకాల్ని కూడా ఓటర్లు తిప్పికొట్టారు. బిఆర్‌యస్ పార్టీని బంగాళాఖాతంలో పడేస్తానన్న రేవంత్ శపథం నెరవేరింది. ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్న కెసిఆర్ కుటుంబ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరే అయింది. కెసిఆర్ దొరతనం, ఎవర్నీ కలవకపోవడం, మంత్రులకు కూడా దర్శనం ఇవ్వకపోవడం, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం, జాతీయ పార్టీగా టి.ఆర్.యస్‌ను మార్చాక అవినీతి డబ్బంతా అన్ని రాష్ట్రాలకు పంపిస్తున్నాడన్న విమర్శ,కవితపై మద్యం కుంభకోణం, భూ సెటిల్మెంట్స్‌లో అధికార పార్టీ నేతలు వేల కోట్లు సంపాదించారన్న ఆరోణలు, బంగారు తెలంగాణ కేవలం నానుడిగానే మిగిలిపోవడం, నిరుద్యోగ సమస్య పెరిగిపోవడం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల స్కాం,వేల కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న సెక్రటేరియట్‌కు కెసిఆర్, రాకపోవడం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పరచిన 'ధరణి'లో కూడా లొసుగులు తలెత్తడం, కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్న ప్రచారం మేడికొండ రిజర్వాయర్ కుంగిపోవడం లాంటి అనేక అనేక కారణాలు బియర్‌ఎస్‌ను దెబ్బతీశాయి. పెద్ద ఓటమి కాకపోయినా అధికారాన్ని కోల్పోయేలా చేశాయి. కెసిఆర్‌గారు గతంలో చంద్రబాబు నాయుడు, వైయస్ఎస్ రాజశేఖర్‌రెడ్డి గార్ల లాగా రోజూ ఓ గంట ప్రజల్ని కలుస్తూ వారి సమస్యల్ని పరిష్కరిస్తూ ప్రజాభిమానం ఆకాశాన్నందుకొంటున్నాయి. ఇది సామాన్యులకు చాలా ఆగ్రహాన్నే తెప్పించింది. రియల్‌ఎస్టేట్ పెరిగిందని అన్ని సభల్లో గొప్పగా చెప్పుకోవడం సామాన్యులకు, మధ్యతరగతి వారికి అసలు నచ్చలేదు. కెసిఆర్ కుటుంబంలో అంతో ఇంతో జనాలకు అందుబాటులో ఉంటూ మాస్ లీడర్‌గా పేరొందిన వ్యక్తిగా హరీష్‌రావు గారినే చొప్పవచ్చు. ప్రెస్ మీట్స్ లో కెసిఆర్‌ను పాత్రికేయులు ప్రశ్నిస్తే వారిని గద్దించడం కూడా పాత్రికేయుల్లో కాస్తా వ్యతిరేకత కనిపించింది. ఇక హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో గెలిచిన సీట్లు బిఆర్‌ఎస్‌కు కొద్దిగా ఊరట నిచ్చిందనే చెప్పవచ్చు. ఇందుకు భిన్నంగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలే కనిపించింది. కాంగ్రెస్‌కు తొలిగెలుపునిచ్చిన అశ్వారావుపేటలో 30వేలకు పైగా ఆధిక్యత రావడం ఆ పార్టీకి మంచి భోణీఅనే చెప్పవచ్చు.



కొండా సురేఖ, సీతక్క, లాంటి వాళ్ల ఫలితాల అనంతరం చాలా ఘాటుగా కెసిఆర్ దొరల పాలన పోయిందంటూ విమర్శించారు. కాంగ్రెస్ విజయ కిరీట ధారణ ముమ్మాటికీ రేవంత్‌దే! కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు ఎంతోమంది ఎన్ని అడ్డంకులు సృష్టించినా, మనోవేదన కలిగించినా అన్నింటికి తట్టుకొని కొండంత నిబ్బరంతో చివరి వరకు నిలవగలిగాడు. పార్టీని విజయంవైపు నడవగలిగాడు. అసలు కాంగ్రెస్ పార్టీకి ఒకప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణంపోయగా, నేడు రేవంత్‌రెడ్డే ప్రాణం పోశాడు. రేవంత్ ఒక్క చేత్తో అశ్వాల్ని పరిగెత్తించాడు. గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల్ని తన వారైనా పక్కన పెట్టేశాడు. చిత్తశుద్ధితో అందరి గెలుపుకోసం శ్రమించాడు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు అంతర్గతంగా చేసినా ధైర్యంగా ఎదురొడ్డి నిలిచాడు. కాంగ్రెస్ అధిష్ఠానం పంపిన పరిశీలకులందరూ కూడా రేవంత్‌రెడ్డికి అండదండలందించారు. తన కుమార్తె పెళ్లి సమయంలో తనను కెసిఆర్ ఓటుకు నోటు కేసులో అరెస్టు చేయించాడన్నకోపం, కసి,రేవంత్‌ను బెబ్బులిగా మార్చాయి. వాస్తవంగా కెసిఆర్ భూ కుంభకోణాల, టెండర్లలో అవకతవకలు గూర్చి రేవంత్‌రెడ్డి అనేక సందర్భాల్లో జి.ఓలతో సహా ప్రెస్‌మీట్స్ పెట్టి బహిరంగ పరిచాడు. పత్రికల్లో పూర్తిగా అవి ప్రచురించకపోయినా టీవీలో వస్తున్నప్పుడు వీక్షకులు చాలా ఆసక్తిగా చూసేవారు. రేవంత్ మాటలకు బహిరంగ సభల్లో పెద్దఎత్తున విజిల్స్, చప్పట్లు జనాల్లో కనిపించేవి. బిఆర్‌యస్ బహిరంగ సభల్లో ఎందుకో ఆ ఉత్సాహం కనిపించేవి కావు. అప్పుడే జనం నాడి కొద్దిగా తెలిసిపోయింది.కెసిఆర్ తన పథకాలే తమని గెలిపిస్తాయన్న ధీమాతో కెసిఆర్ పోరాడాడు. కానీ విజయం తన నమ్మకాన్ని వెక్కిరించింది. కేవలం సంక్షేమ పథకాలే పాలకుల్ని తిరిగి గద్దె నెక్కిస్తాయన్న నమ్మకం ఈ ఎన్నికల్లో తప్పని తేలింది. రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, నాగం జనార్ధన్ రెడ్డి లాంటి వారు చివరిగా తెలుగుదేశాన్ని వదలి బిఆర్‌యస్‌లో చేరడం వాళ్లను నైరాశ్యంలో పడేసుంటుంది. త్వరలో జరిగే అన్ని రాష్ట్రాల్లోనూ సంక్షేమ పథకాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్నంత కాలం ఆ పార్టీ తెలంగాణలో రెండవ స్థానంలో ఉందన్న విషయం అందరూ అంగీకరించాల్సిందే. మరి దురదృష్టం ఆ బిజెపి, అధిష్ఠానం ఉన్న పళంగా రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని నియమించి తమ గొయ్యి తామే తవ్వుకున్నారు.అంతేవేగంగా ఆ పార్టీ గ్రాఫ్‌పడిపోయింది. ఇదే అదునుగా రేవంత్‌పార్టీని పరుగులెత్తించాడు. అటు బిజెపిని ఇటు టిఆర్‌యస్‌ను రెండింటినీ తొక్కుకెళ్లాడు. బిజెపి పతనానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయి. లిక్కర్‌స్కాంలో కవితను అరెస్టు చేయకపోవడం వెనుక బిజెపి పై ఓటర్లలో అనుమానాలు తలెత్తాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయని రేవంత్ కూడా చెప్పుతూ రావడం వాస్తవానికి దగ్గర అనిపించాయి. దీనికి జోడీగా ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ ఆడిన స్వాముల కథకూడా అటకెక్కించిన కెసిఆర్ బిజెపిలపై తిరిగి విమర్శలు చేయకపోవడం అందర్ని ఆశ్చర్యపరిచింది.వాళ్లిద్దరి మైత్రి బహుళ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. వీటన్నింటి కారణంగా బిజెపి పరిస్థితి అత్యంత దయనీయమైన స్థితికి చేరుకొంది. అందుకే బెంగళూరులోలాగా మోడీరోడ్‌షో చేసినా, ఊరూరూ తిరిగినా, చెడ్డా, స్మృతీ ఇరానీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ లాంటి బిజెపి హేమాహేమీలు తెలంగాణలో బలపం కట్టుకుని తిరిగినా ఆ పార్టీ చతికిలపడింది.కాంగ్రెస్ నాయకులు ముఖ్యంగా రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క మొదలగు వారి పాదయాత్రలు కూడా కాంగ్రెస్ విజయానికిఎంతో తోడ్పడ్డాయి.ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ పథకాలు కూడా జనం ఆమోదించారు.గ్యాస్ సిలిండర్ ధర రూ.500 మహిళలకు బస్సుల్లోఉచిత ప్రయాణం లాంటి పథకాలు మహిళల్ని ఎక్కువగా ఆకర్షించినట్లుఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ యాడ్ ఫిల్మ్స్ చాలా చక్కగా అందర్నీ ఆలోచించేలా ఉండి ఓటర్లను చైతన్యపరిచాయి. ఫలితాలు వెలువడ్డాయి. బిఆర్‌యస్ మరీ కృంగిపోకుండా,కాడె పడేయకుండా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర వహించాల్సి ఉంటుంది.ఇకనైనా తమలోనిలోపాల్ని దిద్దుకొని ముందుకు నడవాలి. కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిర్మ రాజ్యం తెస్తామని బడుగుబలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు.నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడిపాలన సాగించాలి.దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలాశుభసూచకం. ◆

# దేశభద్రతలో పౌర విమానయాన పాత్ర

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం డిసెంబరు 7న ప్రపంచదేశాలన్నీ అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటాయి. ఈ రోజున ప్రపంచ దేశాల్లో పౌర విమానయాన రంగం విమాన రవాణా, ప్రపంచ అభివృద్ధిలో విమాన రంగం పాత్ర వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు జరుపుతారు. అయితే చాలా మందికి ఇలాంటి రోజు ఒకటి ఉంటుందని తెలియదు. ముఖ్యంగా భారత్ లాంటి వర్ధమాన దేశాల్లో పౌరవిమానయాన దినంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అంతంత మాత్రమే. విద్యార్థులు, ప్రజలకు ఈ రోజు చరిత్రలో ఉన్న ప్రాధాన్యం ఎందుకో తెలిసే అవకాశం ఉండడం లేదు. అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని యేటా డిసెంబరు 7న ప్రపంచ వ్యాప్తంగా సామాజిక,ఆర్థికాభివృద్ధి కొరకు పౌరవిమానయానం ప్రాముఖ్యతను హైలైట్ చేయాలనే లక్ష్యంతో జరుపుకుంటారు. వాయు రవాణా భద్రత, సమర్థతను ప్రోత్సహించడానికి వాయు రవాణాలో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ పాత్ర గురించి అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ఇంటర్నేషనల్ ఫర్ ఏవియేషన్ సేఫ్టీ ప్రమాణాలను అభివృద్ధి చేసే బాధ్యత ఐక్యరాజ్యసమితిపై ఉంది.పౌర విమారామకిష్టయ్య సంగనభట్ల సహకారం, విమానయాన సంస్థ 1947 ఏప్రిల్ 4న ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం కెనడాలో ఏర్పాటుచేశారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కన్నా ముందు ఇంటర్నేషనల్




కమిషన్ ఫర్ ఎయిర్ నావిగేషన్ ఉండేది. దీని మొదటి సదస్సు 1903లో జర్మనీ దేశ రాజధాని బెర్లిన్‌లో జరిగిన రెండవ సదస్సులో 27 దేశాలు హాజరయ్యాయి. 1912లో లండన్‌లో జరిగిన మూడవ సదస్సులో విమానాల ఉపయోగం కోసం మొదటి రేడియో కాల్‌సైన్‌లను కేటాయించింది. 1944 డిసెంబరు 7న చికాగోలో జరిగిన సదస్సులో అంతర్జాతీయ పౌర విమానయాన ఒప్పందం కుదిరి, చికాగో సదస్సు ఒప్పందంపై 52 దేశాలు సంతకం చేశాయి. 26వ దేశం 1947 మార్చి 5న సదస్సును ఆమోదించింది. దీని ఫలితంగా పిఐసిఎఒ స్థానంలో 1947 ఏప్రిల్ 4న ఐసిఎఒ శాశ్వత సంస్థగా స్థాపించబడింది. 26దేశాలు ఈ సమావేశాన్ని ఆమోదించినప్పుడు శాశ్వత సంస్థ ఏర్పడుతుందనే ఒప్పందం ప్రకారం 1945 జూన్ 6న ఐసిఎఎస్ స్థానంలో పిఐసిఓఎ పని చేయడం ప్రారంభించింది. 50వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. వైమానిక భద్రత విషయంలో ఐసిఎఒ నాయకత్వ పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వైమానిక భద్రతను పెంపొందించడం ఈ సంస్థ పూర్తిస్థాయి లక్ష్యం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రపంచ వాతావరణ సంస్థ, ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ యూనియన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తోసహా ఇతర యుఎన్ సభ్యులతో కలిసి పనిచేస్తుంది.2020 నుండి 2023 వరకు ప్రపంచ పౌర విమానయాన రంగ అభివృద్ధికి సరికొత్త కల్పనను జోడించడం ప్రధాన థీమ్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ◆

# సమ్మిళిత ఆర్థికాభివృద్ధా? సంక్షేమ పథకాలా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

సంక్షేమపథకాలతోనే మేంమంత్రులు, ముఖ్యమంత్రులు,ప్రధాన మంత్రులు కూడా అయిపోతామంటే కుదరదని మన పాలకులు తెలుసుకుంటున్నారు. సంక్షేమ పథకాలు పేదలందరినీ కలుపుకొని పోలేవు అందరికీ అందవు అదే ఆర్థికాభివృద్ధి అయితే ఏదో ఒక రూపంలో పేదలు ఉద్యోగులు ప్రజలందరూ మమేకంకాగలరు. అప్పుడు ప్రభు త్వాలు దేశాభివృద్ధిని అభిలాషణీయ స్థాయిలో వృద్ధిని సాధిం చి పాలించవచ్చు. అలా లేని ప్రభుత్వాల బలహీనతలే వాటి పరాజయానికి కారణాలవుతున్నాయి. ఆర్థికాభివృద్ధిని సాధిం చేందుకు దానిని నడిపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉండాలి. వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రభుత్వ అదుపు ఆజ్ఞలలో పనిచేసే వారు భయం, భద్రతతో కూడా ఉండేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలవారు. కార్యనిర్వాహక దక్షత ఉన్న వారు.వాళ్లు లేకుండా నాయకులే పాలన సాగిస్తామంటే వారి సంక్షేమపథకాలే అలా మరల వారిని గెలిపించేస్తాయంటే అలా కుదరడం లేదు. ప్రజలకు తామే దేశాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నామని ఉపాధి ఆదాయాలు అభివృద్ధి అంతా మేమే చేస్తున్నామని తల ఎత్తుకొని తిరిగే వ్యవస్థ ఉండాలి. తలదించుకొని ఉచితాలు పొందేవారు దేశం లో వాళ్లకి వారు ఎక్కడున్నారో తెలియదు ఏమి చేయాలో తెలియదు. అప్పుడప్పుడు పాలకులు కూడా పరాయజయం పొందాల్సిందే. తరచుగా ప్రభుత్వాలు మారుతుంటాయి. ఇటువంటి పరిస్థితులలో సంతులిత వృద్ధి లేదు సమ్మిళిత వృద్ధి లేదు నిరంతర వృద్ధి అసలే లేదు. ఎందుకంటే దేశా భివృద్ధి వ్యూహంలో అందరిపాత్ర లేదు.తెలంగాణలో ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన 9 సంవత్సరాలపైగా లక్షల కొలదీ లబ్ధిదారులు పథకాలు అనుభవించినా ఆ ప్రభుత్వం ఓడిపోయింది. 43.70 లక్షల పెన్షన్లు, 68.9 లక్షల మందికి రైతుబంధు పథకం, నాలుగు లక్షల మందికి గొర్రెల కుటుంబాలకు సహాయం 38,000 మందికి దళిత బంధు పథకం 1.20 లక్షల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు ఇంత మంది లబ్ధి పొందినా ఇంకా ఎంతో మంది వాటిని పొందలేదని తెలుస్తుననది. వాళ్లు ఎవరికిడాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడుమకుతెరువు ఎలా? అందుకే సంక్షేమ పథకాల ద్వారా అందరూ అభివృద్ధి పథంలో ఉండరు. అప్పుడు ప్రభుత్వాలు కూలిపోతాయి, దేశాభివృద్ధి ఒడిదుడుకులకు గురై సమాజం అస్తవ్యస్తమవుతుంది. శాంతి సౌఖ్యంతో సమాజం అభివృద్ధి జరగాలి దానికి కావాల్సిన ప్రభుత్వం యంత్రాంగం ఉండాలి. స్టేట్ సమర్థవంతంగా పని చేయాలి. అలాపని చేయాలంటే ప్రభుత్వాలు తమ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి పరచుకుంటూ ఉండాలి. ప్రభుత్వ యంత్రాంగం అంటే ముఖ్యంగా సివిల్ సర్వెంట్స్ టెక్నోకార్డ్స ఇంజినీర్స్ ప్రణాళికా నిపుణులు మొదలైనవారు. మన దేశంలో ఒక మిలియన్ జనాభాకు 1600మంది మాత్ర మే సివిల్ సర్వెంట్స్ ఉండగా అమెరికాలో 7500 మంది ఉన్నారు. జి20 దేశాలలో తక్కువగా సివిల్ సర్వెంట్స్ ఉన్న దేశం మనది. మొత్తం ఉద్యోగులలో మన దేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగస్తులు కేవలం5.77మాత్రమే ఇండోనేషియాలో అయితే 8.7 శాతం, చైనాలో 28 శాతం, ఫ్రాన్స్‌లో 20 శాతం, ఇరాక్‌లో 15 శాతం, అమెరికాలో 19 శాతం, ఇరాన్‌లో 37 శాతం, యునైటెడ్ కింగ్డమ్‌లో 24 శాతం ఇలా ప్రభుత్వ యంత్రాంగంలో పని చేసేవారు మన దేశంలో స్వలనపంగా ఉన్నారు. అదేవిధంగా డాక్టర్లు ఉపాధ్యాయులు పోలీస్ జడ్జెస్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్స్ ఇతర ప్రభుత్వ ఉద్యో గులు ఒక మిలియన్ జనాభాకు తక్కువ ఉద్యోగస్తులు ఉన్నది మన దేశంలోనే. ప్రభుత్వాలు దీనివలన నిస్సహాయతతో ఉండి ప్రైవేట్ సేవలను వాడుకోవడం జరుగుతున్నది. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కన్సల్టెనఈఅ్స సేవలపై ఖర్చుపెట్టింది. దీనికి కారణం ప్రభుత్వాల నిరుద్యోగులకు ఉద్యోగులకు ఇచ్చి పర్మనెంట్‌గా నియమించుకొని వారి సేవలను ఉపయోగించుకోలేనందున ఈ దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఉద్యోగస్తులు అంటూ ఉంటే ప్రభుత్వాలు బలంగా ఉండేవి. ఉదాహరణకు మన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో 7000మంది మాత్రమే ప్రొఫెషనల్ పని చేస్తుండగా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులో 22000 మంది ప్రొఫెషనల్ తమ సేవలను అందిస్తున్నారు. అలాంటప్పుడే ప్రభుత్వాలు దేశాభివృద్ధిని ఎలా చేపట్టగలవు. ప్రజలకు ఉచితాలు ఇచ్చుకుంటూపోతే ఆర్థికాభివృద్ధి విధానాలను రూపొందించుకోకుండా తాము పాలకులమని భ్రమలో ఉంటే ప్రభుత్వాలు కుప్పకూలక ఏమవుతుంది? అంతేకాకుండా మనదేశంలో జిడిపిలో పనుల శాతం కానీ జిడిపిలో ప్రభుత్వవ్యయం శాతంగానీ అతితక్కువగా ఉన్నదేశంమనది. పన్నులు వసూలుచేయడంలోనో వైఫల్యం ఫలితంగా ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సురీత్యా ఆర్థిక కార్యక్రమాలు చేపట్ట లేక ఆర్థికాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టలేకపోతున్న దేశం మనది.దీనికికారణం దేశంలో గుడ్ గవర్నెన్స్ లేకపోవడమే. గుడ్ గవర్నెన్స్ ఉండాలంటే ప్రభుత్వ యంత్రాంగం బలంగా ఉండాలి. దాని కోసం కావలసిన మేరకు ఉద్యోగ కల్పన జరగాలి. అన్ని రంగాలలో ఉద్యోగస్తులు పని చేయడం వలన తద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలు భర్తీ చేయకుండా కొంతమంది సలహాదారులతో పాల కులే పాలించాలంటే ఇది ఏమీరాచరిక వ్యవస్థకాదు. ప్రజాస్వామ్యం లో పాలకులు ఎంతో ఉద్యోగస్తులు అంతే. ఇరువురు కలిసి సమాజాభివృద్ధికి పనిచేయాలి వీరిద్దరూ పరస్పర పూరకాలు. ప్రత్నామ్యాయం కాదు.పనిచేసేదిఉద్యోగస్తులు దిశానిర్దేశం చేసేది పాలకులు. ఇరువురు కలిస్తేనే సమాజ శ్రేయస్సును పెంపొందించుకోవచ్చు. అలా లేదంటే ఇటు ప్రభుత్వాలకు అటు ప్రజలకు సంక్షోభాలే. ◆

# రాజకీయ చతురత అలవడని రాహుల్!


## డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం ప్రసావించిన కుమార్తె





**న్యూఢిల్లీ,డిసెంబరు6:** రాహుల్ గాంధీ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే వ్యక్తి రాజకీయాలపై ఆయన పరిణతి సాధించలేదని మాజీరాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారట. ఈ విషయాలను ఆయన కుమార్తె తన పుస్తకంలో ప్రస్తావించారు. గాంధీ-నెహ్రూ కుటుంబాల వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాహుల్‌గాంధీకి రాజకీయ చతురత మాత్రం అబ్బలేదని మాజీ రాష్ట్రపతి, కాంగ్రెస్ నేత ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారని.ఇదే విషయాన్ని ఆయన కొన్నేళ్ల క్రిందట డైరీలో రాసుకున్నాడట.తన తండ్రి జీవితంపై రాసిన పుస్తకంలో ప్రణబ్ కుమార్తె శర్మిష్ఠ అంశాన్ని ప్రస్తావించారు. 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమంబర్స్' పేరుతో శర్మిష్ఠ ఈ పుస్తకాన్ని రచించారు. బతికున్న రోజుల్లో తండ్రి చెప్పిన విషయాలు, ప్రణబ్ డైరీతో పాటు ఆయన రాజకీయ జీవితంపై అధ్యయనం చేసి ఆమె ఈ పుస్తకాన్ని రాశారు. అందులో నెహ్రూ-గాంధీ కుటుంబం పట్ల ఆయనకున్న వ్యక్తిగత ఆరాధన, రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికరమైన అంశాలను వివరించారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికర అంశాలను వివరించారు. రాహుల్ గురించి ప్రణబ్ తన డైరీలో రాసుకున్న అభిప్రాయాలను కూడా పుస్తకంలో ప్రస్తావించారు. 'రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు. అనేక ప్రశ్నలు సంధిస్తారు. కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు. 2013 జులైలో రాహుల్ ఓసారి మా ఇంటికి వచ్చారు. పార్టీ పునరుద్ధరణకు సంబంధించిన తన ప్రణాళికలను చెప్పారు. ఆయన సవాళ్లను ఎదర్కోగలరని అనిపించింది.

అయితే, ముందు కేబినెట్‌లో చేరి పాలనాపరమైన అంశాల్లో అనుభవం గడించాలని చెప్పా.కానీ నా సలహాను ఆయన వినిపించుకోలేదు' అని ప్రణబ్ నాటి సంగతులను తన డైరీలో రాసుకున్నారు. ఇక, 2013లో అప్పటి యూపిఎ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రతులను రాహుల్ మీడియా ముందు చించివేసిన ఘటనను కూడా శర్మిష్ఠ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ విషయం తెలియగానే ప్రణబ్‌ముఖర్జీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారట. 'రాహుల్ అసలు ఏమనుకుంటున్నారు?ఆయన కేబినెట్ సభ్యుడు కాదు.కెబినెట్ నిర్ణయాన్ని బహిరంగంగా చించివేయడానికి ఆయనెవరు? ప్రధాని విదేశాల్లో ఉన్నారు. తన చర్యలు ప్రధానిపై, ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆయనకు తెలుసా?'అని ఆరోజు ప్రణబ్ ఆగ్రహించినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత ప్రణబ్ తన డైరీలో..గాంధీ-నేహ్రూ కుటుంబాల అహంకారము రాహుల్‌కు వచ్చింది. కానీ వారి రాజకీయ చతురత ఆయనకు అబ్బలేదు అని రాసుకున్నారట. రాహుల్ అలా ఆర్డినెన్స్ పత్రాలను చించేయడంతోనే యూపీయే కూటమి మరింత పతనమైందని ప్రణబ్ అభిప్రాయపడ్డారు.'2014 ఎన్నికల్లో యూపిఎ ఓటమికి ఇది కూడా ఓ కారణమే. ప్రధానినే గౌరవించని వారికి ఎవరైనా ఎందుకు ఓటేస్తారు' అని ఆయన అప్పట్లో పార్టీకి తెలిపినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు.జైలు శిక్షపై కింద తీర్పు ఇచ్చినప్పటికీ పై కోర్టులో అప్పీల్ చేయడానికి వీలుగా 'ఆటోమెటిక్ సస్పెన్షన్'నిబంధనల 3 నెలల వరకు అమల్లోకి రాకూడదని ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఉండేది. ఈ నిబంధన 10న సుప్రీం కోర్టు కొట్టేసింది. అయితే ప్రజా ప్రతినిధులు కేసులు ఎగువ కోర్టులో పెండింగ్‌లో ఉండగా వారిపై అనర్హత వేటు వేయడానికి వీల్లేదంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ ప్రభుత్వం 2013 సెప్టెంబరు 24న ఆర్డినెన్స్ జారీ చేసింది.జైలుశిక్ష నేతలపై తక్షణం అనర్హత వేటు పడకుండా చూసేందుకు ఈచర్య చేపట్టింది. దీనిపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో 2013 సెప్టెంబర్ 27న రాహుల్ విలేకర్ల సమావేశంలో ఆ ఆర్డినెన్స్ ప్రతులను చించేశారు.



## అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయకపోతే నేనూ చేయనేమో: బైడెన్

**వాషింగ్‌టన్,డిసెంబరు6:** 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటికే ప్రస్తుతం మాజీ అధ్యక్షులు బైడెన్, ట్రంప్ రంగంలోకి దిగారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రచారం కోసం నిధులు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ట్రంప్ మరోసారి అధ్యక్షపదవి కోసం పోటీలో తాను కూడా పోటీ చేయకపోవచ్చని వ్యాఖ్యానించారు.ట్రంప్ పోటీలో లేకపోతే నేను పోటీచేస్తానో లేదో కచ్చితంగా తెలియదు. కానీ ఈ దేశం కోసం మాత్రం గెలవనివ్వం' అని బైడెన్ అన్నారు. ప్రస్తుత, మాజీ అధ్యక్షుడు అయిన బైడెన్, ట్రంప్ ..తాము ఎన్నికల బరిలో ఉన్నామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే .. ఇప్పటికే అంత్యంత వృద్ధులుగా నిలిచిన బైడెన్‌కు మరోసారి అవకాశం ఇస్తారా అన్నదానిపై భిన్నాభిప్రాయాలుఉన్నాయి. బైడెన్ వయసు అంశం ప్రధానం కానుంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి ట్రంప్ గెలిస్తే.. అమెరికాలో నిరంకుశ పాలనలోకి వెళ్లేప్రమాదం ఉందని ఆయన ప్రత్యర్థులు విమర్శలుచేస్తున్నారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ .. నేను మరోసారి అమెరికా అధ్యక్షుడు ఎన్నికైతే.. నియంతగా మారను. కానీ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు మాత్రం నియంతగా ఉంటాను అని వ్యాఖ్యానించారు.

## పాక్‌లో ఆగని ఉగ్రవాదుల హత్యలు

### హాఫీజ్ సయీద్ అనుచరుడి కాల్చివేత

**ఇస్లామాబాద్, డిసెంబరు 6:** వరుసగా జరుగుతున్న హత్యలతో పాకిస్థాన్ ఉగ్రవాదులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. గత కొంత కాలంగా కీలక ఉగ్రనేతలు గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హతమవుతున్నారు. తాజాగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అనుచరుడిని కొందరు వ్యక్తులు కాల్చిచంపారు. కరాచీలో డిసెంబరు 2వ తేదీ అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. సయీద్ అనుచరుడు హంజ్లా అద్నన్ తన ఇంటి బయట ఉండగా, కొందరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అద్నన్‌ను పాక్ ఆర్మీ రహస్యంగా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ చికిత్స పొందుతూ అద్నన్ మంగళవారం చనిపోయినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 2015లో జమ్మూకశ్మీర్‌లోని ఉదంపుర్‌లో బిఎస్‌ఎఫ్ సిబ్బంది కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడికి అద్నన్ సూత్రధారి. ఆ ఘటనలో ఇద్దరు బిఎస్‌ఎఫ్ జవాన్లు అమరులవ్వగా, మరో 13 మంది గాయపడ్డారు. ఇక 2016లో కశ్మీర్‌లోని పాంపోర్ ప్రాంతంలో సిఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలోనూ ఇతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘటనలో 8 మంది సిఆర్పీఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలపై భారత ఎన్ఐఎ దర్యాప్తు జరుపుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అద్నన్ తన కార్యకలాపాలు సాగించేవాడని, భారత్‌లోకి ముష్కరులను పంపిస్తూ దాడులు చేయించాడని నిఘా వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా, పాక్‌లో గత కొన్ని నెలలుగా వరుసగా కీలక ఉగ్రవాదులు హతమవుతున్నారు. ఈ వరుస హత్యలతో లష్కరే తోయిబాతో పాటు జైషే మహమ్మద్‌కు కూడా భారీ దెబ్బలు తగిలాయి. ఈ ముఠా అధినేతల దగ్గరి అనుచరులు, టాప్ కమాండర్లను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపుతున్నారు. దీంతో ఈ ఉగ్రమూకలకు భయం పట్టుకుంది. చాలా మంది రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నట్లు తెలుస్తోంది.

## దేశాన్ని ఏడిపిస్తూ..తాను కన్నీళ్లు పెట్టుకున్న కిమ్..



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 6:** ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కర్కశత్వం గురించి ప్రపంచానికి తెలుసు. కఠినమైన ఆంక్షలతో దేశ ప్రజలను తన అదుపాజ్ఞల్లో ఉంచుకున్న నియంత ఆయన. అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశ ప్రజల ముందు కంటతడి పెట్టుకున్నారు. దయచేసి ఎక్కువ మంది పిల్లల్ని కనాలని తల్లులకు చెబుతూ కన్నీళ్లు కార్చారు. ఉత్తరకొరియాలో గత కొంత కాలంగా జననాల రేటు క్షీణిస్తుండడంతో ఇటీవల దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో తల్లుల కోసం ప్రత్యేకంగా ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు కిమ్ మాట్లాడుతూ, 'జననాల రేటు క్షీణతను నిరోధించడం, పిల్లలకు సరైన సంరక్షణ అందించడం మన బాధ్యత. ఇందుకోసం మా ప్రభుత్వం తల్లులతో కలిసి పనిచేయాలని కోరుకుంటోంది' అని తెలిపారు. దేశంలోని తల్లులంతా మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతూ కిమ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయనప్రసంగం వినగానే సభలో మహిళలు కూడా భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రసంగం మధ్యలో కిమ్ కన్నీళ్లు తుడుచుకుంటున్న వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

అయితే గత కొన్నేళ్లుగా ఉత్తర కొరియా ఆర్థిక సంక్షోభంతో అల్లాడిపోతోంది. కరోనా వెలుగుచూసిన నాటి నుంచి కిమ్ తమ దేశ సరిహద్దులను మూసివేశారు. ప్రపంచంతో చాలా వరకు ఎలాంటి సంబంధాలు కొనసాగించడం లేదు. దీంతో వ్యాపార, వాణిజ్యాలు సాగక ఆర్థిక ఆర్థిక సంక్షోభం నెలకొంది. అక్కడ చాలా మంది తిండి, కనీస అవసరాలు తీరక పేదరికంలో మగ్గుతున్నట్లు గతంలో పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇలాంటి సమయంలో మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ తల్లులకు కిమ్ సూచించడం విశేషం. ఇదిలా ఉండగా, కిమ్ పాలనతో కఠిన శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్నచిన్న కారణాలకే అక్కడ మరణ శిక్షలు విధిస్తుంటారు. గతంలో దక్షిణ కొరియాకు చెందిన వీడియోలు చూశాడని ఓ వ్యక్తిని బహిరంగంగా చంపేశారు. ఇలాంటి సంఘటలెన్నో అక్కడ చోటు చేసుకున్నాయి. ఇలాంటి కఠిన ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ యువకుడు తన కుటుంబంతో కలిసి రహస్యంగా ఉత్తరకొరియా నుంచి పారిపోయినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. దీంతో ఇప్పుడా కుటుంబం కోసం కమ్ యంత్రాంగం తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలుస్తోంది.

## అణిచివేతకు గురైనవారికోసమే జమ్ముకాశ్మీర్ బిల్లులు

### లోక్‌సభలో హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** జమ్ముకాశ్మీర్‌లో గడచిన 70 ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి హక్కుల పరిరక్షణకోసమే ప్రభుత్వం నేడు కొత్త బిల్లులు తెచ్చిందని, వీటిద్వారా అణిచివేతకు గురయిన ప్రజలు, నిరాశ్రయులయిన వారికి చట్టసభల్లో తమ వాణి వినిపించుకునే అవకాశం కలుగుతున్నదన్నారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టంపై చర్చను ప్రారంభించిన హోంమంత్రి అమిత్‌షా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో కృషిజరుగుతున్నదన్నారు. వోటుబ్యాంకు రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఉగ్రవాదం కట్టడికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాశ్మీరీ పండిట్లు ఇకపై కాశ్మీర్ లోయను విడిచివెళ్లే అవసరం రాబోదని అన్నారు. ఉగ్రవాదం కారణంగా కాశ్మీర్‌ను వీడి వెళ్లిపోతున్న ప్రజలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని అన్నారు. 70ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి స్వేచ్ఛకోసమే ఈ బిల్లులు ప్రవేశపెట్టామని హోం మంత్రి చెప్పారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేసారు. దేశంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిని విస్మరించిన పార్టీఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని విమర్శించారు. ప్రధానినరేంద్రమోడీ నిరుపేద కుటుంబంనుంచే వచ్చారని, ఇపుడు ప్రధాన మంత్రి అయానయరని, ఆయనకు నిరుపేదలు, వెనుకబడిన వర్గాల బాధలు క్షుణ్ణంగా తెలుసునని అన్నారు. సమగ్ర చర్చల అనంతరం ఈ రెండుబిల్లులను లోక్‌సభలో ఆమోదించారు. జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా ఇద్దరు కాశ్మీరీ వలసకుటుంబాలకు చెందిన వారిని, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి ఒకరిని చట్టసభలకు నామినేట్‌చేసేందుకు వీలవుతుంది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, నియామకాలకోసం నిర్దిష్టమైన తెగలకు సంబంధించి భావసారూపనయతలను మార్చేందుకు జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లును ఆమోదించారు. ఆరుగంటలపాటు చర్చ జరిగిన తర్వాత ఈ బిల్లులు ఆమోదం పొందాయి. కాగా జమ్ముకాశ్మీర్‌లో మొత్తం 83 నియోజకవర్గాలుంటే ఈ బిల్లులో 90కి పెంచాలని నిర్ణయించారు. కాశీక్మర్ డివిజన్‌లో 46, జమ్ముడివిజన్‌లో 37స్థానాలు ఉండేవి. తాజా బిల్లులోకశ్మీర్ డివిజన్‌లో 47, జమ్ముడివిజన్‌లో 43కు పెంచినట్లు అమిత్‌షా వెల్లడించారు. ఆక్రమిత కాశ్మీర్ మనదేశంలోభాగమేనని అందుకే అక్కడ కూడా 24 స్థానాలను రిజర్వుచేసామన్నారు.

## దాడులకు ముందు భారీగా షార్ట్‌సెల్లింగ్..

### రూ.కోట్లు సంపాదించిన ఇన్వెస్టర్లు!



**హామాస్,డిసెంబరు6:** ఇజ్రాయెల్‌పై అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు చేసిన మెరుపుదాడి భీకరయుద్ధానికి దారితీసింది. ఈక్రమంలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.హమాస్ దాడి సమాచారం ముందే తెలిసినా కొందరు ఇన్వెస్టర్లు ఐదు రోజుల ముందు ఇజ్రాయెల్ కంపెనీ షెర్లను భారీగా కొనుగోలుచేశారట. అనంతరం వీటిద్వారా కోట్లను సంపాదించినట్లు సమాచారం. వీరిలో మిలిటెంట్లు కూడా ఉండవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.'ట్రెండింగ్ ఆన్ టెర్రర్' పేరుతో అమెరికా నిపుణులు చేసిన పరిశోధన నివేదికతో ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు మొదలు పెట్టారు.హమాస్‌దాడులకు ఇజ్రాయెల్ స్టాక్ మార్కెట్‌ల తీరుపై ట్రెండింగ్ ఆన్ టెర్రర్ పేరుతో అమెరికా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్ జాక్సన్ జూనియర్,కొలంబియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్‌జాక్సన్ జూనియర్, కొలంబియా యూనివర్సిటీకి చెందిన జోషువా మిట్‌సన అధ్యయనం చేశారు. వీటికిసంబంధించిన తాజా నివేదికను పరిశీలనకు ఉంచారు. ఇజ్రాయెల్ ఎక్స్చేంజ్ ట్రేడ్ ఫండ్ పరిశీలిస్తే సాధారణంగా రోజుకు ఏడువేల షెర్లు తగ్గిపోతాయని.. కానీ, అక్టోబర్ 2న మాత్రం ఈసంఖ్య ఏకంగా 2.27 లక్షలకు చేరినట్లు గుర్తించారు. ఈ తరహా షార్ట్ సెల్లింగ్ ఆర్థికంగా, గణాంకపరంగా అసాధరణమైనవిగా పేర్కొన్నారు. అమెరికా, టెల్ అవీవ్ స్టాక్ ఏక్స్చేంజీల్లో నిర్దిష్ట ఇజ్రాయెల్ కంపెనీలనుంచి ఈ కొనుగోళ్లు కనిపించాయని అమెరికా పరిశోధకులు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై దాడి జరిగే ముందు రోజుకూడా టెల్ అవీవ్ స్టాక్ మార్కెట్లో ఈ తరహా విక్రయాలు భారీగా పెరిగాయని అన్నారు.హమాస్ మిలిటెంట్లకు దీన్ని ఆపాదించడం ఊహానిజమైతే అయినప్పటికీ..అలా జరగడానికి విస్తృత అవకాశాలూ ఉన్నాయన్నారు. దాడి గురించి ముందుస్తుగా తెలిసినవారే ఇలా చేసిఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు నిధుల సమీకరణ విషయంలో హమాస్ మిలిటెంట్లతో పాటు పాలస్తీనా అనుకూల ఉగ్రవాద సంస్థల క్రిప్టోకరెన్సీ వాడకాన్ని తాజా నివేదిక ప్రస్తావించింది. ఆగస్టు 2021 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్,హెజ్‌బోల్లా కలిపి 134 మిలియన్ డాలర్లుకు పైగా విలువ క్రిప్టోకరెన్సీలను తీసుకున్నారని తెలిపింది.వీరిలో హమాస్ ఉగ్రవాదులే 41 మిలియన్ డాలర్లు విలువైన క్రిప్టో కరెన్సీ సొంతం చేసుకున్నట్లు వెల్లడించింది.



## ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళల జాబితాలో నలుగురు భారతీయులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్‌కుచెందిన అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో ఈసారి నలుగురు ప్రముఖులు చేరారు. ఒకరు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోపాటు మరో ముగ్గురు మహిళలను ఫోర్బ్స్ ఎంపికచేసింది. 64 ఏళ్ల సీతారామన్ బిజెపిలో సీనియర్‌నాయకురాలు. ఆర్థిక, కార్పొరేట్ వనయవహారాల మంత్రిగా ఉన్నారు. రక్షణమంత్రిగాకూడాపనిచేసారు. దేశంలో రెండో మహిళా కేంద్రమంత్రిగా ఆమె రికార్డుసాధించారు. ప్రస్తుతం ఆమె 32వర్యాంకులో ఉన్నారు. ఈమెతో పాటే మరో ముగ్గురు మహిళా పారిశ్రామికవేత్తలు, సిఇఒలు కూడా ఫోర్బ్స్‌కు ఎంపికయ్యారు. వీరిలో ఒకరు యువ పారిశ్రామికవేత్త హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్మన్ అయిన రోష్నీనాడార్ మల్హోత్రా. బిలియనీర్ పారిశ్రామికవేత్తగా ఉన్న రోష్నీ దేశంలో మొదటిసారి ఒక ఐటి కంపెనీని పర్యవేక్షిస్తున్న మహిళాగా వచ్చారు. ప్రపంచంలోనిశక్తివంతమైన మహిళల్లో 54వస్థాయిలో ఉన్నారు. ప్రస్తుతం ఆమె 60వ స్థానంలో ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రస్తుత ఛైర్‌పర్సన్ 60ఏళ్ల సోమా మండల్‌ను కూడా ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళలజాబితాలో చేర్చింది. భువనేశ్వర్‌లో జన్మించిన ఆమె విద్యుత్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలు. 35 ఏళ్లపాటు అనుభవం ఉంది. నాల్కోలో కెరీర్‌ప్రారంభించి ఆ తర్వాత సెయిల్‌కు వచ్చారు. సెయిల్‌లో ఉత్తమ డైరెక్టర్, ఛైర్మన్‌గా కూడా ఆమెకు గుర్తింపు లభించింది. అలాగే శక్తివంతమైన మహిళల జాబితాలో 70 ఏళ్ల కిరణ్‌మజుందార్‌షా కూడా నిలిచారు. బయోకాన్ లిమిటెడ్, బయోకాన్ బయోలాజిక్స్ అధినేతగా ఆమె సుపరిచితురాలు. బెంగళూరు ఐఐఎంకు ఛైర్‌పర్సన్‌గా కూడా వ్యవహరించారు. శాస్త్రీయ పరిశోధనలు, రసాయన శాస్త్రంలో ఆమె చేసిన కృషికిగాను ఆమెకు ఆత్మర్ గోల్డ్‌మెడల్ లభించింది. ప్రస్తుతం ఫోర్బ్స్ ఆమెను అత్యంత శక్తివంతమైన మహిళగా 70వ ర్యాంకులో ఉన్నారు.

## పార్లమెంటుపై దాడిచేస్తానన్న 'పన్నూ'

### ప్రాంగణంవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి హద్దుదాటి వ్యాఖ్యలు చేశాడు.ఖలిస్తానీ ఉగ్రవాది,నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి భారత్‌పై బెదిరింపులకు పాల్పడ్డాడు. పార్లమెంట్‌పై దాడి చేస్తామంటూ అతడు విడుదల చేసిన వీడియో కలకలం సృష్టిస్తోంది. దీంతో ఢిల్లీలో అలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ నాలుగున మొదలైన ఈ సమావేశాలు డిసెంబర్22 వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో డిసెంబర్ 13 లోగా పార్లమెంట్‌పై దాడికి పాల్పడతామని పన్నూ చేసిన బెదిరింపులను.. భద్రతా సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. పార్లమెంట్ ప్రాంగణం భద్రతను కట్టుదిట్టం చేశాం. సమావేశాలు జరుగుతున్నప్పుడు.. మేం అత్యంత అప్రమత్తంగా ఉంటాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అనుమతించం. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని భద్రతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు.

అలాగే ఢిల్లీవ్యాప్తంగా కూడా భద్రతను పెంచినట్లు తెలిపారు. సరిగ్గా డిసెంబర్ 13నే 2001లో పార్లమెంట్‌పై దాడి జరిగింది. ఆదాడికి సూత్రధారి అయిన పన్నూ ప్రస్తుతం విడుదల చేసిన వీడియో దర్శనమిచ్చింది. తనను చంపేందుకు భారతదేశ ఎజెన్సీయే కుట్రచేశాయని, దానికి ప్రతిస్పందనగా ఈ దాడి ఉంటుందని బెదిరించాడు.

## పార్ట్‌టైం జాబ్ మోసాలు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం జాబ్ మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుంది. ఈ తరహా మోసాలకు కారణమవుతున్న వెబ్‌సైట్లపై కొరడా ఝుళిపించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సులమేరకు దాదాపు 100కు పైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటి శాఖ బ్లాక చేసింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. వ్యవస్థీకృతంగా మోసపూరిత పెట్టు బడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై కేంద్ర హోం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ విభాగం ఇటీవల పరిశీలన చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ తరహా మోసాలు జరుగుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి వాటిని తక్షణమే బ్లాక్ చేయా లని ఐటి శాఖకు సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ఐటి శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కిపైగా వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ వెబ్‌సైట్‌లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు ఐటిశాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. డిజిటల్ ప్రకటనలు, చాటన మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు తెలిపింది. ఇలా ఆర్థిక మోసాల నుంచి వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీలు, విదేశీ ఎటిఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీలాండరింగ్ చేస్తున్నారని తాము గుర్తించినట్లు ఐటిశాఖ పేర్కొంది. అయితే ఈ వెబ్‌సైట్ల వివరాలను కేంద్రం వెల్లడించలేదు. ఇటీవల మహాదేశ్ బెట్టింగ్ యాప్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడే 22 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం విధించిన విషయం విదితమే. వాటిలో మహదేవ్, రెడ్డీ అన్న ప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి.


**శ్రీ విఠలేశ్వరస్వామి దేవస్థానము**
(దేవాదాయశాఖ తెలంగాణ)
జనరల్ బజార్, సికింద్రాబాద్-500 003.

Lr No.25/SVST/2023 **పత్రికా ప్రకటన** తేది: 29.11.2023

" ఆర్.సి.నెం.ఎల్1/7227/2020 తేదీ: 22.11.2023 శ్రీయుత కమిషనర్, దేవాదాయ ధర్మాదాయశాఖ, హైదరాబాద్ గారి ఉత్తర్వులను అనుసరించి". ఇందుమూలముగా సమస్త జనులందరికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న దేవస్థానమునకు సంబంధించి మోండా మార్కెట్టు రోడ్డులో గల షాపులు ఇం.నెం.7-2-958, 7-2-959/60, 7-2-961, 7-2-962, 7-2-963 (5) షాపులు మరియు జనరల్ బజారు నందు షాపు ఇం.నెం.3-3-716తో కలిపి మొత్తము 6 షాపులు లీజు కాలపరిమితి తేదీ: 31.03.2023తో ముగిసిన పిదప ప్రస్తుత కిరాయిదారులందరు ప్రస్తుత కిరాయి చెల్లింపుపై 50% అదనముగా చెల్లించుటకు తేదీ: 01.04.2023 నుండి తేదీ: 31.03.2028 వరకు అనగా ఐదు (5) సంవత్సరముల కాలమునకు లీజు కోరినారు. ఇట్టి ప్రక్రియ జి.ఓ.ఎం.ఎస్.నెం. 866 తేదీ: 08.08.2003 రెవెన్యూ (ఎండోమెంట్స్)-తెలంగాణ-విభాగమునకు లోబడి ఉండను. ఇట్టి విషయములో ఎవరికైనా ఏదైనా అభ్యంతరములు ఉన్నచో దేవస్థాన కార్యాలయములో వ్రాతపూర్వకముగా (14) రోజులలో తెలుపగలరు. సెల్ నెం.8008312007, 9392467611.

సం/-. కార్యనిర్వహణాధికారి, శ్రీ విఠలేశ్వరస్వామి దేవస్థానము, దేవాదాయశాఖ, జనరల్ బజార్, సికింద్రాబాద్

DIPR.No.8426-PP/CL/Advt/1/2023-24 తేదీ: 06.12.2023



**Form No.3 [See Regulations-15(1)(a)]/16(3)]**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT-II)**
**First Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.**

**Case No.OA242 OF 2023**

**Summons under Sub-section (4) of Section 19 of the Act, read with Sub-rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules 1993.**

**UCO Bank, M.G.Road Branch ...Applicant Bank**

**VS**

**M/s. Planta Agro Sciences Private Limited & 2 Others ...Defendants**

**Between**

**UCO Bank, M.G.Road Branch, Secunderabad,** Rep. by its Authorized Officer/Chief Manager, Sri. Basavantha Prabhu Prem Kumar, S/o. B.Rajarathanam, Aged 37 Years, R/o. Hyderabad. **...Applicant Bank**

**AND**

**T.Yoganjaneya Reddy, S/o. T.Anjan Reddy,** # 6-5-189/A, Katedan, Babul Reddy Nagar, Rajendernagar, Katedan, Ranga Reddy-500077. **...Defendant No.3**

**SUMMONS**

Where, **OA No.242 OF 2023** was Listed before **Hon'ble Registrar/PO on 20/10/2023** (Date of Filing/Last date of Hearing).

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said Application Under Section 19(4) of the Act. (OA) filed against you for Recovery of debts of **Rs.1,03,93,756-71 Paisa** (Application along with Copies of documents etc.Annexed). In accordance with subsection (4) of section 19 of the Act, you, the defendants are directed as Under.

(i) to show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for Should not be granted.

(ii) todisclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under serial Number 3A of the Original Application.

(iii) you are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under Serial Number 3A of the Original Application, pending hearingand disposal of the Application for attachment of Properties.

(iv) you shall not transfer by way of Sale, Lease or Otherwise, except in the Ordinary Course ofhis business any of the assets over which Security interest is Created and/ or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal.

(v) you shall be liable to account for the Sale Proceeds realised by Sale of Secured Assets or other assets and Properties in the Ordinary Course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security Interest over such Assets.

You are also directed to file the Written Statement with a Copy there of furnished to the Applicant and to appear before PO/Registrar on **11/12/2023 at 10.30 AM.** failing which the Application shall be heard and decided in your Absence.

Given under my hand and the Seal of this Tribunal on this date: **04/12/2023.**

**Signature of the Officer Authorized to issue Summons.**

# నల్లగొండ ఉమ్మడి జిల్లాకు దక్కనున్న మంత్రి పదవులు

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డికి లభించే అవకాశం



నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి(ఫైల్)



కోమటిరెడ్డి వెంకటరెడ్డి (ఫైల్)

**ప్రభాతవార్త, సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ నేడు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. సుదీర్ఘ చర్చలు, సమాలోచనలు, అభిప్రాయ సేకరణ అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, ఎఐసిసి పెద్దలు ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. పార్టీ అధిష్టానం ఆయన వైపే మొగ్గు చూపడంతో సీనియర్ నాయకులంతా అంగీకరించారు. ఒకరిద్దరు సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినప్పటికీ పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం సముచితమని నిర్ణయించి ఆయనను ఖరారు చేశారు. నేడు హైద్రాబాద్‌లో ప్రమాణ సీ ్వకారోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఇరువురు సీనియర్లకు ప్రభుత్వంలో కీలక పదవులు దక్కనున్నాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు హుజూర్‌నగర్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ నుండి గెలుపొందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు మంత్రి పదవులు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్టానం వారికి మంత్రివర్గంలో చోటు ఇవ్వనున్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఒక దశలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు ప్రచారం జరిగింది. పార్టీ అధిష్టానం మాత్రం ప్రస్తుత పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డికే అవకాశం ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలోని సీనియర్లకు కేబినెట్‌లో పెద్దపీట వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇదిలా ఉండగా సామాజిక సమీకరణల ఆధారంగా గిరిజన సామాజిక వర్గం నుండి దేవరకొండ నుండి గెలుపొందిన బాలునాయక్ కూడా మంత్రివర్గంలోకి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడలో రెండు సార్లు, హుజూర్‌నగర్‌లో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒక పర్యాయం నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపిగా కూడా గెలుపొందారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకుని ఉన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ముందుకు సాగారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశారు. మంచి రాజకీయ అనుభవం కలిగిన ఉత్తమ్‌కు ప్రభుత్వంలో కీలక పదవి లభించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

నేడు జరగనున్న ప్రమాణసీ ్వకారోత్సవంలో స్పష్టం కానుంది. అదే విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదవసారి నల్లగొండ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి భువనగిరి ఎంపిగా గెలుపొందారు. ఎన్నికల్లో టిపిసిసి స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేశారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐటి శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి వీరిద్దరికి మంత్రి పదవులు రానున్నట్లు పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. దేవరకొండ నుండి బాలునాయక్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో గిరిజన సామాజిక వర్గాన్ని పరిశీలిస్తే ఆయనకు కూడా మంత్రి పదవి రావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కీలక మంత్రి పదవులను ఇస్తే కాంగ్రెస్ పార్టీకి మరింత పూర్వ వైభవం రానుంది. ఇప్పటికే 11 స్థానాల్లో గెలుపొంది కాంగ్రెస్ కంచుకోటగా నిలుపుకున్నారు. మంత్రి పదవులు వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాను మరింత అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయి.



చింతమడక గ్రామస్తులకు నమస్కరిస్తున్న మాజీ సిఎం కెసిఆర్

## మాజీ సిఎం కెసిఆర్‌కు చింతమడక గ్రామస్తుల సంఘీభావం

### ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి భారీగా తరలివచ్చిన ప్రజలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన స్వగ్రామమైన చింతమడక గ్రామస్తులు సంఘీభావం తెలిపారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసీఆర్‌ను కలిసేందుకు ఆయన స్వగ్రామమైన చింతమడకకు చెందిన దాదాపు 540 మంది 9 బస్సుల్లో ఎర్రవల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రానికి తరలివచ్చారు. అయితే, చెక్‌పోస్టు వద్ద పోలీసులు వారిని అడ్డుకుని అనుమతి లేదంటూ లోపలికి వెళ్లడానికి నిరాకరించారు. దీంతో ఆయనను కలవడానికి వారంతా చాలా సేపు బయటే వేచి ఉండాల్సి వచ్చింది. దాదాపు మూడు గంటల పాటు చెక్‌పోస్టు వద్ద నిలిపివేయడంతో వారంతా ఇబ్బంది పడ్డారు. ఆ తరువాత లోపలి నుంచి అనుమతి రావడంతో వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ చింతమడక గ్రామస్తులకు అభివాదం చేశారు. కేసీఆర్‌ను చూసిన వారంతా ఉద్వేగానికి లోనయ్యారు. జై కేసీఆర్, కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి అంటూ ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చింతమడక గ్రామస్తులకు కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి పెన్షనర్ల సంఘం అభినందనలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి పదవి చేపట్టనున్న టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్‌లో ఒప్రకటనలో అభినందనలు తెలిపారు. నూతన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలతోపాటు రాష్ట్రంలోని 3లక్షలమంది పెన్షనర్ల సంక్షేమాన్ని కాపాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వారితోపాటు కమిటీ కోశాధికారి యం.హనుమంతరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, వి.రాజమల్లయ్య, సభ్యులు జంగయ్య, యాద య్య, లక్ష్మారెడ్డి, రామాంజనేయులు, నారా యణ, విజయ్‌కుమార్, బి.ప్రహ్లాద్‌లు రాష్ట్ర ప్రభు త్వానికి తమ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తూ ఎల్లవేళలా ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ఫర్నీచర్ తరలింపు వివాదాస్పదం

### అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలు, విద్యార్థి నాయకులు

### అనుమతి లేకుండా తీసుకెళ్లవద్దు : సిఎస్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ దిగిపోయింది. గురువారం సీఎంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల నుంచి ఫర్నీచర్ తరలింపు వ్యవహారం వివాదాస్పదంమవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా అధికా రంలో ఉన్న వారంతా ఇప్పుడు ఓటమి పాలుకావడంతో మాజీలుగా మారారు. అయితే, ప్రభుత్వం నిర్మించిన మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల నుంచి ఓటమి తరువాత వారి అనుచరులు ఫర్నీచర్, కంప్యూటర్లు ఇతర సామాగ్రిని తరలించుకుపోవడం వివాదాస్పదంగా మారుతోంది. అయితే, మంత్రులు, ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయాల నుంచి అనుచరులు ఫర్నీచర్‌ను తొలగిస్తున్న సమయంలో కాంగ్రెస్ నేతలు, ఓయూ నేతలు అడ్డుపడటం ఉద్రిక్తతలకు దారి తీస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల పలితాలు వెలువడిన మరుసటి రోజు రాత్రి బోధన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి ఏసీలు, కుర్చీలను తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించారు. ఈ విషయాన్ని గమనించిన కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. అంతే కాకుండా ఫర్నీచర్‌ను ధ్వంసం కూడా చేశారు. తాజాగా, బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉన్న మాజీ టూరిజం, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాసగౌడ్ పేషీ నుంచి ఫర్నీచర్ ను తరలిస్తుండగా గమనించిన ఓయూ విద్యార్థులు అడ్డుకున్నారు. శ్రీనివాసగౌడ్‌పై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంత్రుల పేషీల్లో సొంత ఆస్తులు, ఫర్నీచర్ ఏమైనా ఉంటే ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన తరువాతనే తరలించాల్సి ఉంటుంది. ఇందుకు భిన్నంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. కాగా, మంత్రుల పేషీలు, ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసుల్లోని సామాగ్రి అంతా ప్రభుత్వానిదేననీ, సీఎస్ శాంతి కుమారి స్పష్టం చేశారు. సొంత వస్తువులు ఏవైనా ఉంటే అనుమతి లేకుండా తీసుకెళ్లొద్దనీ, ఒకవేళ తీసుకెళ్లినప్పటికీ రికవరీ చేస్తామని చెప్పారు.



మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ క్యాంపు కార్యాలయం నుంచి ఫర్నీచర్ తరలింపును అడ్డుకుంటున్న దృశ్యం

## దేశానికి ఉత్తమ రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్

**పలువురు నేతల నివాళులు**

**రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు**

**హైదరాబాద్, డిసెంబరు 6 , ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. సభలు సమావేశాలు నిర్వహించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. నగరంలోని గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పిసిసి మాజీ చీఫ్ వి హన్మంతరావు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిజెపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి, బిఎస్‌పి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, టిజేఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు కోదండరాం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా బిఆర్ఎస్ కార్యాలయంలో కార్యాలయం ఇంచార్జీ మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు. టాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పెద్ద సంఖ్యలో రాజకీయ పార్టీల నేతలు, దళిత సంఘాలు, ఉద్యోగ, యువజన సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రేవంత్‌రెడ్డికి ట్రెసా శుభాకాంక్షలు

### కొత్త ప్రభుత్వం రెవెన్యూ శాఖను పటిష్టం చేస్తుందని ఆశాభావం

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ట్రెసా) అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతుండటం శుభ పరిణామమని పేర్కొంది. ఈమేరకు బుధవారం ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో నూతన ప్రభుత్వం ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, ప్రజల సంక్షేమానికి పాటు పడుతుందని ఆకాంక్షించారు. కొత్త ప్రభుత్వం రెవెన్యూ శాఖను పటిష్టపరచి గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి ఉద్యోగుల విధులను వికేంద్రీకరించి ప్రజలకు సత్వర సేవలు అందించే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా ట్రెసా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ గ్యాదరి బాలమల్లు రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టిఎస్‌పిఎస్‌సి) చైర్మన్ గ్యాదరి బాలమల్లు తన పదవికి రాజీనామా చేశారు. ర్టాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానుడడంతో ఆయన ఈ పదవి నుంచి వైదొలిగారు. ఈ మేరకు బాలమల్లు బుధవారం తన రాజీనామ పత్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత మొదటి టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా నియామకైమన బాలమల్లు ఏడు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగడం విశేషం.

## అన్నదాత ఆశలపై నీళ్లు చల్లిన తుపాను

### స్తంభించిన జనజీవనం.. పెదవాగు ప్రాజెక్టు గేటు ఎత్తివేత

**అశ్వారావుపేట రూరల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మిచౌంగ్ తుపాను ప్రభావంగా మూడు రోజులుగా అశ్వారావుపేట మండల వ్యాప్తంగా విస్తారంగా పడ్డాయి. మంగళవారం రాత్రి కుండపోతగా వర్షం పడటంతో రహదారులు చెరువులను తలపించాయి. తుపాను ప్రభావంతో పడిన వర్షాలు అన్నదాతల ఆశలపై నీళ్ల చల్లింది. ఇప్పటికే కోసిన వరి పనులు పొలాల్లో ఉండటంతో అవి తడిసి పోయాయి. మరికొన్ని పొట్ట దశలో పొలాల్లోనే ఉండగా అవి నీటమునిగాయి. మరికొన్ని ధాన్యం కొనుగోల కేంద్రాల వద్ద తడుస్తుండగా రైతులు బరకాలు కప్పుతూ కాపాడుకునే ప్రయత్నం చేసినప్పటికి చుట్టూ నీరు చేరి నానిపోయాయి. రాత్రి విస్తారంగా ఈదురు గాలలు వీయడంతో దాని ప్రభావానికి పలు పంటలు నేలవాలాయి. పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మండలంలో సాగులో ఉన్న వరితో పాటు అరటి, కాకర, మొక్కజొన్న, వేరుశనగ, మిర్చి, పత్తి, పొగాకు పంటలు బాగా దెబ్బతిన్నాయి. వరద ప్రవాహానికి వేరుశనగ పంట కొట్టుకుపోగా మరికొన్ని చోట్ల పొలంలో ఇసుక మేటలు వేసింది. ఈదురు గాలులకు అరటి, వరి పనులు, మొక్కజొన్న పంటలు నేలవాలాయి. కాకర పిందిళ్ళు పడిపోయాయి. పలు పంటలు నీట మునిగాయి. ఈక్రమంలో మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న పంటలకు భాగా నష్టం వాటిల్లిందనే చెప్పవచ్చు. దీంతో ఆరుకాలం కష్టపడి చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ రూపంలో పంటను నాశనం చేయడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తూనే ఉన్న నేపథ్యంలో పలుచోట్ల జన జీవనం స్తంభించిపోయింది. నారం వారిగూడెం నుండి అచ్యుతాపురంవెళ్లే మార్గంలోని వాగు పొంగి ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంతంలో అక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజా రవాణాకు అంతరాయం ఏర్పడింది. పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకోవడంతో అధికారులు బుధవారం తెల్లవారుజామున గేట్ నెంబర్2ని ఎత్తి దాదాపు 4028 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. వినాయకపురంలో ఫీడర్‌లో విద్యుత్ స్తంభాలు ఈదురు గాలల ధాటికి నేలవాలాయి. దీంతో అక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సంతమార్కెట్ ప్రాంగణం, గౌడబజార్, వడ్డెర బజార్ తదితర ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్ అట్టం రమ్య, ఇఒ హారికృష్ణల ఆధ్వర్యంలో జెసిబిల సహాయంతో నీటిని పక్కకు తరలింపచేసే పనులు చేపట్టారు. వేరుశనగ 800 ఎకరాల్లో, వరి 500ల ఎకరాల్లో, మొక్కజొన్న 100 ఎకరాల్లో, వర్జీనియా పొగాకు 50 నుండి 100 ఎకరాల్లో, మిర్చి 100 ఎకరాల్లో, అరటి 50 ఎకరాల్లో, కాకర 30 ఎకరాల్లో రైతులకు నష్టం జరిగినట్లు అధికారుల ప్రాథమిక అంచనా.



పొలంలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లు

## సౌత్ సెంట్రల్ సర్కిల్ సికిందరాబాద్ రైల్వే సేఫ్టీ కమిషనర్‌గా మాధవి పదవీబాధ్యతల స్వీకారం



పదవీబాధ్యతలు స్వీకరించిన మాధవి

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 6, ప్రభాతవార్త:** సౌత్ సెంట్రల్ సర్కిల్ సికింద్రాబాద్ రైల్వే సేఫ్టీ కమిషనర్ గా ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్‌కు చెందిన మాధవి బుధవారం పదవీబాధ్యతలను స్వీకరిం చారు. 1990 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ఎస్ఇ అధికారిణి మాదవి. అలిఘర్ ముస్లీం విశ్వవిద్యాలయంలోని జాకీర్ హుస్సేన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి బీఎస్‌సీ ఇంజనీరింగ్ (ఎలక్ట్రానిక్స్)లో డిగ్రీ పొందారు. బెంగుళూరులోని ఐఐఎం నుంచి పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్ మెంట్‌లో పీజీ డిప్లమా చేశారు. మాదవి ఎక్కువగా రైల్వే సేవలో నిర్మాణం, పిఎస్‌యూ, ఓపెన్ లైన్ విభాగంలో వివిధ స్థానాల్లో పనిచేశారు. రైల్వేలో 20 సంవత్సరాల కంటే ఎక్కువగా అనుభవం ఉంది. రైల్వే నిర్మాణ ప్రాజెక్టుల ప్రణాళిక, నిర్వాహణ చేపట్టారు. తూర్పు, దక్షిణ నైరుతి రైల్వేలలో ఆటోమేటిక్ సిగ్నలింగ్, డబ్లింగ్, ఎంఆర్‌టిఎస్, గేజ్ మార్పిడి, విద్యుదీకరణ సిగ్నలింగ్, టెలికమ్యూని కేషన్స్‌లో పనులను చురుకుగా అమలు చేశారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్, బెంగళూరులో టెన్నిలింగ్ టెక్నాలజీలో శిక్షణ పొందారు. సౌత్ వెస్ట్రన్ రైల్వేలో చీఫ్ సిగ్నల్ ఇంజనీర్, చీఫ్ కమ్యూనికేషన్స్ ఇంజనీర్‌గా పని చేశారు. రైల్వే సేఫ్టీ కమిషన్‌లో చేరడానికి ముందు ఆమె దక్షిణ మధ్యరైల్వే, చెన్నైలో చీఫ్ కమ్యూనికేషన్స్ ఇంజినీర్‌గా పనిచేశారు. జీఎం అవార్డుతో పాటు ఆర్‌వీఎన్ఎల్, ఫౌండర్స్ డే అవార్డును అందుకున్నారు.

## నల్లగొండ జిల్లాలో నామమాత్రంగా తుపాను ప్రభావం

### అప్రమత్తమైన అధికారులు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంతగా ప్రభావం చూపలేదు. సూర్యాపేట జిల్లాలో చూపిన ప్రభావం నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అంతగా ప్రభావం లేదు. మంగళవారం సూర్యాపేట జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో జనజీవనం కొంత మేరకు స్తంభించింది. రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మంగళవారం 193.8 మి.మీ వర్షపాతం సూర్యాపేట జిల్లాలో నమోదైంది. బుధవారం 881.5 మి.మీ వర్షపాతం నమోదైంది. అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టారు. కళ్లాల్లో పెద్దగా ధాన్యం లేకపోవడంతో రైతులు అంతగా నష్టపోలేదు. ఐకెపి కేంద్రాల్లో కొంత ధాన్యం ఉండగా పట్టాలు కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో కం ట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్లు తెలియజేశారు. అత్యవసర సమయాల్లో సమాచారం కోసం కంట్రోల్ రూమ్‌లలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు ఫోన్‌లు చేయాలని కలెక్టర్లు ఆదేశించారు. భారత వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా స్థాయిలో అధికారులంతా అప్రమత్తమయ్యారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించడంతో జాగ్రత్త పడ్డారు. సూర్యాపేట జిల్లాలో తుఫాన్ ప్రభావంతో కొంత మేరకు భూగర్భ నీటి మట్టం పెరిగింది. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు కూడా ప్రకటించారు. నల్లగొండ, యదాద్రి భువనగిరి జిల్లాల్లో తుఫాన్ ప్రభావం అంతగా లేదని అధికారులు పేర్కొన్నారు. హైద్రాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కూడా జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. విపత్తు నిర్వహణ శాఖ అధికారులు కూడా టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వానాకాలం వరి పంట పూర్తి స్థాయిలో ఇళ్లకు, మార్కెట్‌కు తరలించడంతో తుఫాన్‌తో అంతగా నష్టం వాటిల్లలేదు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## ప్రతిపక్ష పాత్రలో రాణిస్తాం

### ప్రజల గొంతుకగా వారి పక్షాన నిలబడుతాం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 6, ప్రభాతవార్త:** అధికారం రాలేదని బాధగాని ఆరాటం కానీ లేదని, ప్రతిపక్ష పాత్రలో రాణిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని సిరిసిల్లలో తనకు పెద్ద మెజారిటీ ఇచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత కెటిఆర్ బుధవారం సిరిసిల్లకు వచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లా డుతూ నాయకులు, కార్యకర్తలు బాగా పని చేశారని వంద రోజులపాటు కష్టపడ్డందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్ష పాత్రలో రాణిస్తూ ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన నిలబడుతామని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని ఫలితాలపై ఎవరు నిరాశ పడవద్దన్నారు.

ఉద్యమం నుంచి వచ్చిన పార్టీ అని మొదటి నుంచి పోరాటం చేశామని కెసిఆర్ నాయకత్వంలో ఆనాడు టిఆర్ఎస్‌గా ఈనాడు బిఆర్ఎస్‌గా ఉన్న పోరాటం కొత్త కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నిలబెట్టుకోకపోతే తప్పకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. రాజకీయాల్లో అధికారం రావడం, పోవడం సాధారణమని దీని కోసం బాధపడాల్సిన అవసరం లేదని నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ప్రజలు మనకు రెండుసార్లు అవకాశం ఇచ్చి తిరిగి 39 సీట్లు గెలిపించారని తెలిపారు. తాత్కాలికంగా చిన్న స్పీడ్‌బ్రేకర్ మాత్రమేనని ఇప్పటి ప్రభుత్వం పెద్దపెద్ద హామీలు ఇచ్చారని రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఒక్కరికి ఇల్లు వంటివి చాలా చెప్పారని ప్రజలు వీటిని రాసిపెట్టుకున్నారని పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రజలు పెద్ద మెజారిటీ ఇచ్చారని, తాను డబ్బు, మందు పంచనని చెప్పి మాట నిలబెట్టుకున్నానని అలాగే ప్రజలు కూడ ఆ విశ్వాసాన్ని నిలబెట్టారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీ స్టేడియం వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు



రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా ఏర్పాట్లపై సీనియర్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

## పలువురు కాంగ్రెస్ అగ్రనేతలు, ఇతర రాష్ట్రాల నేతలు వచ్చే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం నాడు లాల్ బహదూర్ స్టేడియంలో పదవీ స్వీకారం చేయనున్నారు. మధ్యాహ్నం 1.04 గంటల సమయంలో రేవంత్ సిఎంగా బాధ్యతలు చేబట్టనున్నారు. సిఎంతో పాటు ఆరుగురు మంత్రులు కూడా ఇదే సమయంలో పదవీ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే సహా దేశ వ్యాప్తంగా పార్టీకి చెం దిన ప్రముఖులు, ఇతర రంగాలకు చెందిన ముఖ్యులు. రాజకీయ ప్రముఖులు హాజరు కానుండడంతో భద్రతతో పాటు ఏర్పాట్లలో ఎక్కడా లోటు రాకుండా చూసేందు కు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా, నిఘా విభాగం అధిపతి అనిల్ కుమార్ తదితరులు బుధవారం ఉదయం నుంచి ఎల్‌బి స్టేడియం వద్దే వుంటూ అన్నింటిని పర్యవేక్షించసాగారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల గురించి డిజిపి రవి గుప్తా మాట్లాడుతూ ఎల్‌బి స్టేడియంలో 30 వేల మంది వరకు కూర్చునే సదుపాయం వుందని, ఇదే సమయంలో వివిఐపిలు, విఐపిల కోసం స్టేడియం గ్రౌండ్స్‌లో ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి లక్ష మంది వరకు ప్రజలు హాజరయ్యే వీలుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారని, అయితే ఇంత మంది స్టేడియంలోకి పట్టే వీలు లేనందు న బయట వీరి కోసం పెద్ద స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భద్రతకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపా రు.

### స్టేడియం పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు

ఇదిలావుండగా గురువారం మధ్యాహ్నం ఎల్‌బి స్టేడియంలో నూతన సిఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో ట్రాఫిక్ ఆ ంక్షలు విధించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి.

రేవంత్ పదవీ స్వీకారోత్సవానికి వచ్చే వా రు తమ వాహనాలను ఎక్కడ నిలపాలనే దానిపైనా బందోబస్తులో వుండే పోలీసులు ముందుగానే సూచిస్తారు. స్టేడియంలో వెళ్లలేని వారికోసం బయట ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి, పదవీ స్వీకారోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు సాధారణ పరిపాలనా విభాగం ఏర్పాట్లు చేసింది. స్టేడియం బయట ఎక్కడ తొక్కిసలాట జరగ కుండా వుండేందుకు పోలీసులు ముందుగానే బందోబస్తు ఏర్పాట్లు చేయసాగారు.

### ట్రాఫిక్ ఇబ్బందులు ఉండే ప్రాంతాల వివరాలు

కాగా ఎల్‌బి స్టేడియంలో సిఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో పంజాగుట్ట, ఖైరతాబాద్ చౌరస్తా, సోమాజిగూడ చౌరస్తా, లక్‌డికాపూల్ చౌరస్తా, ఇక్బాల్ మినార్, రవీంద్ర భారతి, ఆకాశవాణి చౌరస్తా, బషీర్‌బాగ్ చౌరస్తా, బాబు జగజీవన్‌రాం చౌరస్తా, గన్‌ఫౌండ్రీ, అబిడ్స్ సర్కిల్, పబ్లిక్ గార్డెన్స్, నాంపల్లి, లిబర్టి, హిమాయత్‌నగర్, అసెంబ్లీ, హైదర్‌గూ డా ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే వీలుంది. ఈ సమయంలో సాధారణ వాహనదారులు వేరే మార్గాల గుండా వెళ్లడం మంచిదని పోలీసులు చెబుతున్నారు. రవీంద్ర భారతి నుంచి బాబు జగజీవన్ రాం చౌరస్తా వైపు వచ్చే ఆర్టీసీ బస్సులను నాంపల్లి మార్గంలో మళ్లిస్తారు.



బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

# సిరీస్ తొలిమ్యాచ్‌లోనే భారత్ ఓటమి

## 38 పరుగుల తేడాతో ఇంగ్లండ్ మహిళల జట్టు గెలుపు



**ముంబయి, డిసెంబరు 6:** ఇంగ్లండ్ మహిళల క్రికెట్‌జట్టుతో జరుగుతున్న మూడు టి20ల సిరీస్‌ను భారత పేలవంగా ఆరంభించింది. ముంబయిలోని వాంఖడే వేదికగాజరిగిన తొలి టి20 మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లండ్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బానయటింగ్‌చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లు కోల్పోయి 197 పరుగుల భారీ స్కోరుచేసింది. ఈ భారీ లక్ష్యఛేదనలో భారత్ 20 ఓవర్లలో ఆరువికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. టీమిండియా బానయటర్లలో షఫాలీ వర్మ 52 పరుగులుచేసింది. 42 బంతుల్లో తొమ్మిదిఫోర్లు చేసింది. హర్మన్‌ప్రీత్‌కౌర్ 26, రిచాఘోష్ 21పరుగులుచేసారు. స్మృతి మంధాన ఆరు, జెమీమా రోడ్రిగ్స్ నాలుగు తీవ్రంగా నిరాశపరిచారు. కనికా అహూజా 15, పూజావస్త్రాకర్11 పరుగులు మాత్రమే చేయగలిగారు. సోఫీ ఎకిల్‌స్టోన్ 15 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసి భారత్‌ను గట్టిదెబ్బ కొట్టింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లతండ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఇన్నింగ్స్ మొదటి ఓ వర్‌లోనే సోఫియా డంక్లీ ఒకటి, కాప్సీ పరుగులే లేకుండా రేణుకాసింగ్ వరుసబంతుల్లో పెవిలియన్‌కు పంపింది. రెండుపరుగులకే రెండు వికెట్లు పోయినా డేనియల్‌వానయట్ 75 పరుగులుచేసింది. 47 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్స్‌లు రాబట్టింది. నాట్‌సీవర్ 77 పరుగులుచేసింది. 53 బంతుల్లో 13 ఫోర్లుకూడా రాబట్టింది. వీరిద్దరూ అర్థశతకాలతో ఇంగ్లండ్‌కు భారీ స్కోరు ఇచ్చారు. చివరిలో అమీజోన్స్ 23పరుగులు చేసి మెరుపులుమెరిపించింది. భారత బౌలర్లలో రేణుకాసింగ్ 27 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. శ్రేయాంకపాటిల్ రెండు, సైకా ఇషాక్ ఒక వికెట్ తీసారు.

# ఆ ముగ్గురూ హేమాహేమీలే..

## కామారెడ్డి నుంచి బరిలో దిగిన కెసిఆర్, రేవంత్, వెంకటరమణారెడ్డి

## వేర్వేరు నియోజకవర్గాల నుంచి అసెంబ్లీకి

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఈసారి తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కామా రెడ్డి నియోజకవర్గానికి రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులంతా హేమాహేమీలు కావడం ఒక విశేషమైతే.. ఒక్కరు మినహా మిగతా వారు వేరే నియోజకవర్గాల నుంచి అసెంబ్లీలో అడుగు పెడుతుండటం మరో విశేషం.

కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్, కాంగ్రెస్ నుంచి టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా స్థానికుడైన కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఎన్నికల బరిలో దిగారు. ఈ ముగ్గురు అభ్యర్థులు విజయం కోసం తమ సర్వశక్తులు ఒడ్డారు. హోరాహోరీ ప్రచారంతో ఒకరిపై మరొకరు తలపడ్డారు. సీఎంగా కేసీఆర్ భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఆయనతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లగా రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కేసీఆర్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్‌ను ఎలాగైనా ఓడించాలన్న ఉద్దేశ్యంతో టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి బరిలో దిగారు. ఆయన కూడా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామనీ, ఈసారి తనను గెలించాలని కామారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇక స్థానిక నినాదంతో కాటిపల్లి వెంకట రమణా రెడ్డి బీజేపీ అభ్యర్థిగా రంగంలో దిగారు. అప్పటికే నియోజకవర్గంలో సొంత నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు స్థానికేతరులైన కేసీఆర్, రేవంత్ రెడ్డి గెలిస్తే కామారెడ్డికి రాజీనామా చేసి వెళ్లిపోతారనీ అందుకే తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అయితే, కాటిపల్లి మాటలను విశ్వసించిన కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో ఆయనకే జై కొట్టారు. సీఎం హోదాలో ఉన్న కేసీఆర్, టీ పీసీసీ చీఫ్ హోదాలో ఉన్న రేవంత్ రెడ్డిని ఒకే సమయంలో ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు. అయితే, కామారెడ్డి నుంచి పోటీ చేసిన కేసీఆర్ మరో నియోజకవర్గం గజ్వేల్ నుంచి గెలుపొందగా, రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి విజయం సాధించారు. వీరిద్దరూ తమ సొంత నియోజకవర్గాల నుంచి వెంకటరమణా రెడ్డి స్థానికుడిగా కామారెడ్డి నుంచి ఇలా ఒకే నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ముగ్గురు నేతలు, వేర్వేరు నియోజకవర్గాల నుంచి అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు.

# కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేడ్కర్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో డా.బిఆర్. అంబేడ్కర్



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్

చిత్రపటం వద్ద బిజెపి నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ అంబేడ్కర్ అన్ని వర్గాల వారు స్మరించుకుంటున్నారు. రాష్ట్రలో రావణ రాజ్యాం అంతమైందన్నారు. దళితులను కెసిఆర్ మోసం చేశారన్నారు. బిజెపి ఒత్తిడితోనే అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన ఏర్పాటు చేశారన్నారు. కెసిఆర్ పథకాలను అమలు చేస్తానని రేవంత్ చెప్పారన్నారు. దళితులను మోసం చేస్తే బిజెపి కార్యకర్తలు వదిపెట్టరన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్ ఎప్పుడు గౌరవించలేదన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో మోసం పూరిత హామీలను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు.

# శంషాబాద్, బేగంపేట విమానాశ్రయాల వద్ద భద్రత

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో రేవంత్ రెడ్డి సిఎంగా నూతన ప్రభుత్వం ఏర్పడనుండడం, ఈ కా ర్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు రానుండడంతో శంషాబాద్, బేగంపేట్ విమానాశ్రయాలలో భద్రతను పెంచారు. శంషాబాద్ విమానాశ్రయ ంలో సిఐఎస్‌ఎఫ్ భద్రత వున్నప్పటికీ వివిఐపిలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో రాష్ట్ర పోలీసులను కూడా బందోబస్తు కోసం నియమించారు. ఇక బేగంపేట్ విమానాశ్ర యంలో పూర్తిగా రాష్ట్ర పోలీసులే భద్రతను పర్యవేక్షిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పార్టీ ప్ర ము ఖుల్లో అనేక మంది ప్రత్యేక విమానాల్లో తమ తమ రాష్ట్రాల నుంచి నేరుగా బేగంపేట్ విమానాశ్రయానికి గురువారం ఉదయం చేరుకోనున్నారని పోలీసు శాఖకు ఇ ప్పటికే సమాచారం అందింది. ఈ నేపథ్యంలో బేగంపేట్ విమానాశ్రయాన్ని పోలీసులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. రేవంత్ రెడ్డి సిఎంగా ప్రమాణ స్వీకారం త రువాత ఎల్‌బి స్టేడియంలో జరిగే సభ ముగిసిన తరువాత నగరానికి వచ్చిన ప్రముఖులు తిరిగి వెళ్లే వరకు బేగంపేట్ విమానాశ్రయం వద్ద పోలీసుల భద్రత కొనసాగే లా ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమయంలో నగరానికి రానున్న ప్రము ఖులు బసచేసే హోటళ్ల వద్ద కూడా భద్రతను పెంచారు.

# రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు

## అత్యధికంగా సీతారామపట్నంలో 181.5 మిల్లీ మీటర్లు నమోదు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మిచౌంగ్ తుపాను తీరం దాటిపోయినా, దాని ప్రభావం ఇంకా చూపుతోంది. రాష్ట్రంలోని మరో రెండు రోజుల పాటు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. తుపాను ప్రభావం రాష్ట్రంలోని ముఖ్యంగా ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలపై ఉంటుందని తెలిపింది. నల్లగొండ, జనగామ, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో సైతం పలు చోట్ల విస్తృతంగా వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, మెదక్, నాగర్‌కర్నూలు, జనగామ, వనపర్తి, సిద్దిపేట్, భువనగిరి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాలోన్ల వర్షాలకు అవకాశం ఉందని పేర్కొంది. కాగా రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో అత్యధికంగా కొత్తగూడెం జిల్లా సీతారామపట్నంలో 181.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సగటున 162.7 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. అలాగే ఖమ్మం జిల్లాలో 99.1 మిల్లీ మీటర్లు, ములుగులో 55 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్‌లో 46.5 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 25 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 37.3 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 16.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మంత్రివర్గ రేసులో శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

**మంథని-ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన మంత్రివర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మంథని శాసనసభ్యుడు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పేరు ప్రధానంగా వినిపిస్తుంది.మేనిఫెస్టో కమిటి చైర్మన్ గా ఉన్న శ్రీధర్‌బాబు రాష్ట్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల్లో ఒకరు.మంత్రివర్గ నిర్మాణంలో శ్రీధర్‌బాబు ప్రధాన భూమిక పోషించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఒక దశలో శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు ప్రచారం కూడా సాగింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి శ్రీధర్‌బాబు పేరు మంత్రివర్గంలో దాదాపు ఖరార్ కావడంతో పాటు,మూడు జిల్లాలకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ పేరు కూడా మంత్రివర్గంలో ఉంటుందని ప్రచారం సాగుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలుండగా అదిష్టాన వర్గం పొన్నం ప్రభాకర్ వైపు మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు పార్లమెంటు సభ్యులుగా తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో పొన్నం ప్రభాకర్ పాత్ర చాలా కీలకంగా ఉంది.ఈ నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరికి మంత్రి పదవి లభిస్తే దానిలో పొన్నం ప్రభాకర్ పేరు కూడా ఉంటుంది.శ్రీధర్‌బాబు అభిమానులతో పాటు రేసులో ఉన్న ప్రభాకర్ అభిమానులకు కూడా తమ నాయకులకు మంత్రి పదవి లభిస్తుందని ఆశాభావంలో ఉన్నారు.

# అకాల వర్షం... అపార నష్టం

## పంటలపై 'మిచౌంగ్' ప్రభావం.

## జిల్లావ్యాప్తంగా 4038 మిలీమీటర్ల వర్షపాతం నమోదు



**కొత్తగూడెం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీగా వర్షాలు కురుస్తుండటంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. చేతికందిన పంటలు వర్షపు నీటిలో తడిసి పాడైపోతున్నాయి. కల్లాల్లో ఆరబోసిన వడ్లు పూర్తిగా తడిసి మొలకలు వచ్చే ప్రమాదం ఉందని చెప్తున్నారు. కోత దశలో ఉన్న పంట 95 శాతం వరకు నీట మునిగిందని అధికారులు చెప్తున్నారు. రైతులు అందరూ వెంటనే తమ పొలాల్లో ఉన్న నీటిని బయటకు కాలువల ద్వారా పంపాలని రైతులకు చెప్తున్నారు. చుంచుపల్లి మండలంలో చుంచుపల్లి తండా, పెనగడప, అంబేద్కర్ నగర్, రాంపురం గ్రామాల్లో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. చుంచుపల్లి మండలంలో మొత్తం 1619 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా 730 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు చెప్తున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురం, కారుకొండ, కారుకొండ రామవరం, అనిసెట్టిపల్లి, సీతారాంపురం, హోలియాతండా, వేపలగడ్డ, రేగళ్లలో మొత్తం 575 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. సుమారుగా 85 ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని, 490 ఎకరాల్లో వరి పంట పడిపోయిందని, మొత్తంగా 575 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. పాల్వంచ మండలంలో 1200 ఎకరాల్లో వరి పంట, 250 ఎకరాల్లో మిర్చి పంట, 200 ఎకరాల్లో ఇతర పంటలు నష్టపోయినట్లు తెలుపుతున్నారు.



## తెలంగాణలో ప్రజాప్రభుత్వం నిర్మిస్తాం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం నిర్మిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో గురువారం రేవంత్ సిఎంగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకలను రేవంత్ ఆహ్వానించారు. అనంతరం రాహుల్‌గాంధీ వారిని ఆహ్వానిస్తున్న ఫొటోను ఎక్స్ వేదికపై ట్వీట్ చేశారు. తెలంగాణకు కాబోయే మూడవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అని ఆయన ఎక్స్ వేదికపై తెలిపారు. ఆయన నాయకత్వంలో ఏర్పడే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా ప్రభుత్వాన్ని నిర్మిస్తాం అని రాహుల్ పేర్కొన్నారు.

## మంచి పాలన అందిస్తాం

### కర్ణాటక డిప్యూటీ సిఎం డికె

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో మంచి పాలన అందిస్తాం, ముఖ్యంగా ప్రజాస్వామిక విలువలు పునరుద్ధరింపబడేలా కృషిచేస్తామని కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. తెలం గాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో, ముఖ్యమంత్రి అభ్యర్థి నిర్ణయంలో డికెఎస్ కీలక పాత్రపోషించారు. తెలంగాణ కాంగ్రెస్ పరిశీలకు డిగా ప్రచారకుడిగా శివకుమార్ తెలంగాణ సమాజంతో అనుబంధం ఏర్పరుచుకున్నారు. ఆయన ఢిల్లీలో తన కార్యక్రమాలను ముగిం చుకొని బుధవారం బెంగళూర్ వెళుతూ రేపు హైదరాబాద్ వస్తున్నానని మీడియాకు తెలిపారు. తెలంగాణ ప్రజలు మాకు అధికారం అప్పగిం చారు. మేం వాళ్లకు మంచిపాలన అందిస్తాం. సిఎల్‌పి భేటి అనంతరం వివరాలు అదిష్ఠానంకు తెలిపాను అదిష్ఠానం మాత్రమే నిర్ణయాలు తీసుకొంది నేను స్థానిక పరిస్థితులు మాత్రమే వివరించాను. హైకమాండ్ మాత్రమే సిఎం ఎవరనేది నిర్ణయించిందని ఆయన అన్నారు.

**అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా : డికెఎస్‌ను కలిసిన శ్రీధర్‌బాబు**

డికెశివకుమార్‌ను మంథని ఎమ్మెల్యే డి.శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా బుధవారం ఢిల్లీలో కలిసారు. కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం మేరకు నడుచుకుంటాను. మంత్రి పదవి కాంగ్రెస్ అధిష్ఠానం ఇస్తే తీసుకుంటాను ప్రజలకు సేవ చేసేందుకు ఎమ్మెల్యేగా పోటిచేశాను కాంగ్రెస్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన అన్నారు.



## కాంగ్రెస్ ఓటమికి ఇవిఎంలే కారణం

### మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**భోపాల్, డిసెంబరు 6:** మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ఈవీఎంలే కారణమని కాంగ్రెస్ సీనియర్‌నేత, మాజీ సీఎం దిగ్విజయ్‌సింగ్ ఆరోపించారు. ఈవీఎంలద్వారా ఓటింగ్‌జరపడాన్ని తాను 2003నుంచి వనయతిరేకిస్తున్నట్లు చెప్పారు. చిప్ ఉండే ఏమెషిన్‌ను అయినా హ్యాక్ చేయవచ్చని అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని హాకర్లు నియంత్రించడాన్ని మనం అంగీకరించాల్సి వస్తోందని దుయనయబట్టారు. సుప్రీం కోర్టు, కేంద్ర ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

# కొత్త ప్రభుత్వం కోసం ముస్తాబవుతున్న సెక్రటేరియట్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ నూతన రాష్ట్ర ప్రభుత్వం కొలువు దీరనున్న నేపథ్యంలో సచివాలయం ముస్తాబవుతోంది. ఒక వైపు కొత్త ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతుండగా, మరోవైపు కొత్త ప్రభుత్వం కోసం రాష్ట్ర సచివాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మారడంతో ప్రధానంగా ఇప్పటి వరకూ ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులు, సలహాదార్ల కార్యాలయాలు, చాంబర్లు, పేషీలను ఖాళీ చేసే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. సచివాలయంలో పాత మంత్రుల ఛాంబర్లను వారి ప్రతినిధులు ఖాళీ చేస్తున్నారు. వాటిని కొత్త మంత్రుల కోసం అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా సీఎంతో సహా మంత్రులు, వారి కార్యదర్శులకు సంబంధించిన బోర్డులను తొలగించారు. ఆయా కార్యాలయాలను పూలతో అలంకరిస్తున్నారు. అంతే కాకుండా విద్యుత్ కాంతులు వెదజల్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలు కాంతులీను విధంగా ఎక్కడికక్కడ చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సచివాలయానికి లైటింగ్ వంటి సుందరీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. మంత్రుల పేషీల్లోని దస్త్రాలు, ఇతర వాటిని ఆయా శాఖలు, విభాగాలకు అప్పగిస్తున్నారు.

సచివాలయం నుండి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, దస్త్రాలు తీసుకెళ్ళకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సాధారణ పరిపాలన శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఇప్పటికే ఖాళీ అయిన ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ప్రభుత్వ



ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. మంత్రివర్గ సమావేశ మందిరాన్ని సైతం పరిశీలించి అక్కడ ఉన్న ఫర్నిచర్, ఇతర వసతులపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నాటికి పూర్తి స్థాయిలో కొత్త ముఖ్యమంత్రి, మంత్రులు కార్యాలయాలు, పేషీలను సిద్ధం చేయాలని అధికారులకు శాంతికుమారి స్పష్టం చేశారు.

## తగ్గిన చికెన్ ధరలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చికెన్ ధరలు తగ్గాయి. ఇటీవల కార్తీక మాసం కావడంతో చికెన్ ధరలు తగ్గాయి. దీనికి తోడు అయ్యప్ప దీక్షలు తోడవడంతో చికెన్ ధరలు తగ్గి అమ్మకాలు సైతం గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి చికెన్ రేట్లు భారీగా తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మొన్నటి వరకూ కిలో స్కిన్‌లెస్ ధర 170 రూపాయలు ఉండగా, ఇప్పుడు అది 145 రూపాయలకు చేరుకుంది. ఫారం వద్ద కిలో కోటి 70 రూపాయలు, మార్కెట్‌లో లైవ్ 90 రూపాయలు, స్కిన్ 145 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. గడచిన కొన్ని నెలల్లో ఇంత కనిష్టానికి చికెన్ ధరలు చేరడం ఇదే మొదటిసారి కావడం విశేషం. కాగా ధరలు తగ్గడంతో నష్టాల పాలవుతున్నట్లు పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు. కోళ్ల దాణా ధరలు భారీగా పెరగడం వంటి కారణలతో ప్రస్తుతం కిలోకు దాదాపు 50 రూపాయల వరకూ నష్టం వస్తున్నట్లు అంటున్నారు.

### రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి

## కెసిఆర్, చంద్రబాబుసహా ముఖ్యనేతలకు ఆహ్వానం

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయబోతుండటంతో ఏఐసిసి నేతలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు ఇతర రాష్ట్రాల సిఎంలు, మాజీ సిఎంలు, వివిధ రాజకీయపార్టీల నేతలకు ఆహ్వానాలు పంపారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్, తమళనాడు ముఖ్య మంత్రి స్టాలిన్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబులను ఆహ్వానించారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకలను రేవంత్‌రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించారు. సీనియర్ నేత చిదంబరం, అశోక్ గహ్లోత్, దిగ్విజయ్‌సింగ్, వీరప్పమొయిలీ, మీరా కుమార్, కుంతితయా, భూసేష్‌బఘేల్, అశోక్‌చవాన్, వాయలార్ రవి, సుశీల్‌కుమార్ శిండే, మాణికం ఠాగూర్, కరియన్ ప్రమాణ స్వీకారం ఆహ్వానించారు.

వీరితోపాటు తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఆహ్వానం పంపారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ. కోదండ రామ్, గాదె ఇన్నయ్య, ప్రొ.హారగోపాల్, కంచె ఐలయ్యలతో పాటు వివిధ కులసంఘాల నేతలను ఆహ్వానించారు. ప్రమాణస్వీకారానికి రావాల్సిందిగా పలువురు సినీ ప్రముఖులకు కూడా పార్టీ ఆహ్వానాలు పంపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారాననికి ఇన్విటేషన్లను గాంధీ భవన్ సిద్ధం చేసింది. 119 కొత్త ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపారు. మాజీ ఎంపిలు మాజీ ఎమ్మెల్యేలకు కూడా పంపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు కూడా పంపారు.

### అధిష్ఠానం పిలుపుతో ఢిల్లీ విమానాశ్రయం నుంచి

## వెనక్కి వెళ్లిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అదిష్ఠానం పెద్దల పిలుపు మేరకు తెలంగాణ సిఎంగా ఎంపిక కాబడిన రేవంత్‌రెడ్డి ఢిల్లీ ఎయిర్ పోర్టునుంచి వెనక్కి వెళ్ళారు. అంతకు ముందు ఢిల్లీ పర్యటన ముగించుకొని రేవంత్‌రెడ్డి డిల్లీ ఎయిర్ పోర్టుకు బయలుదేరారు. ఇంతలోనే కాంగ్రెస్ అదిష్ఠానం నుంచి రేవంత్‌రెడ్డికి పిలుపు రావడంతో హుటాహుటిన కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్లారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రేతో భేటి అయ్యారు.కీలక అంశాలపై చర్చించారు.శ్రీధర్‌బాబు, షబ్బీర్ అలీ, సుదర్శన్ బలరామ్‌నాయక్ లతో సమావేశం అయిన అనంతరం మాణిక్ ఠాక్రేతో కలిసి రేవంత్ మళ్లీ హైదరాబాద్‌కు బయలు దేరినారు. ఢిల్లీ నుంచి చాలామంది ప్రముఖులు కూడా వస్తారని ఠాక్రే తెలిపారు. రేవంత్‌ంరెడ్డి ప్రమాణస్వీకారం కోసం మూడు వందల మంది అమరులకు 250 మంది ఉద్యమకారులకు ఆహ్వానాలు పంపినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

# పర్వతశ్రేణుల్లో బస్సు బోల్తా.. 16 మంది మృతి

### మరో 12 మందికి తీవ్రగాయాలు

**మనీలా, డిసెంబరు 6:** పర్వత్రశ్రేణుల్లోని సెంట్రల్ ఫిలిప్పైన్స్‌లో దిగువ ప్రాంతానికి వెళుతూ ఒక వలయాన్ని దాటుతుండగా అదుపు తప్పినబస్సు లోతైన లోయలోకి పడిపోయింది. 16 మంది చనిపోగా మరో 12 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. యాంటిక్ ప్రాదేశి ప్రాంతంలోని హాంటిక్ పట్టణంలో ఈ దుర్ఘటన జరిగింది. గాయపడిన వారిలో ఎనిమిది మందిపరిస్థితి విషమంగా ఉంది. ఎయిర్‌కండిషన్‌బస్సు సమీపంలోని ఇలోయిలో ప్రావిన్స్ నుంచి వస్తోంది. ప్రమాదాలకు హేతువుగా ఉన్న పర్వతశ్రేణుల్లో నుంచి వస్తుండగా డ్రైవర్ అదుపు తప్పింది. బస్సు కాంక్రీట్ రైయిలింగ్‌పైకి దూసుకుపోయి ఆతర్వాత లోయలోకి పడిపోయింది. బస్సు అదుపు తప్పుతున్నదని డ్రైవర్ పదేపదే హారన్ మోగిస్తూ హెచ్చరికలు కూడా చేసినట్లు చెపుతున్నారు. పోలీసులు, రక్షణబృందాలు ఆర్మీ బృందాలు ఆప్రాంతానికి చేరుకుని శిధిలమైన బస్సునుంచి మృతదేహాలను వెలికి తీస్తున్నారు. ఫిలిపైన్స్‌లో రోడ్డుప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ట్రాఫిక్ చట్టాలు అమలుచేయక పోవడం, కండిషన్ లేని బస్సులు, ప్రమాదకరమైన రోడ్ల పరిస్థితులు, భద్రతా సూచీలు కూడా లేకపోవడం, పర్వత శ్రేణుల్లోని



రోడ్లలో సైడ్‌వాల్స్ లేకపోవడం వంటి వాటితో ప్రమా దాలు ఎక్కువజరుగుతున్నాయి.

# హైకోర్టు అడ్వకేట్ జనరల్‌పై తర్జన భర్జన

### ఆశావహుల్లో నిరూప్‌రెడ్డి, పొన్నం అశోక్‌గౌడ్, గిరిధర్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** హైకోర్టు అడ్వకేట్ జనరల్ (ఎజి) ఎవరనే విషయం ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వంలో ఎజి పోస్టు అత్యంత కీలకమైంది. ఎమ్మెల్యే కాకుండా శాసనసభలో అవసరమైన సందర్భంలో అడుగు పెట్టే వ్యక్తి ఎజి. న్యాయపరంగా సభకు సూచనలు అవసరమున్న సందర్భంలో సభలోకి వెళ్లి సందేహాలను నివృత్తి చేస్తారు. ప్రభుత్వానికి సంబంధించిన కేసులు గెలిచేందుకు న్యాయ కోవిదుడు, సమర్థతతోపాటు ప్రభుత్వానికి విధేయత ఉన్నవారినే ఎంపిక చేస్తారు. ఎజి అవసరం లేకపోతే కేసులు ఓడిపోవడంతో పాటు ప్రభుత్వం పరువు కూడా పోతుంది. ఎజి అంటే ప్రభుత్వ పిపిలు, జిపి, ఎజిపిలకు ఆయనే కేప్టెన్. శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఓటమి తర్వాత అడ్వకేట్ జనరల్‌గా ఉన్న బండ శివానంద ప్రసాద్ (బిఎస్ ప్రసాద్) తన పదవికి రాజీనామా చేశారు. బిఎస్ ప్రసాద్ రాజీనామాతో కొత్త ఎజి ఎవరవుతారనే విషయం నాయవాద వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో పలుకుబడి, న్యాయనిపుణుడిగా సత్తా ఉన్న వారినే ప్రభుత్వాలు ఏరికోరి ఎంపిక చేస్తాయి. ముఖ్యమంత్రిగా ఎ రేవంత్‌రెడ్డి ఎల్‌బి స్టేడియంలో గురువారం సిఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. బాధ్యతలు స్వీకరించిన తదుపరి ఎజి నియామకంపై దృష్టి సారించే అవకాశం ఉంది. ఎజిగా బాధ్యతలు చేపట్టేందుకు సీనియర్ న్యాయవాదులు ఆసక్తి చూపుతున్నారు. వారిలో ఒకరిద్దరు రేవంత్ రెడ్డికి ఇదివరనే దరఖాస్తులు సమర్పించారని ప్రచారం జరుగుతోంది. మరికొందరు రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత కలిసి దరఖాస్తులు సమర్పించనున్నారు. ఎజి పదవిపై ఆసక్తి చూపుతున్న ఆశావహులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. ప్రస్తుతానికి ఈ పదవిపై ఆసక్తి చూపుతున్న వారిలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పి నిరూప్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ ్స అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ సోదరుడు పొన్నం అశోక్‌గౌడ్, హైకోర్టు సీనియర్ న్యాయవాదులు గట్టు గిరిధర్ రావు, శరత్‌కుమార్ తదితరులు ఉన్నారు. ఆ నలుగురు కూడా వాదనల్లో దిట్టలుగా పేరుంది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారే... నిరూప్ రెడ్డి విషయానికి వస్తే సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు ఉండడం అదనపు అర్హత.. అంతేకాదు మేఘాలయ రాష్ట్ర అదనపు అడ్వకేట్ జనరల్‌గా, గోవా రాష్ట్ర సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పని చేసిన అనుభవం ఉంది. వారిలో సిఎం ఎవరివైపు మొగ్గు చూపితే వారే ఎజి అవుతారు. మరోవారం రోజుల్లో ఎజి ఎవరో తేలనుంది.

# ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పడబోతోంది

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరాం

### తొలిసారిగా తెలంగాణ సచివాలయానికి

### ప్రభుత్వ వైద్యుల సంఘం అభినందనలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త :** సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి ముందే సచివాలయం దగ్గర సందడి వాతావరణం నెల కొంది. టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం తొలిసారిగా బుధవారం తెలంగాణ సచివాలయం వద్దకు చేరుకుని ఉద్యోగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఇంతకాలం ఒక కుటుంబం చేతుల్లో బందీగా ఉన్న



తొలిసారిగా బుధవారం తెలంగాణ సచివాలయం వద్ద మీడియాతో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

పరిపాలనకు విముక్తి లభించిందని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఇకపై ప్రజాస్వామిక తెలం గాణ ఏర్పడబోతున్నదని వ్యాఖ్యా నించారు. ప్రజలు కోరుకున్న ప్రజా స్వామిక తెలంగాణ ఇప్పుడు ఏర్పడబోతోందన్న అభిప్రాయం ఉద్యో గులు, ప్రజల్లో కనిపిస్తోం దన్నారు. ఇంతకాలం ప్రజలు వాట్సాప్ ఫోన్ కాల్‌లో మాట్లా డుకునే వారనీ, ఇప్పుడు మామూలు ఫోన్లలో మాట్లాడుకునే వాతావరణం ఏర్పడిందని ఫోన్ సంభాషణల మీద నిఘా పోయిందని వ్యాఖ్యా నించారు. కాగా, సచివాలయంలో సంబురాలు అంబరాన్నంటాయి. ఉద్యోగులు నృత్యాలు చేస్తూ ఉత్సవాలు జరుపుకుంటున్నారు. గద్దర్ పాట పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అనే సాంగ్ ప్లే చేస్తూ డాన్స్‌లు చేశారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రొ.కోదండరాంను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గత పదేళ్లలో వైద్య రంగంలో జరిగిన అవినీతిపై ఆయనతో చర్చించారు. కొట్లాడి సాధించిన తెలంగాణలో వైద్య రంగాన్ని కేసీఆర్ నిర్వీర్యం చేశారనీ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడనున్న ప్రభుత్వం వైద్యులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోదండరాంను కలిసిన ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులలో బొంగు రమేష్, పల్లం ప్రవీణ్, లాలూ ప్రసాద్, చీమ శ్రీనివాస్, లింగంగౌడ్, వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# కొత్త సర్కారు హయాంలో పోలీసు శాఖలో భారీమార్పులు!

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కొత్త సర్కారు గురువారం కొలువు తీరనుండడంతో పోలీసు శాఖలో భారీ ఎత్తున మార్పులు వుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఆర్‌ఎస్ హయాంలో నియమితులై సుధీర్ఘ కాలంగా ఒకేచోట కొలువుతీరిన పలువురు అధికారులకు స్థానచలనం తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. వీరి స్థానంలో చాలా కాలంగా లూప్‌లైన్‌లో వున్న వారికి బాధ్యతలు అప్పగించే వీలుందని వార్తలు వస్తున్నాయి. బదలీ కానున్న వారిలో కొందరు పోలీసు కమిషనర్లు కూడా వున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కానుండడంతో అన్ని ప్రభుత్వ విభాగాల ప్రక్షాళన జరగనుందనే వార్తలు వినవస్తున్న నేపథ్యంలో పోలీసు విభాగంపై అప్పుడే పెద్ద ఎత్తున చర్చ మొదలయ్యింది. సాధారణంగా ప్రభుత్వం మారిన ప్రతీసారి డిజిపి సహా సీనియర్లను మార్చడం ఆనవాయిగా వస్తుండగా కొన్నిసార్లు కొందరిని మాత్రమే మారుస్తూ మిగతా వారిని కొనసాగించిన ఉదంతాలూ వున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పా టయ్యాక అప్పట్లో ఉమ్మడి ఎపికి డిజిపిగా వున్న ప్రసాదరావును తప్పించి 1982 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అనురాగ్ శర్మను కెసిఆర్ సర్కారు డిజిపిగా ఎంపిక చేసింది. వాస్తవానికి ఆయనకన్నా సీనియర్లు వున్నా కూడా అనురాగ్ శర్మవైపు కెసిఆర్ సర్కారు మొగ్గు చూపింది. దీంతో పాటు శాంతి భద్రతలు, సిఐడి, నిఘా విభాగాల్లో కెసిఆర్ సర్కారు సీనియర్లు, జూనియర్ల సమ్మేళ నంతో భర్తీ చేసింది. అనురాగ్‌శర్మ పదవీవిరమణ తరువాత రెండో డిజిపిగా 1986 బ్యాచ్‌కు చెందిన మహేందర్ రెడ్డిని నియమించిన సమయంలో కూడా పలువురు సీనియర్లు ఆ పోస్టు కోసం ప్రయత్నించినా కెసిఆర్ సర్కారు వారిని పక్కనపెట్టి మహేందర్‌రెడ్డినే ఎంచుకుంది. ఆయన హయాంలో కూడా అన్ని విభాగాలు సీనియర్లు, జూనియర్ల సమ్మేళనంతోనే భర్తీ అయ్యాయి.

మహేందర్‌రెడ్డి తరువాత కొత్త డిజిపిగా నియమితులైన 1990 బ్యాచ్ అధికారి

> **పలువురు కమిషనర్లు, ఎస్‌పిలకు స్థానచలనం**
>
> **సుదీర్ఘకాలంగా లూప్‌లైన్‌లో వున్న వారికి కీలక విభాగాల్లో పోస్టింగులు**

అంజనీకుమార్ విషయంలోనూ కెసిఆర్ సర్కారు తన ఇష్టానుసారమే వ్యవహరించింది. కాగా అంజనీకుమార్ నియామకంలో కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు కెసిఆర్ సర్కారుపై విమర్శలు చేసింది. పోలీసు శాఖలో అంతా ఉత్తరాది అధికా రులను నియమిస్తూ ఇక్కడి అధికారులను చెత్త పోస్టింగ్‌లకు పరిమితం చేస్తున్నారని ఆ పార్టీ విమర్శించడం సంచలనం రేపింది. ఇక ప్రస్తుత విషయానికి వస్తే రాష్ట్రంలో కెసిఆర్ సర్కారు పతనమై కాంగ్రెస్ సర్కారు కొలువు తీరేందుకు రెడీ అయిన తరుణంలో పోలీసు శాఖలో మార్పులనూ చర్చ మొదలైంది.

కాంగ్రెస్ పార్టీ విమర్శించిన అంజనీ కుమార్‌ను ఎన్నికల ఫలితాలు వెలువడిన డిసెంబర్ మూడవ తేదీన ఎన్నికల సంఘం అనూహ్యంగా సస్పెండ్ చేయడం తీవ్ర సంచలనం రేపింది. ఆయన స్థానంలో 1990 బ్యాచ్‌కే చెందిన విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజి రవి గుప్తాను నియమించింది. ప్రస్తుతం ఆయన డిజిగా కొనసాగుతున్నారు. కొత్త సర్కారు కొలువు తీరాక అవసరం అనుకుంటే అంజనీ కుమార్‌పై ఎన్నికల సంఘం విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసేందుకు కేంద్ర హోంశాఖకు సిఫార్సు చేసి, ఇది తొలగిపోయేలా చేసి, ఆయన ను మళ్లీ డిజిపిగా నియమించుకునే అవకాశం వుంది. అయితే ఇదంతా త్వరగా తేలే వ్యవహారం కాదు. ఇదే సమయంలో ఎన్నికల సంఘం డిజిపిగా నియమించిన రవిగుప్తా కూడా నిజాయితీ, సమర్థుడైన అధికారిగా పేరుండడంతో ఆయనను ఉన్నపళంగా ఆ పదవి నుంచి సర్కారు తొలగించక పోవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒకవేళ రవి గుప్తాను సర్కారు కాదనుకుంటే ఆయనకన్నా జూనియర్ల నుంచి ఒకరిని ఎంచుకోవాల్సి వుంటుంది. ఇది సర్కారుకు కొంత ఇబ్బందులు కలిగించే అంశంగా నిపుణలు చెబుతున్నారు. దీంతో మధ్యేమార్గంగా రవి గుప్తానే డిజిపిగా కొనసాగించే వీలుందని తెలుస్తోంది. డిజిపి పదవి తరువాత కీలకమైన శాంతి భద్రతల అదనపు డిజి, నిఘా విభాగం చీఫ్, సిఐడి చీఫ్‌ల పోస్టులకు సర్కారు కొత్త వారిని నియమిస్తుందా? లేదా ఇప్పుడున్న వారినే కొంతకాలం పాటు కొనసాగిస్తుందా? అనే దానిపైనా చర్చ జరుగుతోంది. ఇందులో శాంతి భద్రతల అదనపు డిజి, నిఘా విభాగం చీఫ్‌లు నియామకమై రెండేళ్లు దాటుతోంది. వీరి స్థానాల్లో కొత్త వారు నియమితుల య్యే వీలుందని వార్తలు వస్తున్నాయి. ఇక హైదరాబాద్ కమిషనర్‌గా వున్న సందీప్ శాండిల్యా నిజాయితీ గల అధికారిగా పేరుంది.

ఆయన నెల రోజుల క్రితమే ఎన్ని కల కమిషన్ చేత నియమించబడ్డారు. ఆయన వచ్చే మే నెలలో పదవీ విరమణ చేయనుండడంతో బదిలీ చేయక పోవచ్చనే వార్తలు వస్తున్నాయి. దీంతో పాటు సైబ రాబాద్ కమిషనర్ సహా మరికొన్ని పోలీసు కమిషనర్లను, కొన్ని జిల్లాల ఎస్‌పిలను మార్చే అవకాశాలు కనిపి స్తున్నాయి. ఇందులో కొందరు ఎన్నికల నోటిఫి కేషన్ సమ యంలోనే నియమితులవడం గమనార్హం.

**లూప్‌లైన్‌లో ఉన్నవారికి కీలక స్థానాల్లో పోస్టింగులు**

ఇదిలా ఉండగా కెసిఆర్ సర్కారు హయాంలో చాలాకాలంగా లూప్‌లైన్‌లో వున్న అనేకమంది ఐపిఎస్‌లకు ఈసారి కీలక స్థానాల్లో పోస్టింగులు లభించే వీలుందని వార్తలు వస్తున్నాయి. ఇందులో అనేక మంది రెగ్యులర్ రిక్రూట్ (ఆర్ఆర్) ఐపిఎస్‌లే ఎక్కువగా లూప్‌లైన్‌లో వున్నారు. వీరిలో కొందరైతే ఒక్కసారి కూడా ఎస్‌పిలుగా పూర్తికాలం అంటే రెండున్నరేళ్ల పాటు జిల్లాలలో పనిచేయలేక పోయారు. దీంతోపాటు డిఐజిలు, ఐజిలు, అదనపు డిజిల స్థానాల్లో వున్న అనేకమంది కూడా చాలాకాలంగా లూప్‌లైన్‌లకు పరిమితవడం గమనార్హం. కీలక స్థానాల్లో పోస్టింగుల కోసం వీరు పలుమార్లు గతంలో సర్కారును కోరినా ప్రయో జనం లేకపోవడంతో మిన్న కుండి పోయారు. లూప్‌లైన్‌లో వున్న వారిలో తెలంగాణకు చెందిన వారు కూడా పలువురు వుండగా దక్షిణాదికి చెందిన వారు మరింత మంది వున్నారు. కొత్త సర్కారు హయాంలో వీరికి కచ్చితంగా న్యాయం జరిగే వీలుందని వార్తలు వస్తున్నాయి.

### కర్ణిసేన చీఫ్ హత్యకు నిరసనగా

## రాజస్థాన్ బంద్

**జైపూర్, డిసెంబరు 6:** కర్ణిసేన చీఫ్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేదిని ఆయన ఇంట్లోనే దుండగులు కాల్చిచంపిన సంఘటనపై రాజ్‌పుత్ తెగ ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తోంది. బుధవారం రాజస్థాన్ బంద్‌కు పిలుపునిచినచంది. కర్ణిసేన వ్యవస్థాపకుడు లోకేంద్రసింగ్ కల్వి కుమారుడు భవానిసింగ్ కల్వి మాట్లాడుతూ తక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నాయకులు కూడా గోగామేది మృతికి మద్దతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రాజ్‌పుత్ ప్రజానీకం నిరసన ప్రదర్శనలు నిర్వహించి తక్షణ చరనయలు చేపట్టాలని డిమాండ్‌చేసింది.

గెహ్లోత్ ప్రభుత్వం గోగామేదికి ఇచ్చిన సెకూనయరిటీని కావాలనే తగ్గించిందని నాయకులు ఆరోపించారు.



గోదామేధి హత్య ఇంటిలిజెన్స్ వైఫల్యమేనని బిజెపి నేత దియాకుమారి పేర్కొన్నారు. ఇది కేవలం ప్రభుత్వ వైఫల్యమేనని నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసన ప్రదర్శనల్లో కొన్ని చోట్ల రోడ్లపై చెట్లు విరిగిన కొమ్మలను వేసి దగ్ధంచేసి తమ నిరసనను తెలిపారు. ఇదిలా ఉంటే రాజస్థాన్ డిజిపి ఉమేష్‌మిశ్రా మాట్లాడుతూ అన్ని చోట్ల గాలింపు జరుగుతోందని, గోదామేదితోపాటు ఆయన బాడీగార్డు ఒకరిపైనా కాల్పులు జరిగాయని అన్నారు. హంతకుల్లో ఒకరు కూడా కాల్పులకు గురయి చనిపోయాడన్నారు. అంతేకాకుండా హర్యానా డిజిపితో కూడా మాట్లాడామని, బాధ్యతమాదే అని ప్రకటించిన రోహిత్ గోదారా గానయంగ్‌పైనా నిఘా ఉంచి గాలింపు చేపట్టినట్లు డిజిపి తెలిపారు. రాజ్‌పుత్‌ల ప్రాబల్యం ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో వాహన రాకపోకలు కూడా నిలిచిపోయాయి. రైళ్లమాత్రం యదావిధిగా నడిచాయి.

# మీ కాళ్లపై మీరు నిలబడాలి ..




భర్త మరణిస్తే.. పిల్లల కోసం ఆ బాధను దిగమింగుకున్నారు. వాళ్లే ప్రాణంగా బతుకుతున్న ఆ తల్లి.. కూతురూ దూరమయ్యేసరికి కుంగిపోయారు. దాన్నుంచి బయటపడటానికి ధ్యాసను వంటపైకి మళ్లించిన ఆమె. పొరుగు రాష్ట్రాల్లో తెలుగు రుచులను పరిచయం చేశారు. ప్రముఖ హోటళ్లతో కలిసి పనిచేశారు. సుమిత్ర కలపటపు ప్రయాణం గూర్చి తెలుసుకుందాం...

పదేళ్ల వయసు నుంచే వంటలు చేయడమంటే సరదా. ఆ ఆసక్తే డిగ్రీలో హోమ్‌సైన్స్ తీసుకునేలా చేసింది. వంటల పుస్తకాలను కొని మరీ ప్రయత్నించేదాన్ని మాది విశాఖపట్నం. పెళ్లయ్యాక మావారి ప్రోత్సాహం తోడైంది. ఆయన మెరైన్ ఇంజినీర్. హాయిగా సాగుతున్న నా జీవితంలో ఆయన అనారోగ్యంతో కుదుపొచ్చింది. ఎన్ని ఆసుపత్రులు తిప్పినా సమస్యేంటో తెలియలేదు. చివరకు క్యాన్సర్‌గా తేలినా.. ఆలస్యమైపోయింది. ఇద్దరుచిన్న పిల్లలు. బాధ దిగమింగుకొని వాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచించి వస్త్ర వ్యాపారం మొదలుపెట్టా. ఆదాయం బాగుంటుందని బెంగళూరుకి మారితే.. అక్కడ ఎవరూ సరిగా డబ్బులే ఇచ్చేవారు కాదు. దీంతో వ్యాపారం మాని ఉద్యోగాలెన్నో చేశా. పెద్ద సిటీ, పిల్లల చదువులు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా.

**అలా అనుకునేంతలో...** చదువు పూర్తవుతూనే అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. నేనూ ఇంట్లోనే పేయింగ్ గెస్ట్‌గా కొందరు అమ్మాయిల్ని చేర్చుకొని వండి పెట్టేదాన్ని. అమ్మాయికి పెళ్లైంది, అబ్బాయి నేవీ ఆఫీసర్ అయ్యాడు. అంతా బాగుంది అనుకునేంతలో అమ్మాయి న్యుమోనియాతో చనిపోయింది. ఆ బాధను తట్టుకోవడం నా వల్ల కాలేదు. దీనికితోడు బాబూ ఉద్యోగరీత్యా దగ్గరుండేవాడు కాదు. ఒంటరితనం మరింత కుంగదీసింది. అప్పుడు ఓ అమ్మాయి ' మీ వంట చాలా బాగుంటుంది. ముంబయిలో ఒకామె హోమ్ చెఫ్‌గా అతిథులకు వండిపెడుతోంది. మన దగ్గర అలాంటి వారెవరూ లేరు. మీరూ ప్రయత్నించొచ్చుగా. నలుగురి మధ్యా ఉంటే మీకూ ప్రశాంతంగా ఉంటుంది అంది. ఫేస్‌బుక్‌లో 'సుమీస్ కిచెన్' ప్రారంభించి, వారాంతాల్లో, సెలవుల్లో భోజనానికి ఆహ్వానించేదాన్ని. అయితే శాకాహారమే! 15 రకాల వంటలు చేసిపెట్టేదాన్ని. తొలిరోజుల్లో ఉద్యోగం కోసం ఇక్కడికొచ్చిన తెలుగువాళ్లు వచ్చేవారు. తర్వాత ఇతరులూ రావడం మొదలుపెట్టారు.

**మూడు వారాల ముందే...** అప్పట్లో ఫుడ్ బ్లాగర్లకు చాలా డిమాండ్ కొంతమందిని ఇంటికి ఆహ్వానించి వండిపెట్టా. నచ్చి మంచి రివ్యూలు పెట్టారు. దాంతో ఫోన్ కాల్స్ వెల్లువలా వచ్చేవి. రెండు మూడు వారాల ముందే బుకింగ్స్ నిండిపోయేవి. కొందరు వేడుకలకు ఆర్డర్లు ఇచ్చేవారు. వైజాగ్ వచ్చినపుడు ఆవకాయలూ వట్టిచ్చేదాన్ని. నా వంటలను మెచ్చి విదేశీయులను తీసుకొచ్చేవారు. వంటలన్నీ నేనే స్వయంగా చేసేదాన్ని. అచ్చం మా అమ్మలా చేశారు. ఇంటి భోజనం గుర్తొచ్చింది అంటోంటే చాలా ఆనందమేసేది. వారాంతాల కోసం ఎదురు చూసేదాన్ని. వచ్చినవాళ్లూ సాయంత్రం వరకూ గడిపి వెళ్లేవారు. అలా గుర్తింపు రావడంతో ఐటిసి సహా పలు స్టార్ హోటళ్లు ఫుడ్ ఫెస్టివల్స్ కోసం ఆహ్వానించేవి. 3-7 రోజులు నా వంటలే ఉంటాయి. టికెట్లు, వసతి సౌకర్యాలన్నీ వాళ్లే చూసుకుంటారు. ఢిల్లీ, ముంబయి.. ఇలా చాలా నగరాలే తిరిగా. తాజాగా ముంబయిలో ప్రముఖ హోటల్‌లోనూ నిర్వహించా. 2015 నుంచి హోమ్ చెఫ్‌గా నా ప్రయాణం మొదలైంది. రెస్టారెంట్స్ ఇండియా నుంచి 'బెస్ట్ హోమ్ చెఫ్' సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నా దక్షిణ భారతదేశంలో ఇప్పుడు నాకు 61 ఏళ్లు అయినా ఇంకా ఏదో ప్రయత్నించాలన్న తపనే. మా అబ్బాయీ నీకేది చేయాలనిపించినా చేయమని ప్రోత్సహిస్తాడు. అందుకే ఇటీవలే మాస్టర్ చెఫ్ ప్రయత్నించి, ఎంపికయ్యా, ఎవరి జీవితమూ ఒకలా ఉండదు. ఒకరిపై ఆధారపడకుండా మీ కాళ్లపై మీరు నిలవండి. అదే మీ గుర్తింపు.. నేను అనుభవపూర్వకంగా తెలుసుకున్న పాఠమిది. ❑



# జుట్టుకు వంట సోడా..

ఆయా సీజన్లకు తగ్గట్లు శరీరం మెలా స్పందిస్తుందో, జుట్టు ఆరోగ్యం కూడా మారుతూ ఉంటుంది. చలి కాలంలో చుండ్రు సమస్య వేధిస్తుంది. దీన్ని దూరంగా ఉంచాలంటే కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.

- చలికాలంలో మాడుపై చర్మం పొడారి, చుండ్రు ఎక్కువగా పెరగ డానికి కారణమవుతుంది. దీనివల్ల దురద, ఇన్ఫెక్షన్లూ వస్తాయి. నిర్లక్ష్యం చేస్తే శిరోజాలు రాలే ప్రమాదాన్ని ఆపలేం. అందుకే, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. అలాగని గాఢత ఎక్కువగా ఉన్న షాంపూల వినియోగం సమస్యను రెట్టింపు చేస్తుంది.
- వంటసోడాలో తగినన్ని నీళ్లు కలిపి మాడుకి రాసి అయిదు నిమిషాలుంచాలి. ఆ తర్వాత మృదువుగా చేతులతో రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తే మృతకణాలు దూరమవుతాయి. చుండ్రు సమస్య వదిలిపోవడంతో దురద, శిరోజాలు రాలడం వంటివాటికీ చెక్ పెట్టొచ్చు.
- తలస్నానానికి ముందు తాజా కలబంద గుజ్జును మాడు నుంచి చివర్ల వరకే రాసి అరగంట ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లైనా చేస్తే.. చుండ్రు దూరమవుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు రాలడాన్ని అరికడుతుంది. కలబంద గుజ్జులోని యాంటీ ఫంగల్ గుణాలు పొడారడం, దురద వంటివన్నీ దూరం చేస్తాయి.
- తలస్నానానికి పది నిమిషాల ముందు నిమ్మరసాన్ని రాసి తర్వాత శుభ్రపరిస్తే చాలు. ఇందులోని ఎసిడిటీ మాడుపై పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. చుండ్రు పోవడానికి దోహదపడుతుంది.
- పెరుగును తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపుతో తలస్నానం చేస్తే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చుండ్రును తరిమికొడుతుంది. జుట్టుకు మాయిశ్చరైజర్‌లా పనిచేసి మృదుత్వాన్నిస్తుంది. ❑

# వెచ్చని ఫ్యాషన్



వాతావరణం చల్లగా ఉంటే వెచ్చదనం కోసం ఏ జర్కినో, స్వెట్టరో వేసుకుంటాం. చేతులకీ, కాళ్లకీ గ్లౌజులు ధరిస్తాం. మరి ఇవి సాధాసీదాగా ఉంటే ఎలా? అందుకే చల్లని వాతావరణంలో వెచ్చగా, ఫ్యాషన్‌గా ఉండాలంటే ఈ నయా క్రోషెట్ షూలు, బ్యాగులు ట్రై చేయాల్సిందే. మన అభిరుచులకి దగ్గట్టుగా, ఫ్యాషన్ ప్రియులు మెచ్చేట్టుగా చేతులతో తయారు చేశారు వీటిని. వివిధ రంగులు, డిజైన్లతో వీటిని తయారు చేస్తున్నారు. భలే అందంగా ఉన్నాయి కదూ.. మీరూ ఓ లుక్ వేసేయండి మరి.













# బ్లూ టీ తాగితే అందం, ఆరోగ్యం..

చాలా మందికి పొద్దున లేవగానే టీ తాగనిదే రోజు గడవదు. గ్రీన్ టీ, జింజర్ టీ, బ్లాక్‌టీ, మసాలా టీ వంటి ఎన్నో వెరైటీలు ఇప్పుడు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ఈ మధ్య కాలంలో బాగా ట్రెండ్ అవుతున్నటీ బ్లూ టీ.అపరాజిత పూలతో ఈ టీని తయారు చేస్తారు.

- ❖ బ్లూ టీనే బటర్‌ఫ్లై పీ ఫ్లవర్ టీ, శంఖు పువ్వు అని కూడా పిలుస్తారు. ఇది నీలం రంగులో ఉంటుంది.
- ❖ బ్లూ బటర్ ఫ్లై పీ ఫ్లవర్స్‌ను నీటిలో మరిగించి ఈ హెర్బల్ టిని ప్రిపేర్ చేస్తారు.
- ❖.ఇందులోని ఆంథోసైనిస్ సమృద్ధిగా ఉండటం వల్ల ఈ టీ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.
- ❖ యాంటీ మాక్సిడెంట్లు బ్లూ టీలో ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ ఈ టీని తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- ❖ బ్లూ టీ తాగడం వలన వాంతులు, వికారం నుంచి ఉపశమనం పొందవచ్చు.
- ❖. బ్లూ టీలో ఉంటే యాంటీ గ్లైసటీన్‌ప్రార్టీస్ వలన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ముడతలు రాకుండా యవ్వనంగా కనిపిస్తారు.
- ❖ బ్లూ టీలో ఆంథోసైనిన్ కారణంగా జుట్టు రాలడం సమస్య తగ్గుతుంది.
- ❖. షుగర్ పేషెంట్స్ రెగ్యులర్ టీ కాకుండా బ్లూ తాగితే మంచిదని డాక్టర్లు సూచిస్తున్నారు.
- ❖ అలసట, చికాకుగా ఉన్నప్పుడు ఈ బ్లూ టీ తాగితే వెంటనే ఉపశమనం లభిస్తుంది.
- ❖ బ్లూ టీలో కెఫిన్ ఉండదు. కాబట్టి రోజుకు రెండుసార్లు అయినా హ్యాపీగా ఈ టీని తీసుకోవచ్చు. ❖. ఈ టీ బరువు తగ్గడానికి సహాయపడుతుందని అధ్యయానాల్లో తేలింది. ❖డిప్రెషన్, యాంక్సైటీగా అనిపించినప్పుడు బ్లూ టీ ఓ కప్పు తాగితే వెంటనే మూడ్ ఛేంజ్ అయ్యి యాక్టివ్ అవుతారట. ❑



## చెలి చిట్కా

ఇంగువను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.



# జీవనశైలి, ఆలోచనలు మార్చుకోండి..

వ్యధ


**ప్రశ్న**: నాకు చిన్న వయస్సులోనే వృద్ధాప్యం ఛాయలు కనిపిస్తున్నాయి. 35 ఏళ్ళ వయస్సులోనే 65 ఏళ్ళ వృద్ధురాలిలాగా కనిపిస్తున్నాను. ఐదు అడుగుల రెండు అంగుళాలు ఉన్నా నేను 80 కిలోల బరువు ఉన్నాను. ఒక కిలో మీటరు దూరం నడిచినా, ఒక అంతస్తు మెట్లు ఎక్కినా ఆయాసం వస్తుంది. తినక పోతే నీరసం, తింటే అజీర్తి అన్నట్టుగా ఉంటుంది. గ్యాస్ట్రిక్ ట్రబుల్ బాధిస్తోంది. ఒక్కోసారి పడుకున్నప్పుడు ఊపిరి అడని పరిస్థితి వస్తుంది నెల రోజుల నుంచి ఎడమ చేయి, ఎడమకాలు సచ్చుపడినట్టు అనిపిస్తోంది. చేయి పూర్తిగా పైకి లేపలేకపోతున్నాను. డాక్టరుకు చూపిస్తే అన్ని పరీక్షలు చేసి శారీరక సమస్యలు ఏవీ లేవని చెప్పారు. థైరాయిడ్ సమస్య కూడ లేదన్నరు. శరీర బరువు, మానసిక ఒత్తిడి తగ్గించుకోమని సలహా ఇచ్చారు. నడిస్తే ఆయాసం వస్తోంది. చిన్న చిన్న వ్యాయామాలు కూడా చేయలేక పోతున్నాను. డైటింగ్ చేద్దామంటే మరింత నీరసంగా ఉంటోంది. ఈ పరిస్థితిలో బరువు తగ్గడం ఎలాగో అర్థం కావడం లేదు. ఇక నా జీవితమే సమస్యల వలయం కుటుంబ వ్యక్తిగత, ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒత్తిడి ఎలా తగ్గించుకోవాలో అర్థం కావడం లేదు. నాకు 18 ఏళ్ళ వయస్సులోనే పెళ్లయింది. రెండేళ్ల తరువాత ఒక బాబు పుట్టాడు. మావారికి మరొక ఆమెతో వివాహేతర సంబంధం ఉండేది నేను మొదట్లో గొడవపడినా తరువాత సర్దుకున్నాను. అయితే అటు వైపు సమస్యలు ఎక్కువ అయ్యాయి. ఆమె భర్తకు విషయం తెలిసి చాలా రాద్ధాంతం చేశారు. ఏమయ్యిందో తెలియదుకాని మావారు హఠాత్తుగా ఆత్మహత్య చేసుకున్నారు. ఇద్దరం బాబుతో కలిసి సినిమాకు వెళ్ళాము మధ్యలో ఆయన లేచి బయటికి వెళ్ళి టీ తాగి వస్తానని చెప్పి వెళ్ళారు. ఎంతసేపైనా రాకపోయే సరికి ఇంటికి వెళ్ళిపోయి ఉంటారని భావించాను. సినిమా పూర్తికాగానే బయటికివచ్చి చూశాను. ఆయన కనిపించకపోవడంతో ఆటోలో ఇంటికి చేరుకున్నాను. బయటి తాళంతీసి లోపల గొంల్లెం పెట్టి ఉంది. మావారి వద్దకూడా తాళం చేయి ఉంటుంది, కాబట్టి తాళం తీసుకుని లోపల గడిపెట్టుకుని పడుకున్నారని భావించి తలుపు తట్టాను ఎంతకూ తీయకపోయేసరికి బెడ్‌రూం వైపు వెళ్ళి కిటికీ సదులో చూశాను. ఆయన ఉరివేసుకుని చనిపోయారు గుండెలు అవిసేల ఏడుస్తూ ఇరుగు పొరుగు వారి సాయంతో తలుపు బద్దలు కొట్టిలోనికి వెళ్ళాను తరువాత బతుకు తెరువు కోసం ఒక షాపులో సేల్స్ గర్ల్‌గా చేరాను. అక్కడ షాపు యజమాని నుంచి లైంగిక వేధింపు ఎదురుఅయ్యాయి. జీవనసమరంలో మరోమార్గం లేక లొంగిపోయాను. ఆయన సాయంతో నా కడుకుని మంచి పేరున్న స్కూల్లో చదివిస్తున్నాను. మూడు నెలల క్రితం తనతో పాటు పదవతరగతి చదువుతున్న అమ్మాయితో పాటు ఎక్కడికో వెళ్ళిపోయాడు. పోలీసులు వెదికి పట్టుకొచ్చారు కౌన్సెలింగ్ చేసి ఇద్దరిని విడదీశారు. అయినా మావాడు చదువుమానేసి ఆ అమ్మాయే లోకంగా ఉన్నాడు. ఈ పరిస్థితులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదు. దీంతో మనసు మరింత ఒత్తిడికి లోనవు తున్నది. ఆత్మహత్య చేసుకుంటే కొడుకు అనాధ అవుతాడన్న భయంతో బతుకుతున్నాను నాకు సరైన మార్గదర్శనం చేయండి.

- ఒక సోదరి, నెల్లూరు.



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు:** అమ్మా! మీ సమస్యను మానవీయ కోణంలో అర్థం చేసుకున్నాను. జీవితం సముద్ర ప్రయాణం లాంటిది ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతుంటాయి. అయితే ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలతో అన్నింటిని అధిగమించాలి. మీరు శారీరకంగా బాధపడటానికి కారణం అధిక బరువు, అధిక బరువుకు మూలం జీవనశైలి మానసిక ఒత్తిడి రోజంతా మీరు షాపులో పనిచేయడం వల్ల సరైన వ్యాయామం ఉండదు. పైగా ఒత్తిడి పెరుగుతుంది.



దీనికి తోడు భర్తలేక పోవడం, మనసు చంపుకుని వ్యవహారించవలసిరావడం వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడి, డిప్రెషన్ ఉన్నవారు కొందరు బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఒత్తిడి వల్ల కొందరు అధికంగా ఆహారం తీసుకుంటుంటారు. మీకున్న ఆయాసం గ్యాస్టిక్‌ట్రబుల్ చేయి, కాలు సమస్యకు అధిక బరువు ఒత్తిడి మూలం ఇక మీ అబ్బాయి ప్రవర్తన వల్ల మరింత కృంగు బాటుకు గురయ్యారు. ఈ పరిస్థితులను పూర్తి అర్థం చేసుకుని, కారణాలు పరిష్కార మార్గాలను అన్వేషించండి. చాల సులభంగా బయటపడుతారు. మొదట మీ అబ్బాయికి కౌన్సెలింగ్ చేయించి అతనిలో పరివర్తన తీసుకుని రావడానికి ప్రయత్నం చేయండి. ఒకసారి న్యూరాలజిస్టును సంప్రదించి నాడీ సంబంధ సమస్యలు ఉన్నాయెమో తెలుసుకోండి. ప్రతి రోజు కనీసం అర్థగంట అయినా వ్యాయామం చేయండి. మొదటలో కొంత కష్టంగా ఉంటుంది. నెమ్మది నెమ్మదిగా అలవాటు చేసుకోండి. న్యూట్రిషినస్టు సలహామేరకు ఆహార అలవాట్లు మార్చుకోండి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించుకోండి. మీ వ్యక్తిగత విషయాలను విశ్లేషించి నచ్చిన నిర్ణయం తీసుకోండి రోజు చక్కగా ఆలోచించడం అంటే వాస్తవికంగా ఆలోచించడం అలవాటు చేసుకోండి. ధ్యానం చేయడం వల్ల కూడ మంచి ప్రయోజనం ఉంటుంది. మొత్తం మీద జీవనశైలి ఆలోచనలను మార్చుకోండి. అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. ❑

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి. ☛ పేపర్‌కు ఒకవైపు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.☛ ముగ్గులు ఎన్ని చుక్కల్లో స్పష్టంగా రాయాలి. ముగ్గులు కలర్‌తోపాటు క్వాలిటీ కూడా బాగా వుండాలి..☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి. ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులను కాపీచేసి పంపితే వాటిని ప్రచురించం..☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గతంలో పంపించిన ముగ్గులను మళ్లీమళ్లీ పంపవద్దు.

**మా చిరునామా: మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.**

**మెయిల్ :** cheli@vaartha.com

ఆధ్యాత్మికం

# ఓం శ్రీ సాయి హనుమాన్

అది ఏప్రిల్ 1, 1918, సోమవారం, రంగ పంచమి పండుగ దినం, అటు షిరిడీలోను, ఇటు విల్లీపార్లేలోను పూజలు, అదే విశేషం. ఎందుకంటే సాయిబాబా తన తత్వాన్ని గ్రహించిన భక్తులనుఎంతగానో ప్రోత్సహిస్తాడు. నీవు నడిచే మార్గమే సరైనది అని తెలియ చేస్తాడు. ఆ భక్తులకు ప్రత్యేక్షంగా గాని, పరోక్షంగా గాని సాయితెలిపిన ఆమెదం, అందరకూ అనుసరణీయమే. శ్రీ నారాయణ మహాదేవ్ తోసర్ విల్లీపార్లే నివాసి. బాల్యము నుండి ఆధ్యాత్మిక తృష్ణ కలిగిన వ్యక్తి. 1910లో దాసగణు హరికథలను విన్న తోసర్‌కు సాయి గొప్పదనం తెలిసింది. 'సాయి జీవించే ఉన్నారా?' అని ప్రశించాడు తోసర్. అవును అన్నాడు దాసగణు. 5 రోజుల తర్వాత షిరిడీకి వెళ్ళి సాయిని దర్శించాడు. 1895లోనే ఆయన మెదటిసారిగా తన గురువును స్వప్నంలో దర్శించాడు. తనను గురు మార్గంలో ప్రభావితం చేసింది సాయిబాబాయేనని తెలుసుకున్నాడు. అటు తరువాత 6 నెలల్లో తొమ్మిది సార్లు షిరిడీకి వెళ్ళాడాయన. ఆయనే స్వయంగా సాయిబాబా తనకు ఎంతగా ఆధ్యాత్మిక పురోగతిని కల్పించాడో మాటలలో తెలుపలేనన్నాడు. సమస్త జీవులలోని తేడాలన్నీ విధ్యయే అని, వాటిలో అంతర్లీనంగా ఉండే సత్యాన్ని గ్రహిస్తే, అంతా ఒకటిగానే ఉంటుందని సాయి ఆయనకు బోధించలేదు కాని తెలియచేశారు. అంతా ఏకమే అని సాయి ద్వారా గ్రహించాడు. ఆయన మొదటి నుండి హనుమంతుని భక్తుడు. 1918 విల్లీపార్లేలో ఎంతో ఖర్చుపెట్టి పెద్ద మందిరం కటించి అందులో హనుమతుని ప్రతిష్టించాడు. హనుమాన్ విగ్రహానికి పైన 'శ్రీ' అని, ఎడమ వైను 'శ్రీ సాయి' అని, కుడి వైను 'హనుమాన్' అని చెక్కించాడు. అక్కడ వీలీఙ్ల పార్లేలో విగ్రహ ప్రతిష్ఠ జరుగు తుండగా, అదే సమయంలో షిరిడీలో సామయి తన స్వహస్తాలతో మిఠాయిలు, బర్ఫీలు పంచి౨ఎట్టారు. అంతేకాక ద్వాం౯కామాయి మసీదులో సత్య నారాయణ పూజ కూడా వజే అను బ్రహ్మణు నిచే చేయిం చారు. 25 రూపా యలు వజేకు ఇవ్వమని అదేశిం చారు సాయి. ఆ మందిరమే 'శ్రీ సాయి హనుమాన్' మ oదిరమైంది. హనుమలో సాం ఋని దర్శించటం ఏకత్వానికి గుర్తు అటులనే మనమూ గుర్తింతుము గాక !



- యం.పి.సాయినాథ్




# ప్రొటీస్ గడ్డపై గెలవడం అంత సులువేమీ కాదు!

## టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డమీద టెస్టు సిరీస్ గెలవడం అంత సులువేమీ కాదని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. సఫారీ పిచ్‌లపై బ్యాటింగ్‌చేయడం భారత బ్యాటర్లకు సవాలుతో కూడుకున్నదని అన్నాడు. ఐసిసిర్యాంకింగ్స్‌లో టెస్టు, వన్డే, టి20 ఇలా మూడు ఫారానమట్లలో నంబర్‌వన్‌గా కొనసాగుతున్న టీమిండియా ఇప్పటివరకూ దక్షిణాఫ్రికాతో ఒక్క టెస్టు సిరీస్‌కూడా గెలవలేదు. పటిష్టమైన జట్టుగా పేరొందిన భారత్ ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌లో రెండుసార్లువరుసగా ఫైనల్ చేరినప్పటికీ ప్రొటీస్ గడ్డమీద జెండా పాతలేకపోతోంది. అయితే తాజా పర్యటననేపథ్యంలో ఆ అపవాదు తొలగించాలని రోహిత్‌సేన పట్టుదలగా ఉంది. దక్షిణాఫ్రికా టూర్‌లోతాము ప్రతి ఒక్క ఆటగాడు ఒకే రీతిలో ఆడాలని తాము కోరుకోవడంలేదన్న ద్రవిడ్ ప్రతి ఒకనకరికోసం ప్రత్యేకప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు తెలిపాడు. ముఖనయంగా యువ ఆటగాళ్ల ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఆడేలా చూడటమే లక్ష్యమని అన్నాడు. అలాంటపుడే వారినుంచి మానయచ్ విన్నింగ్స్ రావాలని ఆకాంక్షిసానతమన్నాడు. కాగా ఈనెల 10ఉంచి ప్రారంభం అవుతున్న దక్షిణాఫ్రికా టైర్‌లో టీమిండియా తొలుత టి20, వనేనడ సిరీస్‌లు ఆడుతుంది. ఆ తర్వాత 26వ తేదీనుంచిసెంచూరియన్, కేప్‌టౌన్ వేదికగా రెండు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌లో పాల్గొంటుంది.


# ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపిన బిష్ణోయ్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువబౌలర్ రవిబిష్ణోయ్ సతానత చాటాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ఐదు మానయచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొమ్మిది వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా బిష్ణోయ్‌నిలిచి ఏకంగా టి20 బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరాడు. గతవారం 664 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్న బిష్ణోయ్ ఐదు మ్యాచ్‌ల్లో సత్తాచాటి ఏకంగా టాప్‌లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం బిష్ణోయ్‌ఖాతాలో 699 పాయింట్లు ఉన్నాయి. ఆ తర్వాతరషీద్‌ఖాన్ 6982 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. 679 పాయింట్లతో వనిందు హసరంగ ఆదిల్‌రషీద్ సంయుక్తంగా మూడో ప్లేస్‌లో ఉన్నారు. ఇక టి20 బౌలర్ల రానయంకింగ్స్‌లో భారత్‌నుంచి టాప్ పదిలో ఉన్న ఏకైక బౌలర్ బిష్ణోయ్ కావడం గమనార్హం. అక్షర్‌పటేల్ 11వ స్థానంలో ఉన్నాడు. ఇక టి20 బ్యాటర్ల పరంగాచూస్తే టీమిండియా టి20 కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం 855 పాయింట్లతో టాప్‌వన్ ప్లేస్‌లో ఉన్నాడు. తర్వాత స్థానంలో మహ్మద్‌రిజ్వాన్ ఉన్నాడు. ఆతడి ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. తర్వాత ఎయిడెన్ మార్‌క్రమ్(756), బాబర్ ఆజమ్ 734లు ఉన్నారు. ఇక భారత్‌ఖుంచి టాప్ పదిలో రుతురాజ్ గైక్వాడ్ 688 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబ్ అల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే టీమిండియా ప్లేయర్ హార్ధిక్ పాండ్యా మూడోస్థానంలో ఉన్నాడు. ఇక జట్ల ర్యాంకింగ్ విషయానికి వస్తే 265 రేటింగ్ పాయింట్లతో టీమిండియా అంతర్జాతీయ టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. రెండోస్థానంలో ఇంగ్లండ్ 259 పాయింట్లతో ఉంది.

# బంగ్లాబ్యాటర్ ముష్ఫికర్ చెత్తరికార్డు!

**మీర్పూర్:** బంగ్లాదేశ్ వికెట్‌కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ చెత్తరికార్డు సాధించాడు. కివీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో అనూహ్యరీతిలో ఔట్ అయిన రహీమ్ బానయటింగ్‌చేస్తున్న సమయంలో డిఫెన్స్ ఆడిన బంతి వికెట్లమీదకు రావడంతో చేతితో ముష్ఫికర్ వెంటనే అడ్డుకున్నాడు. దీనితో అంపైర్లు అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్‌ప్రకారం ఔట్‌గాప్రకటించారు. దీనితో ఆతడు నిరాశతో పెవిలియన్ చేరాడు. తొలిటెస్టులో విజయం సాధించిన బంగ్లాజట్టు మీర్పూర్ వేదికగా కివీస్‌తో రెండో టెస్టులో తలపడుతోంది. బంగ్లా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా 41వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. కైల్ జేమిసన్ బౌలింగ్‌లోముష్ఫికర్ రహీమ్ డిఫెన్స్ ఆడిన బంతి బౌన్స్ అయి వికెట్లమీదకు దూసుకొచ్చింది. దీనితో వికెట్లను తాకుతుందనే భయంతో ముష్ఫికర్ ఆబాల్‌ను చేత్తో పక్కకు నెట్టేసాడు. బంతిని అడ్డుకున్నాడనే కారణంతో న్యూజిలాండ్‌ప్లేయర్లు ఔట్‌కోసం అప్పీలుచేసారు. కివీస్ అప్పీలుపై సంప్రదింపులు జరిపిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతినిముష్ఫికర్ రహీమ్ ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకున్నట్లు తేలడంతో అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్ నిబంధన కింద రహీమ్‌ను ఔట్ అయినట్లుప్రకటించారు. దీనితో 35పరుగులు చేసిన రహీమ్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు. 18 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది క్రికెట్‌రూల్స్ పూర్తిగా తెలిసిన ఆటగాడు ఇలా ఔట్‌కావడంపై నెటిజన్లు చెడుగుడు ఆడేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకూ పదిమంది ఆటగాళ్లు ఈ రకంగా ఔట్ కాగా 11వ ప్లేయర్‌గా రహీమ్‌చేరాడు. ఈజాబితాలో భారత మాజీఆటగాడు మొహిందర్ అమర్‌నాథ్‌కూడా ఉన్నాడు. ముష్ఫికర్ బంగ్లాతరపున ఇప్పటివరకూ 37 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 265 వన్డేలు, 102 టి20లు ఆడిన అనుభవం ఆతడి సొంతం.




# పాండ్యా బాటలోనే మహ్మద్‌షమీ

## టైటాన్స్ మరో షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2024సీజన్ సమీపిస్తుండటంతో గుజరాత్ టైటాన్స్‌కు మరో షాక్ తగిలింది. జట్టు కెప్టెన్ హార్ధిక్ పాండ్యా జట్టును వీడి తన పాత ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. క్యాష్‌డీల్‌ట్రేడింగ్ ద్వారా పాండ్యాను ముంబయి ఇండియన్స్ తమ జట్టులోకి తెచ్చుకుంది. హార్ధిక్ పాండ్యా కాంట్రాక్టు ధర రూ.15 కోట్లతోపాటు భారీ మొత్తంలో బదలీఫీజును కూడా గుజరాత్ టైటాన్స్‌కు చెల్లించి ట్రేడ్‌చేసింది. అయితే స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ కూడా హార్ధిక్ బాటలోనే వెళుతుండటంతో టైటాన్స్‌కు మళ్లీ షాక్ తగిలింది. షమీని ట్రేడింగ్ చేసానతమని ఒకఫ్రాంచైజీ కోరిందని టైటాన్స్ సిఇఒ కల్నల్ అర్వీందర్‌సింగ్ తెలిపారు. అయితే టైటాన్స్ మేనేజ్‌మెంట్‌ను కాకుండా సపోర్టింగ్ స్టాఫ్‌ను కలిసారన్నాడు. బిసిసిఐ,ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అన్నాడు. అయితే మహ్మద్ షమీ ఆసక్తితోనే ఆ ఫ్రాంచైజీ సంప్రదించిందని ప్రచారం. ఆ ఫ్రాంచైజీ ఆర్సీబీ అయి ఉంటుందని ఫానయన్స్ చెపుతున్నారు. రిటెన్షన్‌ప్రక్రియ ముగిసిని ట్రేడింగ్‌కు 12వరకూ ఛాన్స్ ఇచ్చారు. దీనితో పక్కజట్లలోని ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు గ్యాలం వేస్తున్నాయి. ఈనెల 19న ఐపిఎల్ మినీ వేలం జరుగనున్నది.

# లియోనల్ మెస్సీకి టైమ్స్ అవార్డు!




**బుడాపెస్ట్:** అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ మరో అరుదైన గౌరవం సాధించాడు. టైమ్ మ్యాగజైన్ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. మెస్సీ ఈ ఏడాది జులైలో మియామి క్లబ్‌లో చేరాడు. మొఇత్తం 14 గేమ్స్ ఆడి 11 గోల్స్‌కొట్టి జట్టును తొలిసారి లీగ్ విజేతగా నిలిపాడు. గతంలో అసాధ్యంగా కనిపించినవాటిని ఈఏడాది మెస్సీ సుసాధ్యం చేసాడు. ఆతడు ఇంట్ మియామి జట్టుకు సంతకంచేసి అమెరికాను ఏకంగా సాకర్‌దేశంగా మార్చేశాడని టైమ్స్ పత్రిక ప్రశంసించింది. మెస్సీరాకతో ఎంఎల్‌ఎస్ టోర్నీ వీక్షకుల సంఖ్య భారీగాపెరిగిందని టైమ్ వెల్లడించింది. టికెట్‌ధరలు, విక్రయాలు కూడా బాగాపెరిగాయని వివరించింది. టైమ్‌నుంచి గతంలో ఈ అవార్డు అందుకున్న మైకెల్ ఫెల్స్ (స్విమ్మింగ్), సిమోన్ బైల్స్(జిమ్నాస్టిక్స్) వంటి వారి సరసన మెస్సీచేరాడు. ప్యారిస్ సెయింట్ జర్మన్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించిన మెస్సీ కాంట్రాక్టు ముగియగానే తన పుట్టిల్లు వంటి బార్సిలోనా క్లబ్‌లో తిరిగి చేరాలనుకున్నాడు. కానీ మియామీ లేదా సౌదీ లీగ్‌లో ఆడాలనిభావించాడు. ఈనేపథ్యంలోనే 20 మిలియన్ డాలర్లకు మియామి ఒప్పందం చేసుకుంది. ఎనిమిదోసారి బాలన్ డి ఓర్ అవార్డును మెస్సీ సాధించాడు. ఈ అవార్డుపొందినవారిలో క్రిస్టియానో రొనాల్డో ఐదుసార్లు పొందిన రికార్డు ఆతనిపేరిట ఉంది.

# దక్షిణాఫ్రికా టూర్‌కు దీపక్‌చాహార్ దూరం!

**ముంబయి:** గాయంతో చాలారోజులు గ్రౌండ్‌కు దూరం అయిన టీమిండియా బౌలర్ దీపక్ చాహర్ ఆస్ట్రేలియాతో జరిగిన టి20 సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈనరకమంలోనే పదినుంచి దక్షిణాఫ్రికాతోజరిగే వన్డే, టి20 సిరీస్‌లకు కూడా ఎంపికయ్యాడు. నాలుగో టి20 ఆడిన చాహర్ ఆసీస్‌తో ఐదో టి20కి మెడికల్ ఎమర్జన్సీ కారణంగా ఇంటికి వెళ్లిపోయాడు. దీపక్ చాహర్ తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి వెళ్లాల్సి వచినచంది. అయితే ౖటీస్‌తో టి20, వన్డేసిరీస్‌లు ఆడేందుకు మొదటి విడతలో భారత ఆటగాళ్లు దక్షిణాఫ్రికాకువెళ్లారు. కానీ దీపక్ చాహర్ మాత్రం విమానం ఎకనకలేదు. దీనితో ఆతడు ఈపర్యటనకు అందుబాటులో ఉండకపోవచ్చన్న ప్రచారం పెరిగింది. చాహర్ తండ్రి లోకేంద్రసింగ్ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురికాగా ప్రస్తుతం యుపిలోని ఆలీఘర్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. తన తండ్రి ఆరోగ్యం విషమించడంతోనే తాను జట్టును వదిలి ఆసుపత్రికి వెళ్లినట్లు దీపక్ చాహర్ వెల్లడించాడు. సరైన సమయానికి ఆసుపత్రిలో చేర్చామని, పరిస్థితి ప్రమాదకరంగా మారేదన్నారు. నాన్న ఆరోగ్యం లేనందువల్ల మనసుపెట్టి ఆడలేనని అందుకే జట్టును వదిలి వచ్చేసానని అన్నాడు. నాన్న ఆసుపత్రినుంచి బయటపడ్డాకనే దక్షిణాఫ్రికాకువెళతానని, ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలక్టర్లతో మాట్లాడానని చెప్పాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12213A, Industrial Estate, Jedcherla Mandal, Mahaboobnagar-509301 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. APTE:/2002/09201